Pubilshed from Kadapa

PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కడప KADAPA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 136 Issue No : 136 | ఆదివారం Sunday | మార్చి 15, 2026 15 MARCH 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



మాట నిలబెట్టుకున్న

## ఇరాన్..

» హర్మూజ్‌ను దాటిన రెండు భారత ఎల్పీజీ నౌకలు

న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో భారత్‌కు భారీ ఊరట లభించింది. కీలకమైన హర్మూజ్ జలసంధిలో భారత నౌకలకు సురక్షిత మార్గం కల్పిస్తామని ఇరాన్ ఇచ్చిన హామీ మేరకు రెండు భారతీయ ఎల్పీజీ ట్యాంకర్లు ఆ జలసంధిని విజయవంతంగా దాటాయి. 'శివాలిక్', 'నందా దేవి' అనే ఈ రెండు నౌకలు ప్రస్తుతం సురక్షిత జలాల్లోకి ప్రవేశించాయి.

- మిగతా 2లో..




# వర్మ చేసుకున్న కర్మేంటీ..?

» ముఖ్యమంత్రి ఫోటో కోసం అలిగిన వర్మ..
» కూటమి సమావేశాన్ని బహిష్కరించాడు..
» అనుచరులపై ఆగ్రహం వ్యక్తంచేశారు..
» చంద్రబాబు ఫోటో చిన్నదిగా చూపించడం పై చలించిపోయాడు..
» ఉపముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నా కూడా..
» టిడిపి పార్టీ పై సన్నగిళ్ళని ఆయన అసలు..
» కూటమి ప్రభుత్వం అయినా రాజీపడని వైనం..
» హోద్దుల్లేని అభిమానం ఉన్నా..
» ఆయన త్యాగం అధిష్టానం గుర్తుంచుకపోయినా..
» ఆశయ సాధనకు అలుపెరుగని పోరాటం చేస్తూ..
» స్వపక్షం లోనే విపక్షాలు ఉన్నా..
» సొంత పార్టీ నే చిన్న చూపు చూసారన్న ఆరోపణలు ఉన్నా..
» అభిమాన నాయకుడి కోసం అవన్ని లెక్క చేయకుండా..
» పిఠాపురం పట్టుకోసం పరితపిస్తూ..
» పదవులు కాదు పార్టీ పరువే ముఖ్యమని..
» పోరాటాలకు,ఆరాటాలకు అండగా అంటూ..
» శభాష్ అనిపించుకొంటూ..
» పిఠాపురం పై పట్టు నిలుపుతున్న వర్మ..
» ఈ కూటమి లో కల్లోలాకు కట్టడి లేదా..



(రామమోహన్ రెడ్డి)

శ్రీవత్సవాయి సత్యనారాయణ వర్మ అలియాస్ ఎ,స్.వీ.ఎస్.ఎన్. వర్మ.ఈ పేరు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు తెలియనది కాదు ఒక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఏమిటీ తెలుగు వారందరికి తెలియడం ఏమిటా అనుకుంటున్నారా అవును అది నిజమే. మరి ఇప్పుడెందుకు ఆయన ప్రస్తావన వస్తుందని అనుకుంటే అది పొరపాటే అవుతుంది రాజకీయాలు ఉన్నంత వరకు ఈ శ్రీవత్సవాయి సత్యనారాయణ వర్మ అలియాస్ పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ ప్రస్తావన వస్తూనే ఉంటాయన్నాది అక్షర సత్యం.

ఇంతకీ ఎవరీ వర్మ ఏమిటీ ఈ వర్మ ప్రత్యేకం అంటే తెలుగుదేశం ద్వారా రాజకీయాల్లోకి వచ్చి 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయాడు. ఆయనకు 2014లో టీడీపీ టికెట్ రాక స్వతంత్ర అభ్యర్థిగా టీడీపీ రెబల్‌గాబ్ పోటీ చేసి తన సమీప అభ్యర్థి వైసీపీ అభ్యర్థి పెండెం దొరబాబుపై 47080 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యాడు.ఆయన తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడంతో తిరిగి 22 మే 2014న టీడీపీలో చేరాడు. ఎస్.వీ.ఎస్.ఎన్. వర్మ 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప అభ్యర్థి వైసీపీ అభ్యర్థి పెండెం దొరబాబు చేతిలో 14992 ఓట్ల తేడాతో ఓడిపోయాడు. ఆయన 2021లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితుడయ్యాడు. 2024 శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన, బీజేపీలతో జట్టు కట్టడంతో పిఠాపురం సీటు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కు వదులుకోవలసి వచ్చింది. పార్టీ కోరిక మేరకు కూటమి తరపున పనిచేసి పవన్ కళ్యాణ్ విజయానికి కృషి చేశాడు.ఆ సందర్భంగా టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో పవన్ కళ్యాణ్ గెలుపు పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి క్యాబినెట్ లోనే హోమ్ మంత్రి అవుతారని ప్రకటించారు.

2 పేజీలో..



యుద్ధ ప్రభావం ప్రజలపై పడకుండా మేం చూస్తుంటే,

కాంగ్రెస్ భయాందోళనలు

## సృష్టిస్తోంది

మోదీ తీవ్ర ఆగ్రహం

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావం మనపై ఉందని, ఒక విధంగా యుద్ధం లాంటి పరిస్థితి కనిపిస్తోందని, ఇలాంటి తరుణంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా కేంద్ర ప్రభుత్వం సమర్థవంతంగా ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ దేశంలో, ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

- మిగతా 2లో..

# ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి

» గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయం
» గిరిజనులతో మాటామంతి'లో జనసేనాని




ప్రజాభూమి ప్రతినిధి, పాడేరు :

ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణెళి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పాడేరు నియోజకవర్గం, నందిగరువు గ్రామంలో శనివారం నిర్వహించిన 'గిరిజనులతో మాటామంతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'డోలి మోత'లతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామం నుంచి మర్పు మొదలు కావాలని, అందుకే ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'సమస్యలు ఏవైనా రాత్రికి రాత్రే పరిష్కారం కావు, కానీ పరిష్కరించాలనే సంకల్పం మాకుంది. ప్రధానమంత్రి నిధులతోనే ఈ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం సాధ్యమైంది. గత ప్రభుత్వంలో ఈ నిధులు ఏమయ్యాయో మీరు నాయకులను నిలదీయాలి. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే 460 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాం, పార్టీలతో సంబంధం లేకుండా నిధులు కేటాయిస్తున్నాం. నాయకులకు ఈ ప్రాంతాలకు రావాలంటేనే భయం, కానీ నేను ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని కాబట్టి ఎవరికీ భయపడను. మీ సమస్యలు తెలుసుకోవడానికి ముందుకు వచ్చానని' ఆయన అన్నారు. నందిగరువు గ్రామస్తుల విన్నపం మేరకు కొత్త పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, 1.6 కిలోమీటర్ల మేర నూతన రోడ్డు నిర్మాణంతో పాటు గ్రామంలో మ్యాజిక్ డ్రైన్లు మంజూరు చేశారు. అలాగే, సుమారు 3 వేల గ్రామాలకు తాగు నీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధికి కీలకమైన జీవో నెంబర్ 3 పునరుద్ధరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

సమ్మర్ యాక్షన్ ప్లాన్-

# 2026 సిద్ధం !

» 'అవేర్ ద్వారా 4-5 రోజుల ముందుగానే సదరు ప్రాంతాల్లో వేసవి తీవ్రతపై అప్రమత్తం
» జిల్లా అధికారులు, వైద్యులకు శిక్షణ కార్యక్రమాలు
» కేసుల నమోదుకు అనుగుణంగా సత్వర చర్యలు
» 171 కోట్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధం!
» చికిత్స అందించేందుకు ఉప ఆరోగ్య కేంద్రాలు, పీహెచ్సీల స్థాయి నుంచి సన్నద్ధత
» రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

2 పేజీలో..




ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : వేసవి తీవ్రత అంచనాలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్రంలో క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు ఆధారంగా రూపొందించిన



గ్యాస్ సరఫరాపై మంత్రులకు సిఎం చంద్రబాబు

## దిశానిర్దేశం

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

రాష్ట్రంలో గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరా పరిస్థితిపై శనివారం పలువురు మంత్రులతో సిఎం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ప్రస్తుత పరిస్థితిపై మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రికి వివరాలు అందించారు.

వివరాలు 2 లో

# బీసీలకు 'రక్షణ'తో భరోసా

» రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత » త్వరలోనే బీసీ రక్షణ చట్టం అమల్లోకి... » వెనుకబడిన వర్గాల ధన, మాన, ప్రాణ రక్షణకు ప్రాధాన్యం » బీసీల గౌరవప్రద జీవనం కూటమి సంకల్పం : మంత్రి సవిత » బీసీల రక్షణమే కూటమి లక్ష్యం : మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర » విజయవాడలో బీసీ రక్షణంపై బీసీల మంత్రుల భేటీ » వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన మంత్రులు వాసం శెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, సత్య కుమార్ యాదవ్




ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : 138 వెనుబడిన తరగతుల కులాల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కల్పించేలా బీసీ రక్షణ చట్టం రూపొందిస్తున్నామని, త్వరలోనే ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. బీసీలను కులం పేరుతో గాని, వృత్తి పేరుతో గాని దూషించినా, సాంఘిక బహిష్కరణలకు పాల్పడినా గాని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత నేతృత్వంలో శనివారం నిర్వహించిన బీసీ రక్షణ చట్టం భేటీలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ పాల్గొన్నారు.

2 పేజీలో..



## యుద్ధోన్మాదం

సముద్రమార్గంలో అమెరికా మెరైన్ దళాలు

ఇరాన్ : ఇరాన్ పై అమెరికా యుద్ధోన్మాదం ప్రారంభమై దాదాపు రెండు వారాలు గడుస్తున్న నేపథ్యంలో అమెరికా తన సైనిక బలగాలను భారీగా పెంచింది. ఇరాన్‌పై పట్టు సాధించేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. మిడిల్ ఈస్ట్‌కు అమెరికా మెరైన్ కమాండోలను తరలించింది.

2 లో..

# సంపాదకీయం

## అసెంబ్లీలో ప్రధాన సమస్యలు అజెండా కావాలి !



అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 16న సోమవారం నుంచి ప్రారంభం కాబోతున్నాయి. సమస్యలు అనేకం ఉన్నాయి. సమస్యలపై చిత్తశుద్ధితో చర్చించాలి. ప్రజల కోణంలో సమస్యలపై చర్చలు జరగాలి. అంతే తప్ప అధికార, విపక్షాల మాటల యుద్ధానికి అసెంబ్లీ వేదిక కారాదు. తెలంగాణ ఏర్పాడి 12 ఏళ్లు కావస్తున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. నాయకులు బాగుపడుతున్నారే తప్ప ప్రజలు బాగు పడడం లేదు. జీతాలకు డబ్బులు లేవు. ఉన్న డబ్బులు మిత్తీలకు సరిపోవడం లేదు. ట్రిలియన్ ఎకానమీ మాటలు మాట్లాడే ముందు, అప్పలను కంట్రోల్ చేయడం, దుబారా ఖర్చులను తగ్గించడం, ఉచిత పథకాలపై సమీక్షించడం అవసరం. ఖమ్మం జిల్లా వెలుగమట్లలో అన్యాయంగా పేదల ఇళ్ళు కూల్చి వారిని రోడ్డున పడేశారు. దానికి సమాధానం చెప్పాలి. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ఇంతటి ఘోరం జరగడం దుర్మార్గం కాకపోతే మరోటి కాదు. అందులో కేవలం ఓ 300 పైచిలుకు మందికి పట్టాలు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. ఇల్లున్న వారందరినీ కూర్చుండబెట్టి చర్చిస్తే సమస్య వచ్చేది కాదు. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు ఎలాంటి ప్రతిస్పందన వ్యక్తం చేయలేదు. ఇకపోతే ప్రభుత్వ ప్రధాన ఎజెండాగా మూసీ ప్రక్షాళన ముందుకు వచ్చింది. మూసీని ప్రక్షాళన చేయాల్సిందే. అక్రమాలను తొలగించాల్సిందే. హైదరాబాద్‌కు విముక్తి కలగించాల్సిందే. దీనిపై పారదర్శకత ముఖ్యం. గతంలో కాళేశ్వరం నిర్మించిన కెసిఆర్ ఎలాంటి పారదర్శక లేకుండా నిర్మాణం చేయడం వల్ల లక్షకోట్లు గోదాట్లో పోసినట్లు అయ్యింది. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్నులను ఇలా దుబారా చేయడం క్షమించరాని నేరం. ఇప్పుడు మూసీ ప్రక్షాళన కూడా అలా కాకూడదు. అందువల్ల దీనిప అఖిలపక్షంతో పాటు, పర్యావరణవేత్తలతో కమిటీలు వేసి చర్చించాలి. అలాగేఅసెంబ్లీలో సమగ్రంగా చర్చించాలి. నిర్మోహ మాటంగా ఎలా ప్రాజెక్టును ముందుకు తీసుకుని వెళ్లాలనుకుంటున్నారో అసెంబ్లీ ద్వారా ప్రజలకు తెలియ చేయాలి. లండన్, దక్షిణ కొరియా, పారిస్, సింగపూర్, దుబాయ్, జపాన్ ఇలా అనేక రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల స్ఫూర్తితో మూసీ నదీ పరీవాహకం ప్రక్షాళనతో పాటు భారీ ఎత్తున ఆకాశహర్మ్యాల మధ్య వెలుగులు విరజిమ్మితే అంతకంటే కావాల్సిందేముంది. అయితే ఇది ఎంతవరకు సాధ్యమో ఆలోచించాలి. మూసీలో ఉన్న శ్మశాన వాటికలు, పక్కను ఉన్న ప్రార్థనా మందిరాలు తొలగంచకుండా ముందుకు సాగడం కష్టం.బాపూఘాట్ నుంచి గౌరెల్లి వరకు 200 మీటర్ల వెడల్పుతో విస్తరించనున్న నదికి రెండువైపులా హోటళ్లు, రెస్టారెంట్లు, వినోద కేంద్రాలు, రాత్రి మార్కెట్లతో జిగేల్ మనిపించేందుకు రేవంత్ సర్కార్ రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు ఇచ్చిన మూసీ సుందరీకరణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చూస్తే అద్భుతంగా ఉంది. కొత్త చరిత్రను లిఖించేందుకు పరీవాహకంలోని నిరుపేదలంతా తమ ఇండ్లు త్యాగం చేయాలని పిలుపు నిచ్చింది. ఈ క్రమంలో ఇక్కడ నివిస్తున్న పేదలు కావచ్చు, ఆక్రమణదారులు కావచ్చు వారిని తరలిస్తే ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలి. భూములు, ఇండ్లు కోల్పోతున్న బాధితుల గోడు పట్టించుకోవాలి. ప్రాజెక్టు సమగ్రంగా ముందుకు సాగేందుకు పర్యావరణవేత్తలు, మేధావుల సలహాలు తీసుకుని సాగాలి.పెట్టుబడులు రాబట్టి నైట్ మార్కెట్‌తో మూసీ పరీవాహకాన్ని రియల్ వ్యాపారంతో కూడిన ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్న ఆరోపణలపై గట్టిగా సమాధానం ఇవ్వాలి. జంట జలాశయాల నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మూసీ సుందరీకరణకు నది రెండువైపులా బఫర్‌జోన్ వరకు కూల్చివేసే ఇండ్లు, నిర్మాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. ముందుగా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. వారికి కొత్తగా ఇళ్లు కట్టి ఇవ్వాలి. మూసీ ప్రాజెక్టుకు మొత్తంగా 3 వేలకు పైగా ఎకరాలు సేకరించి, 10,017 ఇండ్లే కూల్చివేయనున్నట్టు ప్రభుత్వం 2025, డిసెంబర్‌లో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కేసీఆర్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన కోసం ఏటా ఐదు టీఎంసీల గోదావరి జలాలను జంట జలాశయాలకు తరలించాలనే ప్రణాళిక వేసింది. కాంగ్రెస్ మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీలు తరలించి అందు లో 15 టీఎంసీలను నగర తాగునీటి కోసం, మిగిలిన ఐదు టీఎంసీలు మూసీ ప్రక్షాళనకు మళ్లిస్తామని చెప్పింది. ఆ మేరకు టెండర్లు పూర్తి చేసి పనులు కూడా అప్పగించింది. కానీ అది అమల్లోకి రాలేదు. సరికదా కాళేశ్వరంతో భారీగా దోపిడీ ప్రాజెక్ట్ తెరముందుకు వచ్చింది. ఇప్పుడది గుదిబండగా మారింది.

మూసీ సుందరీకరణ పేరిట సర్కార్ బఫర్ జోన్‌ను కూడా చెరపట్టేందుకు సిద్ధమైందని పీపీటీలో తేలింది. మూసీ బఫర్ జోన్ పరిధిలోనే మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ ఉన్నదనీ, ఈ భవనమే అక్రమమని, దాన్ని ఖాళీ చేయాలని సర్కార్ చెప్తున్నది. అదే బఫర్ జోన్‌లో భారీ నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించింది. మూసీ మధ్యలోనే గాంధీ సరోవర్ పేరిట అతిపెద్ద టవర్, ఇతర భవనాలు కట్టనున్నట్టు పీపీటీ ద్వారా స్పష్టమైంది. ప్రాజెక్టు విషయంలో మధు రిడ్జ్ అపార్ట్‌మెంట్‌కు వర్తించిన బఫర్ జోన్ నిబంధనలు, రివర్ బెడ్‌లోనే కడుతున్న భారీ నిర్మాణాలకు, పక్కనే ఉండే భారీ రాట్నం, 20 అంతస్తుల్లో నిర్మించే భవనాలకు వర్తించవా? అని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. అలాగే నార్సింగ్‌లో కడుతున్న బహుళ అంతస్తు మూసీలోనే ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఆందోళనలు చేశారు. కవిత ఇక్కడ ధర్నా కూడా చేపట్టారు. ఇవన్నీ కూడా చర్చించాల్సిన అంశాలు. ప్రభుత్వం దాపరికం లేకుండా అన్ని విషయాలు అసెంబ్లీ ముందు పెట్టాలి. సమగ్రంగా చర్చించాలి. వీటికి సమాధానం కూడా చెప్పాలి.

# వర్మ చేసుకున్న కర్మేంటీ..?

మొదటి పేజీ తరువాయి

అనుకున్నట్లు గానే కూటమి భారీ మెజార్టీ తో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.కానీ తమ అధినాయకత్వం అన్నట్టు హోమ్ మంత్రి కాదుగా మంత్రి లేదు కనీసం నామినేట్ పోస్ట్ కూడా ఇవ్వలేదు.అయినా వర్మ టిడిపి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూనే ఉన్నాడు. అయితే ఇదంతా మామూలే కదా ఇందులో కొత్తదనం ఏముంది అనుకోవచ్చు. అక్కడే పప్పులో కాలేసి నట్లు అవుతుంది. రాజకీయ నాయకుడు ఎప్పుడూ కూడా అధికారం కావాలని ఆరాట పడుతూనే ఉంటారు.ఆ అధికారం కోసం ఎన్ని అడ్డదారులు, తిరుగుబాట్లు ఇంకా అనేకం చేసే ఈ రోజుల్లో పిఠాపురం వర్మ చేసుకున్న కర్మేంటీ అన్న సందేహం కలుగుతోంది. కారణం జనసేన అధినేత పవన్ కల్యాణ్ గత ఎన్నికలలో పోటీ చేసి స్థానాల్లో ఓటమి చెందడం జరిగింది. కానీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో పిఠాపురం నుండి గెలిచి ఉపముఖ్యమంత్రి అవ్వడం జరిగింది. ఆ గెలువులో ప్రజలు, జన సైనికులు ఉన్నా పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ పాత్ర చాలా ఉందనేది జగమెరిగిన సత్యం. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వర్మ భవిష్యత్ ను అయోమయంలో పడేస్తుందని తెలిసినా కూడా అధినాయకుడు ఆదేశానుసారం ఆ నియోజకవర్గాన్ని వదులుకోవడం జరిగింది. మరి ఇంత చేసిన వర్మకి పార్టీ ఏ పదవి కట్టబెట్టలేదు. అయినా కూడా ఏమాత్రం నిరాశ నిస్పృహ కు లోనవ్వకుండా ఉంటున్న నేపథ్యంలో జనసైనికుల నుండి ఎన్నో వ్యతిరేకతలు ఉన్నా కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ టిడిపి పార్టీ కి విధేయుడుగా ఉంటూ వస్తున్నారు.అయినా టీడీపీ అధినాయకత్వం వర్మ విషయంలో రాజకీయ పరమైన ప్రాధాన్యత ఇవ్వలేదన్న ఆరోపణలు లేక పోలేదు. అయినా ముఖ్యమంత్రి ఫోటో సరిగా లేదని ఆగ్రహం తో ఊగిపోయారు. పిఠాపురం లో శుక్రవారం జరిగిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వర్మకు స్థానిక మునిసిపల్ అధికారులు స్టేజీపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటో చిన్నది గా ఉండి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫోటో పెద్దదిగా ఉండటం చూసి వర్మ ఆగ్రహంతో అధికారుల తీరుపై మండిపడ్డారు. అంతే కాకుండా ఆ సమావేశ ప్రాంగణం నుండి బైటికి వెళ్లిపోయి టిడిపి కి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లపై వర్మ భగ్గుమన్నారు.ఇదే టాపిక్ నేడు సామాజిక మాధ్యమాలతో పాటు ప్రధాన మీడియా కూడా కోడై కూస్తుంది. అయితే ఇలాంటి నేత పట్ల టీడీపీ అధిష్టానం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉందో అర్థం కానీ పరిస్థితి ఏర్పడింది. అందుకే వర్మ చేసుకున్న కర్మేంటీ అన్న భావన అక్కడి ప్రజల నుండి వ్యక్తమవుతుతోంది.



## గ్యాస్ సరఫరాపై మంత్రులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

గ్యాస్ సరఫరా అంశంపై ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీ సమావేశం నేడు జరగనున్నట్లు మంత్రి తెలిపారు. ఇక, రాష్ట్ర ప్రభుత్వ పరంగా అవసరమైన చర్యలను పూర్తిస్థాయిలో తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం రాకుండా కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని మంత్రులను ఆదేశించారు. అదేవిధంగా హోటళ్ల సహా సంబంధిత భాగస్వామ్య వర్గాలతో చర్చలు జరిపి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## యుద్ధ ప్రభావం ప్రజలపై పడకుండా మేం చూస్తుంటే, కాంగ్రెస్ భయాందోళనలు సృష్టిస్తోంది

కాంగ్రెస్ పార్టీ బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. అసోంలోని సిల్చార్‌లో ప్రధానమంత్రి పర్యటించారు. ఇక్కడ నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధానికి సంబంధించి భారతీయుల్లో ఆందోళనలు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. జాతీయ ప్రయోజనాల విషయంలో ఆ పార్టీ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో భయాందోళనలు సృష్టించి తనను వేధించాలని చూస్తున్నారని అన్నారు.మనదేశ అభివృద్ధిని జీర్ణించుకోలేని శక్తుల చేతుల్లో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారుతోందని ఆరోపించారు. అసోం ప్రజలు ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీని ఎప్పుడో తరిమి కొట్టారని కితాబిచ్చారు. రానున్న ప్రతి ఎన్నికల్లో ప్రతి రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతుందని అన్నారు. అసోం పట్ల లేదా దేశం పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కానీ మోదీని ఎలా విమర్శించాలో, అబద్ధాలు చెప్పి ప్రజలను ఎలా తప్పుదారి పట్టించాలో తెలుసని ఎద్దేవా చేశారు. కొద్దిరోజుల క్రితం ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సులో యూత్ కాంగ్రెస్ నాయకులు చొక్కాలు విప్పి నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కూడా ప్రధాని స్పందించారు. వారి చర్యను యావత్ దేశం ఖండించిందని అన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ పార్టీ దేశం పైనే దాడికి దిగిందని మండిపడ్డారు. నిరాశతో దుస్తులు చించుకోవడం తప్ప వారికి మిగిలిందేమీ లేదని అన్నారు.

# సమ్మర్ యాక్షన్ ప్లాన్-2026 సిద్ధం !

సమ్మర్ యాక్షన్ ప్లాన్-2026'పై ఉన్నతాధికారులతో మంత్రి సత్యకుమార్ చర్చించారు. వేసవి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తశీ చేయడం, వడ దెబ్బకు గురైతే సదరు లక్షణాలను వెన్వెంటనే గుర్తించి సకాలంలో వైద్యులను సంప్రదించేలా అవగాహన కల్పించడం, ఇలాంటి కేసుల్లో చికిత్స ఎలా అందించాలన్న దానిపై వైద్యులు, పారా మెడికల్ సిబ్బందికి వర్చువల్ విధానంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుండడం, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నుంచి వస్తున్న సలహాలు, సూచనలు, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, రాష్ట్రంలోని పరిస్థితులపై వంటి అంశాల గురించి వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్ బాబు, టశీశీస ఝటవ్‌ఎ నవఝ్ఖతీఎవత్ నఅతీవవ్‌శీతీ అవవశ్రీఖఝ్ఖఝ్ తీవసఎఎ, ఇతర అధికారులతో మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ నేడొక ప్రకటన జారీచేశారు.



**'అవేర్' ద్వారా 4-5 రోజుల ముందుగానే హెచ్చరికలు**

ఆవేర్ ప్లాటుఫామ్ ద్వారా రానున్న 4 నుంచి 5 రోజుల్లో వేసవి తీవ్రత ఎలా ఉంటుందన్న సమాచారం తెలుసుకునేవిధంగా ఏర్పాట్లు జరిగాయి. వాతావరణం కేంద్రాల ద్వారా అందే సమాచారం ఆధారంగా ఏ ప్రాంతాల్లో వేసవి తీవ్రత ఎక్కువగా ఉశీదో గుర్తిస్తారు. ఈ సమాచారశీజిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులకు అందుబాటులో ఉంటుంది. దీనికి అనుగుణంగా వీరు చర్యలు తీసుకుంటారు.

**అప్రమత్త చేసేలా..** 27 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 32 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రత నమోదు జరిగితే...దానిని 'హెచ్చరిక (కాషన్)గా గుర్తిస్తున్నారు. 33 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 41 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రత నమోదైతే దానిని 'అపాయం-డేంజర్లో ' ఉన్నట్లు, 42 నుంచి 54 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రత నమోదైతే దానిని 'మరింత అపాయం' (వెరీ డేంజర్)గా అవేర్ డిజిటల్ ప్లాటుఫాంలో గుర్తిస్తారు.గతశీలో ( హిస్టారికల్ డేటా ఆధారంగా) ఉష్ణోగ్రతల నమోదు ఆధారంగా కూడా జాగ్రత్తలు తీసుకునేందుకు 'అవేర్' డిజిటల్ ప్లాటుఫారమ్ను కూడా ఉపయోగిస్తున్నారు. సీజనల్ వ్యాధులను రియల్ టైమ్లో పర్యవేక్షించి, వ్యాధులు వ్యాప్తిచెందకుండా చర్యలు తీసుకునేందుకు ఆర్టీజీఎస్లోని 'అవేర్ (అడ్వాన్స్ వార్నింగ్ అడ్వైయిజరీ ఫర్ రిసిలియెంటు ఎకోసిస్టమ్) సేవలను ఇప్పటికే వైద్య, ఆరోగ్య శాఖ వినియోగించుకుంటోంది. గత పదేళ్ల కాలంలో రాష్ట్రంలోని ఏయే జిల్లాల్లో, మండలాల్లో వేసవి తీవ్రత ఎక్కువగా ఉందో మ్యాపింగ్ ద్వారా తెలుసుకునేలా ఏర్పాటుచేశారు ఐహెచ్ఐపీ పోర్టల్ ద్వారా రోజూవారీ డేటా సేకరణ నిర్వహిస్తూ రియలుటైం మానిటరింగ్ చేస్తున్నారు.

**శిక్షణ కార్యక్రమాలతో సన్నద్ధం!**

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సర్వైలెన్స్ ఆఫీసర్స్, ఎపిడిమియాలజిస్టులు, ఎన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్లకు సమ్మర్ యాక్షన్ ప్లాన్-2026 గురించి వర్చువల్ విధానంలో వివరించారు. వీరి ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్యులు, పారా మెడికల్ సిబ్బందికి తిరిగి శిక్షణ ఇచ్చే కార్యక్రమాలు జరుగుతున్నాయి. అలాగే కేంద్ర, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు జాతీయ స్థాయిలో భాగంగా జిల్లాల్లో ఉండే వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో వర్చువల్ గా శిక్షణ ఇచ్చారు హీటు స్ట్రోక్ (వడ దెబ్బ) కేసులు ఎలా గుర్తించాలి? పోర్టలు (ఎన్పీసీసీహెచ్ఎచ్-ఐహెచ్ఐపీ)లో ఎలా నమోదు చేయాలి, ఇతర అంశాల గురించి వివరించారు దీనికి అనుగుణంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు కూడా జిల్లా అధికారులకు వివరించారు.

**ముందస్తు జాగ్రత్తలు!**

ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వడదెబ్బకు గురైన వారికి ప్రాథమిక చికిత్స అందించేలా ఏర్పాట్లు జరిగాయి. కేసు తీవ్రత అనుసరించి ఉన్నత చికిత్స నిమిత్తం ఉన్నతస్థాయి ఆసుపత్రులకు 108 అంబులెన్సుల ద్వారా తరలించేలా ప్రణాళికలు సిద్ధంచేశారు ఓఆర్ఎస్ (ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్) ప్యాకెట్లు 1,71,66,381) అన్ని ఆసుపత్రుల్లో సిద్ధంచేశారు. పీహెచ్సీల్లో 50,74,423, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో 16,77,787 చొప్పున ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉన్నాయని మంత్రి శ్రీ సత్యకుమార్ తెలిపారు అవసరాలకు తగ్గట్లు ఐవీ ఫ్లూయిడ్స్ కూడా సిద్ధంచేసినట్లు చెప్పారు.

**సహచర శాఖలతో సమన్వయం!**

గర్భిణులు, వృద్ధులు, శిశువులు, నిర్మాణ రంగం కూలీలు, గ్రానైటు, నరేగా వర్కర్స్, ట్రాఫిక్ పోలీసులు, వేసవి తీవ్రతకు ప్రభావితమయ్యే ఇతర రంగాల వారికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని జిల్లా అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మున్సిపల్, కార్పొరేషన్, డిజాస్టర్ మేనేజ్మెంటు, పోలీసు, ఫైర్ అండ్ సేఫ్టీ, విద్యుత్తు, గ్రామీణ నీటిపారుదల, విద్యా శాఖ, కార్మిక, ఇతర శాఖల వారితో సమన్వయంతో వ్యవహరించి, వేసవితీవ్రతకు దూరంగా ఉండేలా ప్రజల్లో అవగాహన తేవాలని మంత్రి స్పష్టంచేశారు. వేసవి తీవ్రతకు అనుగుణంగా చర్యలు తీసుకోవడంలో జూన్ వరకు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

**కేసుల నమోదు వివరాలు!**

రాష్ట్రంలో 2023లో 833, 2024లో 4,444, 2025లో 5,154 చొప్పున కేసుల నమోదు జరిగింది రిపోర్టింగ్ పెరిగేకొద్దీ కేసులు పెరుగుతున్నాయి. 2025లో అత్యధికంగా ఏలూరు జిల్లాలో 1,284, కృష్ణా-1,214, విశాఖ-1,089, కడప-325, పల్నాడు జిల్లాలో 268 చొప్పున వడదెబ్బ కేసుల నమోదయ్యాయి. వేసవి తీవ్రత రాయలసీమ, సముద్రతీర ప్రాంతాల్లో ఎక్కువగా ఉంది. 2025లో కోనసీమలో అత్యధికంగా 47.7 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదైంది.

# మాట నిలబెట్టుకున్న ఇరాన్..



ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, 'శివాలిక్' నౌక ప్రస్తుతం భారత నౌకాదళం పర్యవేక్షణలో ఉంది. మరో రెండు రోజుల్లో ఇది ముంబై లేదా కాండ్లా ఓడరేవుకు చేరుకునే అవకాశం ఉంది. ఇక రెండో నౌక అయిన 'నందా దేవి' కూడా జలసంధిని దాటింది. ఈ నౌకలో దేశ ఇంధన సరఫరా వ్యవస్థకు అత్యంత కీలకమైన 46,000 మెట్రిక్ టన్నుల ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్పీజీ) ఉంది. ఈ రెండు నౌకల ప్రయాణాన్ని మన నౌకాదళం నిశితంగా పర్యవేక్షిస్తూ, వాటి భద్రతను చూస్తోంది.ఈ సానుకూల పరిణామం వెనుక ఉన్నతస్థాయి దౌత్యపరమైన చర్చలు ఉన్నాయి. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఇరు దేశాల మధ్య వస్తువులు, ఇంధన రవాణాకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని ఈ సందర్భంగా చర్చించారు. ఈ చర్చల ఫలితంగానే ఇరాన్ భారత నౌకలకు సురక్షిత మార్గాన్ని కల్పించింది.భారత్ తమకు మిత్రదేశమని, ఇరు దేశాలకు ఈ ప్రాంతంలో ఉమ్మడి ప్రయోజనాలు ఉన్నాయని భారత్‌లోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీ స్పష్టం చేశారు. "యుద్ధం తర్వాత కూడా భారత ప్రభుత్వం మాకు అనేక విధాలుగా సహాయం చేసింది. భారత్ మా మిత్రదేశం" అని ఆయన వ్యాఖ్యానించారు. ఆయన ప్రకటన చేసిన కొన్ని గంటల్లోనే భారత నౌకలకు మార్గం సుగమం కావడం గమనార్హం. ప్రపంచంలోని మొత్తం చమురు, గ్యాస్ ఎగుమతుల్లో 20 శాతం హర్మూజ్ జలసంధి గుండానే జరుగుతుంది. అందుకే ఇది ప్రపంచంలోనే అత్యంత కీలకమైన సముద్ర మార్గం. ప్రస్తుతం ఈ ప్రాంతంలో 28 భారత నౌకలు, 778 మంది భారత సిబ్బంది ఉన్నారని, వారి భద్రతను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని షిప్పింగ్ మంత్రిత్వ శాఖ తెలిపింది. తాజా పరిణామంతో పశ్చిమాసియా సంక్షోభం వేళ భారత్ తన ఇంధన భద్రత విషయంలో ఒక కీలక ముందడుగు వేసినట్లయింది.

# బీసీలకు 'రక్షణ'తో భరోసా

మంత్రులు వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, సత్యకుమార్ యాదవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన అన్నీ హామీలను నెరవేరుస్తున్నామని, ఈ నేపథ్యంలో త్వరలోనే బీసీ రక్షణ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నామని తెలిపారు. చట్టం రూప కల్పనకు తుది రూపు ఇవ్వడానికే బీసీ మంత్రులతో కీలక భేటీ నిర్వహించామన్నారు. ఇది వరకే రెండు పర్యాయాలు బీసీ మంత్రులు సమావేశమయ్యామన్నారు. ఇప్పటికే బీసీ చట్టం ముసాయిదా కూడా సిద్ధం చేశామన్నారు. 138 కులాలకు చెందిన బీసీలను కులం పేరుతోగాని, వృత్తి పేరుతో గాని దూషించినా, సాంఘిక, ఆర్థిక బహిష్కరణలు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బీసీల ధన, మాన, ప్రాణాలకు భరోసా కల్పించేలా బీసీ రక్షణ చట్టాన్ని పటిష్టంగా రూపొందిస్తున్నామన్నారు. 15 రకాల వేధింపులకు శిక్షలు రూపొందిస్తున్నామన్నారు. బీసీ మంత్రుల భేటీ వివరాలు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించామన్నారు. దేశంనే తొలిసారిగా ఏపీలో బీసీ రక్షణ చట్టం అమలు చేయబోతున్నామన్నారు. బీసీ రక్షణ చట్టం డ్రాఫ్ట్ పై బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అభిప్రాయాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5 జోన్లో ఉన్న బీసీ సంఘాలు, ప్రతినిధుల అభిప్రాయాలు కూడా తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించామన్నారు. , త్వరలోనే బీసీ రక్షణ చట్టం అమలు చేయనున్నామని స్పష్టం చేశారు. బీసీలకు గౌరవ ప్రదమైన జీవనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.బీసీలను అన్ని రంగాల్లో ముందు నిలపాలన్నదే కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు సంకల్పమని మంత్రి సవిత తెలిపారు.

**బీసీల రక్షణమే కూటమి లక్ష్యం : మంత్రులు అచ్చెన్న, కొల్లు రవీంద్ర**

అంతకుముందు నిర్వహించిన భేటీలో బీసీ చట్టం రూప కల్పనలో తీసుకున్న జాగ్రత్తలు, నిపుణులు సూచనలు గురించి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ వివరించారు. కేంద్ర అడ్వకేట్ జనరల్, జాతీయ బీసీ కమిషన్ సలహాలు సూచనలను కూడా ఏపీ బీసీ రక్షణ చట్టం రూపకల్పనలో పరిగణలోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ




సందర్భంగా మంత్రులు కొల్లు రవీంద్ర, కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, బీసీ చట్టానికి తుదిరూపు ఇచ్చే క్రమంలో రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలతోనూ చర్చించాలన్నారు. ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా బీసీ రక్షణ చట్టం రూపొందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి మంత్రులు వాసం శెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, సత్య కుమార్ యాదవ్, లా జా యింట్ సెక్రటరీ వెంకటేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యుద్ధోన్మాదం

## సముద్రమార్గంలో అమెరికా మెరైన్ దళాలు

సముద్ర మార్గంలో మెరైన్ దళాలను మోహరించింది. యూఎస్ఎస్ ట్రిపోలి యుద్ధనౌకలో 2500 మెరైన్ కమాండోలతోపాటు 20 యుద్ధ విమానాలు, ఫైటర్ జెట్లు మధ్యప్రాచ్యానికి పంపినట్లు ఓ అమెరికా అధికారి వెల్లడించారు.

**టెహ్రాన్ పై వైమానిక దాడులు..**

పశ్చిమాసియాలో యుద్ధం తీవ్రస్థాయిలో కొనసాగుతూనే ఉంది. ఇరాన్ రాజధాని టెహ్రాన్ నిన్న (శుక్రవారం) పేలుడు సంభవించింది. ప్రఖ్యాత ఫిరదౌసీ స్క్వేర్ వద్ద ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన ఖుద్స్ డే ప్రదర్శనల్లో ప్రజలు వేలాదిగా పాల్గొని ఉండగా ఈ ఉదంతం జరిగినట్టు ప్రభుత్వ టెలివిజన్ పేర్కొంది. ఆ ప్రాంతంపై దాడి చేస్తామని శుక్రవారం ఉదయం ఇజ్రాయెల్ సైన్యం హెచ్చరించింది. అయితే టెహ్రాన్ లో జరిగిన పేలుడులో ఎలాంటి ప్రాణ నష్టం కానీ మరే ఇతర నష్టం కానీ జరగలేదని ఇరాన్ మీడియా స్పష్టం చేసింది.

**దాడులు ఆపే ప్రసక్తే లేదు : ఇజ్రాయెల్**

ఇరాన్.. ఇజ్రాయెల్, పొరుగున ఉన్న గల్ఫ్ దేశాలపై ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో విస్తృత దాడులను కొనసాగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వ్యాపారం జరిగే చమురులో ఐదో వంతు ప్రయాణించే హోర్ముజ్ జలసంధిని ఇరాన్ దాదాపుగా మూసివేసింది. అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు



ఇరాన్‌లోని సైనిక స్థావరాలు, ఇతర లక్ష్యాలపై విరుచుకుపడుతున్నాయి. దాడులు ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ హెచ్చరించింది. ఇరాన్ కూడా అందుకు దీటుగానే సమాధానమిస్తుంది.

# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

ఆదివారం, మార్చి 15, 2026






ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

# బెజవాడ దుర్గమ్మ కి బంగారు సూత్రాలు విరాళం

ఇంద్రకీలాద్రిపై వెలసిన జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ మరియు శ్రీ మల్లేశ్వర స్వామి వారలకు భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. చింతలపూడి, మండవల్లి మండలం ఏలూరు జిల్లా చెందిన మేడపాటి వెంకట నాగిరెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు శ్రీ అమ్మవారి అలంకరణ నిమిత్తం మరియు ఆలయ అభివృద్ధి నిమిత్తం భారీ విరాళాన్ని అందజేశారు.

దాతలు ఈరోజు ఆలయ అధికారులను కలిసి 32.500 గ్రాములు రూ.5,32,500/- (ఐదు లక్షల ముప్పై రెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే) విలువైన విరాళాన్ని సమర్పించారు. ఆలయ అధికారులు దాతలకు స్వామి వారి శేషవస్త్రం మరియు ప్రసాదాలను అందజేసి, ప్రత్యేక ఆశీర్వచనం గావించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాదికారి వారి సమక్షములో చైర్మన్ మరియు పాలక మండలి సభ్యులు చేతులు మీదుగా విరాళం అందజేసినారు.

## గో సంరక్షణ కోసం రూ. 1,00,000 అందజేత

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ



శ్రీ పి. సుభాషిణి మరియు వారి కుటుంబ సభ్యులు (మాధవరావు, రేవంత్ సాయి చౌదరి, హేమంత్ సాయి చౌదరి, రామబాబు మరియు వరలక్ష్మి) గో సంరక్షణార్థం భారీ విరాళాన్ని అందజేశారు. దేవస్థానం నిర్వహిస్తున్న గోసంరక్షణ పథకం కోసం వీరు రూ. 1,00,000/- (ఒక లక్ష రూపాయలు) విరాళంగా సమర్పించారు. మాధవరావు మరియు సుభాషిణి దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ సేవా కార్యక్రమంలో పాల్గొని, గోవుల పోషణకు తమ వంతు సహకారాన్ని అందించారు.

## బాధిత కుటుంబాలకు పేర్ని కృష్ణమూర్తి పరామర్శ

వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని భరోసా

మచిలీపట్నం ప్రజాభూమి (రూరల్ )



మచిలీపట్నం నార్త్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) మృతి చెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, వారికి ధైర్యాన్ని నింపారు. ఘన నివాళులు:ఈరోజు గోకవరం గ్రామంలో జల్లూరి సుబ్రహ్మణ్యం, కొత్తపూడి గ్రామంలో పెద్దిరెడ్డి భాస్కరరావు భౌతిక కాయాలకు కిట్టు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.బాధిత కుటుంబానికి భరోసా:ఇటీవల బుద్దాలపాలెంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు దగ్ధమైన కుంభం అంజమ్మ కుటుంబాన్ని కిట్టు సందర్శించారు. బాధిత కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో నార్త్ మండల పార్టీ అధ్యక్షులు మట్టా మోహన్ నాంచారయ్య, రైతు విభాగం అధ్యక్షులు గడిదేసి రాజు, సర్పంచ్ దండుమోలు బాబురావు, మందా బాబురావు, వన్నెంరెడ్డి రామకృష్ణ, వాలిశెట్టి సోమేశ్వరరావు, మూర్తి రెడ్డి, వర్రే కొండ, కూనపరెడ్డి కాళికారావు, కొక్కు ఉమా, దండుమోలు శివయ్య ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముస్లింలకు ప్రత్యేక స్థానం కల్పించింది

రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముస్లిలకు ప్రత్యేక స్థానం కల్పించి, గౌరవించుకోవడం జరుగుతుందని విజయ వాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా మ హేశ్వరరావు అన్నారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని శనివారం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 64వ డివిజన్ పరిధి కండ్రికలోని ఖుబా, హాబీబీ మసీదు ప్రాంతంలో స్థానిక డివిజన్ టిడిపి అధ్యక్షుడు కాకొల్లు రవికుమార్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూముస్లిం మైనారిటీలకు అండగా కూటమి ప్రభుత్వం ఉందని తెలిపారు. ముస్లిం సోదరులకు రంజాన్ మాసం చాలా పవిత్రమని తెలిపారు. డివిజన్లో సుమారు 800 కుటుంబాలకు సేమియా కేజీ, జీడిపప్పు 100గ్రాములు,ఖర్జురా 100గ్రాములు, కిస్మిస్ 100గ్రాములు, నెయ్యి 100గ్రాములు, పంచదార కేజీ,బొంబాయి రవ్వ కేజీ,యాలుకలు 20గ్రాములుతో 600రూపాయిల విలువలతో కూడిన సరుకుల కిట్టును అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డివిజన్ అధ్యక్షుడు కె. రవికుమార్, కమిటీ సభ్యులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎస్ కె బాబు, నాయకులు కొరాడ రమణ,కంకణాల బాబు,అప్పలనాయుడు,కమిటీ సభ్యులు, మైనార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## అగ్నిప్రమాద బాధితులకు 'వీర్నాల ఫౌండేషన్' అండ

పెద్దపోతేపల్లిలో కట్కెళ్ల సుబ్బారావు కుటుంబానికి ఆర్థిక సాయం

మచిలీపట్నం రూరల్ (ప్రజాభూమి):



కష్టాల్లో ఉన్న వారికి తోడుగా నిలబడటమే మానవత్వమని చాటుతూ, అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన ఒక పేద కుటుంబానికి 'వీర్నాల ఫౌండేషన్' ధైర్యాన్ని అందించింది. మచిలీపట్నం మండలం పెద్దపోతేపల్లి గ్రామానికి చెందిన కట్కెళ్ల సుబ్బారావు నివాసం ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన సంగతి తెలిసిందే.కట్టుబట్టలతో మిగిలిన వైనంఈ ప్రమాదంలో సుమారు రూ. 5 నుంచి 6 లక్షల విలువైన ఆస్తి నష్టం సంభవించింది. ఇంట్లోని సామగ్రి, నగదు, నిత్యావసరాలు అన్నీ అగ్నికి ఆహుతి కావడంతో, ఆ కుటుంబం కేవలం కట్టుబట్టలతో వీధిన పడింది. తలదాచుకోవడానికి నీడ లేక, కనీస అవసరాలు తీర్చుకోలేక విలవిలలాడుతున్న సుబ్బారావు కుటుంబాన్ని చూసి స్థానికులు చలించిపోయారు.ఫౌండేషన్ తరపున చేయూతబాధిత కుటుంబం పరిస్థితిని తెలుసుకున్న వీర్నాల ఫౌండేషన్ తక్షణమే స్పందించింది. వారికి అండగా ఉండాలనే ఉద్దేశంతో రూ. 10,000 నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ చిన్న సాయం ఆ కుటుంబంలో మళ్లీ జీవితాన్ని నిలబెట్టుకోగలమనే ఆశను, నమ్మకాన్ని నింపింది.సమాజం బాధ్యతగా ఉండాలిఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. "మనిషికి మనిషి అండగా నిలబడినప్పుడే సమాజం బలపడుతుంది. ఒక చిన్న చేయూత కూడా ఒక కుటుంబానికి కొత్త జీవితాన్ని ఇవ్వగలదు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహిస్తాం" అని తెలిపారు. కష్టకాలంలో తమను ఆదుకున్న వీర్నాల ఫౌండేషన్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కార్మిక నాయకుడు మాజీ ఎమ్మెల్యే పోతిన చిన్న విగ్రహావిష్కరణ



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ పశ్చిమ. నియోజకవర్గం నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద స్వతంత్రసమరయోధులు.మాజీ కౌన్సిలర్ మాజీ శాసనసభ్యులు. కార్మిక నాయకులు. కీ"శే. మాజీ ఎమ్మెల్యే పోతిన చిన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా... టిడిపి పార్టీ నాయకుడు.. న్యాయవాది పిల్ల శ్రీనివాసరావు. మాట్లాడుతూ. పోతిన చిన్నా ఆనాడు పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచి అప్పటి కాలంలో సామాన్య పేద మధ్య తరగతి కుటుంబాలకు అండగా ఉంది.. రిక్షా కార్మికులకు. ముఠా కార్మికులకు.. కూలి పని చేసుకునే పేద బడుగు బలహీన వర్గాలకు అనేక విధాలుగా చేతివృత్తి పనులు కల్పించి అనేక కార్మిక సంఘాలను స్థాపించి కార్మికులకు నిరంతరం కార్మికులకు అందరికీ అండగా నిలిచి. ఎమ్మెల్యేని కాదు మీ సేవకుడిని అని ప్రజాసేవకే అంకితమైన కార్మిక నాయకులు.. బడుగు బలహీన వర్గాల బంధువు మహనీయుడు పోతిన చిన్న విగ్రహం ఈరోజు ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందని టిడిపి నేత పిల్ల శ్రీనివాస్ అన్నారు.."" జాతీయ బీసీ సంక్షేమ సంఘం విజయవాడ అధ్యక్షులు. శీరం. నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన తర్వాత విజ యవాడ వన్ టౌన్ ప్రాంతంలో ఆనాడు ఈ ప్రాంతం అభివృద్ధి కోసం. పేద పొడుగు బలహీన వర్గా ల మనుగడ కోసం ఈ విజయవాడ నగరం నుండి. నగరాల కులస్తుల పుట్టినటువంటి.మహనీయు లు తమ్మిన పోతరాజు'" మరుపిల్ల చిట్టి " పోతిన చిన్నా గార్లు. లాంటి మహానుభావులు నగరాల కులంలో పుట్టిన ప్రజా సేవకులు 25 సంవత్సరాల పాటు ఒకే కులానికి చెందినటువంటి వ్యక్తులు శాసనసభ్యులుగా గెలిచి ప్రజలకు అన్ని విధాల సేవలు అందించారు...""మా నగరాల కులంలో పుట్టిన. బ్రహ్మ .విష్ణు. మహేశ్వర లాంటి ఆ ముగ్గురు మహానుభావులు..ఎమ్మెల్యేలుగా గెలిచి ఈ ప్రాంతం అభివృద్ధి మరియు ఆనాటి పేద బడుగు బలహీన వర్గాలను అందరికీ అండగా నిలిచి. కూడు.. గూడు ఏర్పాట్లు చేసినటువంటి. మహనీయులకు శతకోటి వందనాలు.. అలాగే ఈరోజు కార్మిక నేత మాజీ ఎమ్మెల్యే పోతిన చిన్న విగ్రహం ఆవిష్కరించడం మా బిసి కులాలకు ఎంతో గర్వకారంగా ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు .శీరంమల్లి అన్నారు. పోతిన చిన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో. నగరాల బీసీ కుల నాయకులు .మాకిన సత్యనారాయణ. పణుకు రమేష్. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. చింతాడ రాము. రాంపిల్ల.వాసు..యదీపిల్లి. పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ల పంపిణీ

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి

టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ

మచిలీపట్నం (ప్రజాభూమి రూరల్)



పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి, ఆందోళన లేకుండా ప్రశాంతమైన చిత్తంతో పరీక్షలు రాసి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం మచిలీపట్నం మండలం, కానూరు పంచాయతీ పరిధిలోని వన్నారు కానూరు గ్రామ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆయన ఎగ్జామ్ కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు తాము చదివిన అంశాలను గుర్తుచేసుకుంటూ, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కష్టానికి తగిన ప్రతిఫలం తప్పక లభిస్తుందని, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అవసరమైన రైటింగ్ ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు మరియు జామెట్రీ బాక్సులతో కూడిన కిట్లను స్వయంగా పంపిణీ చేశారువిద్యార్థులలో పోటీతత్వాన్ని పెంచేందుకు సత్యనారాయణ కీలక ప్రకటన చేశారు. ఈ పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో 551 కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ₹10,000 నగదు బహు మతి అందజేస్తానని ప్రకటించి వారిలో ఉత్సాహాన్ని నింపారు.హెచ్.ఎం మాట్లాడుతూ...పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, గ్రామస్తుల సహకారం అభినందనీయమని, విద్యార్థులు కష్ట పడి చదివి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎగ్జామ్ కిట్లు అందు కున్న విద్యార్థులు సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు తమ కు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొలిశెట్టి నాని, ఈవన యేసు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట పట్టణంలో 25వ వార్డు క్రిస్టియన్‌పేటలో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట పట్టణంలోని 25వ వార్డు క్రిస్టియన్‌పేట ప్రాంతంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర రంగాపురం , మున్సిపల్ కౌన్సిలర్లు మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా అక్కడి ప్రజలను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలు, అవసరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు, డ్రైనేజ్ వ్యవస్థ, రోడ్ల పరిస్థితి, పారిశుధ్యంపై ఎమ్మెల్యే రాజగోపాల్ కి వివరించారు.ఈ సందర్భంగా ఆ ప్రాంతవాసులు మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం పై మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంపై సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పింఛన్లను ప్రతి నెల సమయానికి పంపిణీ చేయడం, పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూజగ్గయ్యపేట పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధా న్యత ఇస్తుందని తెలిపారు. పట్టణంలో తాగునీటి సరఫరాను మెరుగుపరచడం, డ్రైనేజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, సీసీ రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్య పనులను మరింత వేగవంతం చేయాలని అధి కారులకు సూచించారు. అమృత్ 2.0 వంటి పథకాల ద్వారా నీటి సరఫరా మరియు ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించిందని తెలిపారు.

మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర రంగాపురం మాట్లాడుతూఎమ్మెల్యే రాజగోపాల్ మార్గదర్శకత్వంలో జగ్గయ్యపేట పట్టణ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. పట్టణంలో మౌలిక వసతులను మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు._ప్రజల సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ కర్ల శాంత కుమారి జోజి, ఇర్రి నరసింహారావు, మల్లెల కొండయ్య, ముత్యాల వెంకటేశ్వర్లు, గోగుల సీతారా ములు, గుంటూరు సోములు, పేరం సైదేశ్వరరావు, దువ్వల రామకృష్ణ,తాటి రామారావు, కాకాని అశోక్, కొలుకులపల్లి యువరాజ్, పెయింటర్ కోటి, పణితి ఆనంద్ మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## జగ్గయ్యపేట జగనన్న కాలనీలో కనీస మౌలిక సదుపాయాల కరువు

# నీటి కోసం ఆ ప్రాంత వాసుల ఇక్కట్లు



### సమస్యలను నేతలతో కలిసి పరిశీలించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు , రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి చిన్న

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

జగ్గయ్యపేట పట్టణం, బలుసుపాడు రోడ్డు, జగనన్న లేఅవుట్ -2 లో సరైన మౌలిక సదుపాయాలు లేవని నీటి కోసం తాము అనేక ఇబ్బందులు పడుతున్నామంటూ ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. విషయాన్ని తెలుసుకొని శనివారం జగ్గయ్య పేట నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరావు , రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న) మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ స్థానిక నాయకులు కలిసి పర్యటించి అక్కడ ప్రజల సమస్యలను స్వయంగా పరిశీలించి వివరాలను వారి నుంచి అడిగితెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆ ప్రాంతవాసులు తాము ఎదుర్కొం టు న్న అనేక సమస్యలను నేతల దృష్టికి తీసుకొని వచ్చారు.

ప్రధాన సమస్యలు :

### నీటి సమస్య

సుమారుగా 400 పైగా ఇల్లు నివాసం ఉంటున్న ప్రజలకు తాగునీరు అందక తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు, నీటి కోసం ఆనాడు వైసిపి ప్రభుత్వం లో పాలేరు ద్వారా మోటర్ తో నీటి సదుపాయాన్ని కల్పించడం జరిగింది. కానీ క్రమేపి అది అగంతులకు, దొంగలకు వైర్లు కట్ చేయడం మరియు ఇప్పుడు వేసవికాలం దృష్టి లో ఉంచుకొని పాలేరులో నీటి



పారుదల లేకపోవడంతో దుర్వాసన వస్తున్నాయి.ప్రజలు నీటి సమస్య పరిష్కారంగా ఒక బోరు వేపించవలసిందిగా కోరారు.

### వీధి దీపాలు సమస్య

రెండో సమస్య జగనన్న లేఅవుట్లో వీధి దీపాలు వెలగట్లేదు, రాత్రుల సమయంలో మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు, వీధి దీపాలు త్వరితగతన అమర్చాలని తెలిపారు.

### రేషన్ సమస్య

రేషన్ షాప్ ఏర్పాటు చేయాలి. కాలనీవాసులు రేషన్ తీసుకోవాలంటే మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న జగ్గయ్యపేట పట్టణానికి వెళ్లి తీసుకోవాల్సి వస్తుంది, దీనితో వృద్ధులు ఆడవాళ్లు ఇబ్బంది పడుతున్నారు, దీనికి పరిష్కారంగా కాలనీలో ఒక రేషన్ షాప్ ఏర్పాటు చేసి నిత్యవసర సరుకులు అందజేయాలని కోరారు.అదేవిధంగా రోడ్లు, డ్రైనేజీ సమస్యలు కూడా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ మాటలకే పరిమితం తప్ప ప్రజల సమస్యలు చెప్పిన పరిష్కారం కావడం లేదు అని అన్నారు. ఇప్పటికైనా సమస్యల పరిష్కారం దిశగా ముందుకు వెళ్లాలని కోరారు.జగ్గయ్యపేట మున్సిపాలిటీ స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అయిందని మీరే అన్నారు కానీ ఇక్కడ కాలనీవాసులు చూస్తుంటే ఎక్కడో 50 సంవత్సరాల క్రితం మారుమూల గ్రామంలో ఉన్నట్టుగా నీటి కోసం పాలేరు కు పోయి బకెట్ బిందెలతో తీసుకొని రావాల్సిన పరిస్థితి. ఎక్కడ స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ అని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు, నేతలు మాట్లాడుతూఈ నీటి సమస్య, విద్యుత్ దీపాలు, రేషన్ సమస్యలు అన్ని వారం లోపల పరిష్కరించకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, రాష్ట్ర చేనేత విభాగ కార్యదర్శి పెంటి శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి, పింగళి నరసింహారెడ్డి, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, సీనియర్ నాయకులు లాహోరి బద్దు నాయక్, స్థానిక నాయకులు జక్కులూరి సురేష్, ఆనందరావు, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు రామిని ఉపేందర్ రెడ్డి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పిడమర్తి ప్రభువు, మున్సిపల్ వింగ్ అధ్యక్షులు అన్నెపాక మురళి, వార్డు అధ్యక్షులు గుంజ రోశయ్య, మన్నే అప్పారావు, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు ఉసా సురేష్, జిల్లా పంచాయతీరాజ్ కార్యదర్శి శీలం మంగారావు, జిల్లా మహిళా కార్యవర్గ సభ్యులు షేక్ దూదాబి, మండల యువజన యువజన అధ్యక్షులు కీసర లోకేష్, షేక్ ఖాదర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

ఆదివారం 15, మార్చి 2026

## పదో తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్లు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఈదర గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్షా కిట్లను పంపిణీ చేశారు. ఇండియన్ యాక్ట్స్ అవెర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అయ్యంకి సురేష్ బాబు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దోండపాటి అనిత ఏసుపాదం, చిన వెంకటేశ్వరరావు విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు వేరువేరు ప్రమాదాలు





ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

హైదరాబాదు రాజమండ్రి హైవే లోని జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు వేరువేరు ఘటనలో జనాలు ఉరుకులు పరుగులు పెట్టారు. వివరాల్లోకెళ్తే మహారాష్ట్ర నుంచి కలకత్తాకు ద్రాక్ష పెట్టులతో లారీలలో ఒకటి గడ్డం మడుగుల రవికుమార్ కాంప్లెక్స్ వద్ద అదుపుతప్పి పని చేస్తున్న ఇంటి ఇంటిలోనికి వెళ్ళింది. అప్పుడే పని ముగించుకొని కాళ్లు చేతులు కడుక్కుంటున్నా కార్మికులు భయభ్రాంతులకు గురయ్యారు. అటుగా వెళుతున్న వాహనాలు కూడా ఏమి పాలు పవన్ పరిస్థితి నెలకొంది. రాళ్లు రప్పలు దాటి ఇంజిన్ భాగం పూర్తిగా డ్యామేజ్ అయ్యి లారీ ఆగింది. లారీ అ నుకొని విద్యుత్ స్తంభాలు ఉండడంతో పెద్ద ప్రమాదం తెప్పింది. దానికి పక్కనే పెట్రోల్ బంక్ ఉండడంతో ప్రతి ఒక్కరికి గుండెలు గుబ్బెలు అనిపించింది. విద్యుత్ సబ్స్టేషన్ పక్కన అప్పారావు కూల్ డ్రింక్ షాప్ వద్ద మరో డ్రింక్ లారీ అదుపుతప్పి షాపు పక్కనే పడిపోయింది. ప్రత్యక్షులు కథనం ప్రకారం డ్రైవర్ లారీ కు హ్యాండ్ బ్రేక్ ఏసి టి సేవించడానికి దిగినట్లు తెలిపారు. హ్యాండ్ బ్రేక్ ఫెయిల్ అవ్వడంతో అప్పారావు వాటర్ పక్కన దొర్లు పడింది. దీంతో డ్రింక్ యజమానులు ఆ లారీ లో ఉన్న డ్రింక్ కేసులను మరో లారీ లోకి వెక్కించుకొని తీసుకుని వెళ్లారు. ఈ రెండు వేరువేరు ఘటనలతో జీలిగి మల్లి సెంటర్ వాసులు ఉలిక్కిపడ్డారు. ఇరువురి వాహనాలు పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు చెప్పారు.

## పది పరీక్షలకు సర్వం సన్నద్ధం

– మండల విద్యాశాఖ అధికారి తెల్లం బాబురావు.

ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం.



మండలంలో పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి తెల్లం బాబురావు తెలిపారు. మండల విద్యా వనరుల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఈఓ బాబురావు మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలకు మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. మండలంలో ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ (బాలుర ) (కోట రామచంద్రపురం ), జిల్లా పరిషత్ హై స్కూల్ (బుట్టాయగూడెం ), ఏపీ రెసిడెన్షియల్ స్కూల్, ( బూస రాజు పల్లి), ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ ( బూసరాజు పల్లి ) లలో నాలుగు పరీక్ష కేంద్రాల ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆయా పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు ప్రశాంత వాతావర ణంలో పరీక్షలు రాయుటకు వీలుగా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. ముఖ్యంగా తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్, ఫర్నిచర్, తదితర మౌలిక సదుపాయాలను అందు బాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు చేసినట్లు ఎంఈఓ చెప్పారు.

ఏలూరులో ఘనంగా

# జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు



ఏలూరు జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు, రాష్ట్ర వడ్డీల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్, దెందులూరు ఇంచార్జ్ ఘంటసాల వెంకటలక్ష్మి సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జనసేన నాయకులు, కార్యకర్త లు, వీర మహిళల సమక్షంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ఎన్నో అవరోధాలు, అవమానాలను ఎదుర్కొని జనసేన పార్టీ నేటి స్థాయికి చేరుకుందని తెలి పారు. పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, ఆదేశాల మేరకు పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలను పిలుపునిచ్చారు.ఘంటసాల వెంకటలక్ష్మి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశ యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాజకీయాల్లో మార్పు తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు.

అనంతరం ఏలూరు, దెందులూరు నియోజకవర్గాల నుంచి వచ్చిన సుమారు 3000 మంది జనసేన శ్రేణులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జనసేన కార్యాలయం నుంచి ప్రారంభమై పవర్‌పేట, రమామహల్ సెంటర్, ఫైర్ స్టేషన్, జూట్ మిల్లు ఓవర్‌బ్రిడ్జి, పాత బస్టాండ్ వంతెన, గడియారపు స్తంభం సెంటర్ మీదుగా మర్చంట్ ఛాంబర్ కళ్యాణ మండపం వరకు సాగింది.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా, శ్రీనగర నాయకులు, కార్యకర్తలు,వీర మహిళలు, జనసైనికులు మరియు మెగా అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో

# ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండల కేంద్రంలోని స్థానిక గడ్డ మనగు కాంప్లెక్స్‌లో శనివారం జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హాజరై జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి అక్కడికి హాజరైన జనసైనికులకు మరియు నాయకులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పార్టీ నినాదాలతో ఉత్సాహంగా కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపకుడు పవన్ కళ్యాణ్ ప్రజాసేవే లక్ష్యంగా, స్వచ్ఛమైన రాజకీయాల కోసం ఈ పార్టీని స్థాపించారని అన్నారు. సాధారణ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, యువతకు అవకాశాలు కల్పించడం, సామాజిక న్యాయం కోసం పోరాడడం జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత 13 సంవత్సరాలుగా ఎన్నో సవాళ్లు, కష్టాలను ఎదుర్కొంటూ కూడా జనసేన పార్టీ ప్రజల మద్దతుతో మరింత బలంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, చిర్రి శ్రీనివాస్, సరిపల్లి సత్యనారాయణ రాజు, కోలా మధు, కుంజ రమేష్, అమృతపల్లి రవి, రాయి శివాజీ, పేరా బత్తుల డేవిడ్ రాజ్, ఉలవల శివ, బండారు అనిల్, సిరిబత్తుల స్వామి, చామన శేఖర్, నారగాని నరేంద్ర, పాలోజి దుర్గ ప్రసాద్, శేషు, గంధం పద్మారావు, సంకుల రామకృష్ణ, నడిమి నారాయణ తదితర జనసేన నాయకు లు, కార్యకర్తలు మరియు జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బహిరంగ సభ

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు




జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం నుండి ఏలూరు, దెందులూరు నియోజకవర్గాల సంయుక్త ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అగ్రహారంలో ఉన్న మర్చంట్ ఛాంబర్ కళ్యాణ మండపంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలతో బహిరంగ సభ జరిగింది.ఈ కార్యక్రమానికి ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, రాష్ట్ర వడ్డీల కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.సమావేశంలో మాట్లాడిన నాయకులు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసి నిస్వార్థంగా పోరాడుతున్న నాయకుడని కొనియాడారు.అనంతరం రెడ్డి అప్పల నాయుడు, ఘంటసాల వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామీణ అభివృద్ధి కోసం పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషి ప్రశంసనీయం అని తెలిపారు. అలాగే పార్టీ బలోపేతానికి కార్యకర్తల పాత్ర కీలకమని, ప్రతి కార్యకర్త నాయకుడిగా ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ, జిల్లా ఉపాధ్యక్షులు ఇల్లా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, నగర అధ్యక్షులు వీరంకి పండు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 16 నుంచి అన్ని పాఠశాలల్లో ఒంటిపూట బడులు

ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు

మార్చి 16 నుంచి అన్ని పాఠశాలల్లో ఒంటపూట బడులు ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో, విద్యార్థుల ఆరోగ్య రక్షణ కోసం మార్చి 16వ తేదీ నుంచి అన్ని పాఠశాలల్లో ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు జీవో అధికారికంగా జారీ అయినట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలన్నీ ఈ నిబంధనలను పాటించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఉదయం 7:45 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతులు జరుగుతాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం రాగిజావ, మధ్యాహ్న భోజనం యథావిధిగా అందుతాయని పేర్కొన్నారు.

## మార్చి 16 నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు

–అన్ని ఏర్పాట్లు పూర్తి



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

ఈ నెల 16 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం. వెంకటలక్ష్మమ్మ తెలిపారు.శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడారు.జిల్లా వ్యాప్తంగా 24,019 మంది విద్యార్థులకు 133 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు నిర్వహిస్తామని చెప్పారు.అపోస్ పరీక్షలకు 803 మంది విద్యార్థులకు 11 కేంద్రాలు ఏర్పాటు చేసి ఉదయం 9.30 నుంచి 12.30 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు గంట ముందుగానే చేరాలని సూచించారు. మాస్ కాపీయింగ్, ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం అధికారులకు ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చినట్లు పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఎటువంటి సమస్యలు ఎదురైనా 9491395377 నంబరుకు సంప్రదించాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసి, హాల్ టికెట్ చూపించి ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో పరీక్షల నిర్వహణ సహాయ కమిషనర్ ఆర్. ఆశ మరియు జిల్లా విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి నిమ్మల

## మధ్యాహ్న భోజన నాణ్యతపై అకస్మిక తనిఖీ

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు



పాలకొల్లులోని ఎంఎంకెఎన్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కూర్చొని భోజనం చేసి ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు.విద్యార్థినీ, విద్యార్థులతో మాట్లాడిన మంత్రి ప్రతిరోజూ అందిస్తున్న భోజనం నాణ్యత ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ పేరుతో పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పోషకాహారం అందించేందుకు సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతిరోజూ మధ్యాహ్న భోజన నాణ్యతను ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరిగా పరిశీలించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు.

భోజన నాణ్యతలో ఎక్కడైనా లోపాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. గత ఐదేళ్లలో చేయలేని ఉపా ధ్యాయుల భర్తీని కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే పూర్తి చేసిందన్నారు. “ఒక తరగతి – ఒక ఉపాధ్యాయుడు” విధానం వల్ల విద్యార్థులకు మంచి ప్రయోజనం కలుగుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఇంతకుముందు యోగ మందిరాన్ని ప్రారంభించారు.

- మంత్రి కందుల దుర్గేష్
- మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో ఘనంగా జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- నిడదవోలు, ధవళేశ్వరంలో పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసిన మంత్రి దుర్గేష్
- 100 శాతం స్ట్రైక్ రేట్‌తో సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, జనసేనాని పవన్ కళ్యాణ్ దేశవ్యాప్తంగా సత్తా చాటారని వెల్లడి
- నిడదవోలులో భారీగా జనసేనలో చేరికలు – కండువా వేసి ఆహ్వానించిన మంత్రి దుర్గేష్

# ప్రజా సేవ కోసమే జనసేన ఆవిర్భావం

ప్రజాభూమి ప్రతినిధి–నిడదవోలు

జనసేన పార్టీ కేవలం అధికారం కోసం కాకుండా, సమాజంలో మార్పు కోసం, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ఆవిర్భవించిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన అధ్యక్షులు కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిడదవోలు పట్టణంలోని గణేష్ చౌక్ వద్ద నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ తన చేతుల మీదుగా జనసేన జెండాను ఆవిష్కరించి, భారీ కేక్ ను కట్ చేసి జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలకు తినిపించారు. అనంతరం జై జనసేన, జై పవన్ కళ్యాణ్ అంటూ నినదించారు. వందలాది మంది కార్యకర్తలు జనసేన పార్టీలో చేరగా వారికి మంత్రి దుర్గేష్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘జీవన్ దాన్’ అవయవదాన అవగాహన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పార్టీ శ్రేణులను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ మూలాలను గుర్తుచేశారు. పార్టీ ప్రస్థానాన్ని వివరించారు.జనసేన పార్టీ ప్రజా సేవ కోసం పుట్టిందన్నారు.ప్రజల కంట కన్నీరు రాకుండా ఉండాలన్న ఉద్దేశంతో 2014 మార్చి 14న అంటే 12 ఏళ్ల క్రితం జనసేనాని పవన్ కళ్యాణ్ పార్టీని స్థాపించారని పేర్కొన్నారు.జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రతిపాదించిన ఏడు సిద్ధాంతాలు పార్టీకి దిక్సూచిగా నిలుస్తున్నాయన్నారు. కులాలను కలిపే ఆలోచన విధానం, మతాల మధ్య వైషమ్యం లేని రాజకీయం, భాషా వైవిధ్యాన్ని గౌరవించే సంప్రదాయం, మన సంస్కృతిని కాపాడే సమాజం, ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదం, అవినీతిపై రాజీలేని పోరాటం, పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం .. ఇవే జనసేనకు పునాదులుగా అభివర్ణించారు.పార్టీ సభ్యత్వం ఉన్న జనసైనికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే, ఆ కుటుంబానికి రూ. 5 లక్షల బీమా అందించి అండగా నిలుస్తున్నామని తెలిపారు.ఎన్ని అవమానాలు ఎదురైనా, వ్యక్తిగత విమర్శలు వచ్చినా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తన పంథాను మార్చుకుండా 2024 ఎన్నికల్లో ఓట్లు చీలకుండా చూపిన వ్యూహచతురత వల్ల కూటమి విజయం సాధించిందని, పోటీ చేసిన 21 అసెంబ్లీ, 2 పార్లమెంట్ స్థానాల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించి జనసేన సత్తా చాటారని కొనియాడారు.అధికారం వచ్చినా గర్వపడకుండా సామాన్యులకు చేరువవ్వాలనే తపన జనసేనానిదన్నారు.ఎంత సుదీర్ఘమైన ప్రయాణమైనా సరే ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని, మార్పు కోసం రాజకీయాల్లోకి వచ్చాను..బలమైన రాజకీయ వ్యవస్థ ఉండాలని వచ్చానన్న పవన్ కళ్యాణ్ మాటలు విశ్వసించి జనసేన సభ్యత్వం పొందాలని కోరారు..పారదర్శకతకు నిదర్శనం జనసేన పార్టీ చిహ్నం అన్నారు.

### ధవళేశ్వరంలో వేడుకలు

అంతకుముందు రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ పరిధిలోని ధవళేశ్వరంలో జరిగిన వేడుకల్లో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. అక్కడ జనసైనికులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి, ప్రజలకు స్వయంగా మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు. అడవి బిడ్డల సమస్యలు వినడం, వారితో సహపంక్తి భోజనం చేయడం వంటి చర్యలు పవన్ కళ్యాణ్ సేవా దృక్పథానికి నిదర్శనమని అన్నారు.



ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసిన జనసైనికులను అభినందించారు. రాష్ట్రంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న జనసేన పార్టీ సిద్ధాంతాలను స్మరించుకుంటూ అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పేదవాడి మొఖంలో చిరునవ్వుచూడటమే లక్ష్యంగా, మార్పు కోసం రాజకీయాల్లోకి వచ్చి పార్టీని స్థాపించిన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ప్రమాణం చేశారు.

ఎంతటి సుదీర్ఘ ప్రయాణమైనా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని చెబుతూ బలమైన రాజకీయ వ్యవస్థ కోసం ప్రతి ఒక్కరూ జనసేనలో భాగస్వాములు కావాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, పట్టణ జనసేన అధ్యక్షుడు రంగా రమేశ్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పార్టీ నాయకులు, జనసైనికులు మరియు వీరమహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలు పారదర్శకత రాజకీయం జనసేన సొంతం

- జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్.
- ఆవిర్భావం సందర్భంగా జనసేన సభ్యత్వాలు ఉచితం.
- గ్రామ గ్రామాన రెపరెపలాడిన జనసేన జెండాలు.
- ఉత్సాహంగా ఉల్లాసంగా జనసేన ఆవిర్భావం దినోత్సవ వేడుకలు.
- పలుచోట్ల కేక్స్ కటింగ్‌లు, స్వీట్లు పండ్లు పంపిణీ.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

జనసేన పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజా సమస్యలు ,పారదర్శకత రాజకీయంతో పాటు సామాజిక న్యాయం కోసం నిరంతరం పనిచేస్తుందని రామచంద్రపురం నియోజక వర్గం జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ మేరకు జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని కాజులూరు మండలం బంధన పూడిలో జనసేన యువనేత ,డిఎన్ఎఫ్ వ్యవస్థాపకులు దేగల నాగేంద్ర ఏర్పాటుచేసిన ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి అనంతరం ప్రసంగించారు. ఈసందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు, సిద్ధాంతాలకు అనుగుణంగానే పార్టీ పెట్టిన నాటినుండి నేటి వరకు ప్రజా సమస్యల పోరాటంలో ముందుంటూ జనసేనపార్టీ ఎదుగుదలను కూడా పక్కనపెట్టి రాష్ట్ర ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం ఏర్పాటు కోసం కృషి చేసి రాష్ట్రాన్ని వైసిపి కబంధ హస్తాలు నుండి కాపాడు కోగలిగామన్నారు. పవన్ కళ్యాణ్ అభిమానిగా, పార్టీ యువనేతగా నాగేంద్ర జనసెన సభ్యత్వాలు నమోదులో తాను చూపుతున్న ఉత్సాహం, నేతల ఫోటోలతో స్క్రీన్ ఏర్పాటుచేసి మరీ పబ్లిసిటి చేస్తూ పార్టీ కోసం చేస్తున్న కృషి, సేవలను ఇంచార్జి చంద్రశేఖర్ కొనియాడారు.జనసేన యువనేత నాగేంద్ర మాట్లాడుతూ ఇప్పటికే 50 శాతం రాయితీ తో సభ్యత్వాలు చేస్తుండగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ఈరోజు జనసేన సభ్యత్వాలు చేయించుకోదలచిన వారికి తానే పూర్తిగా సొమ్ములు చెల్లించి ఉచితంగా నమోదుచేయించనున్నట్లు ప్రకటించారు. ఇది కేవలం రోజు కూలీ చేసుకునే వారిని దృష్టిలో ఉంచుకుని జనసేన కోసం బడుగు బలహీన వర్గాల్లో ఆశక్తి ఉండి ఉత్సాహం వంతులై యువతను దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకున్నానని నాగేంద్ర పేర్కొన్నారు. మనం ఇక్కడ జనసేన జెండా ఎగరవేస్తున్నామంటే ఒక అదృష్టంగా భావించాలని నాగేంద్ర పేర్కొన్నారు అవకాశం ఇచ్చిన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖరకు నాగేంద్ర కృతజ్ఞతలు తెలిపారు. దీంతో పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నియోజకవర్గంలో గ్రామ గ్రామాన జనసేన శ్రేణులు జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేసి ఆయాచోట్ల కేకులు కట్ చేసి,పండ్లు స్వీట్లు పంపిణీ చేసే తమ తమ అభిమానాన్ని చాటుకున్నారు . దీంతో శనివారం గ్రామ గ్రామాన నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండాలు రెపరెపలాడాయి. ఈ కార్యక్రమంలో బందన పూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి, సత్యనారాయణ,జనసేన మండల యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ, జనసేన నాయకులు కొండ్రెడ్డి శ్రీనివాసరావు, సంపత్, పోలిశెట్టి పెదబాబు, స్వరూప్, కొమ్మిరెడ్డి సురేష్, మట్టా దుర్గా రావు,పడాలలోవరాజు, కొండ్రెడ్డి సత్యంనాయుడు, జక్కంపూడి బాబులు, చవ్వాకుల సత్తిబాబు,రుద్రపాటి శామ్యూలు, మాగాపు దొరబాబు, సలాది పుష్పావతి, పలువురు జనసేన శ్రేణులతో పాటు కూటమి నాయకులు భారి స్థాయిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన వారందరికీ నాగేంద్ర విందు భోజనం ఏర్పాటు చేశారు.

## వేగేశ్వరపురంలో ఘనంగా
# శ్రీ అయ్యప్ప స్వామి ధర్మపీఠం శంకుస్థాపన



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

మండలంలోని వేగేశ్వరపురం గ్రామ దేవత శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణం వెనుక ఖాళీ స్థలంలో శ్రీ అయ్యప్ప స్వామి ధర్మపీఠం నిర్మాణానికి శనివారం గ్రామస్తులు, అయ్యప్ప భక్తుల సమక్షంలో శంకుస్థాపన మహోత్సవం శాస్త్రోక్తంగా, అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, కైగాల రాంబాబు, కైగాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొమ్మిరెడ్డి వీరరాఘవమ్మ, తదితరుల సహకారం తో శ్రీ అయ్యప్ప స్వామిధర్మపీఠం కమిటీ ఆధ్వర్యంలో భూమి పూజ, శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ధర్మపీఠం కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామస్తులు, దాతల సహకారంతో ఈ ధర్మపీఠాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ మహా యజ్ఞంలో భాగస్వాములు కావాలని, తమకు తోచిన విరాళాలను అందించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు చింతపల్లి రామిరెడ్డి, మారిశెట్టి గానిరాజు, మారిశెట్టి శ్రీరామ చంద్రమూర్తి, ధర్మపీఠం కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాడపల్లి క్షేత్రంలో ఐదు రోజుల ద్రవిడ వేద అధ్యాయణోత్సవాలు



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో మార్చి 15 నుండి 19 వరకు ఐదు రోజుల పాటు ఘనంగా ద్రవిడ వేద అధ్యాయణోత్సవాలు నిర్వహిం చనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిరోజూ ఆలయంలో ద్రవిడ వేద పారాయణాలు నిర్వహించబడతాయని వెల్లడించారు. ఉత్సవాల ప్రారంభంగా మార్చి 15వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు స్వామివారి గ్రామోత్సవం నిర్వహించనున్నారు. అనంతరం మార్చి 16 సోమవారం సాయంత్రం 6 గంటలకు గరుడ వాహన సేవ, మార్చి 17 మంగళ వారం సాయంత్రం 6 గంటలకు సింహ వాహన సేవ, మార్చి 18 బుధవారం సాయంత్రం 6 గంటలకు హంస వాహన సేవలు నిర్వహించబడతాయి. ఉత్సవాల ముగింపు రోజైన మార్చి 19 గురువారం సాయంత్రం 6 గంటలకు గరుడ, సింహ, హంస వాహన సేవలు ప్రత్యేకంగా నిర్వహించనున్నారు. అదే రోజు ఉదయం 9 గంటలకు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందాలని ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు కోరారు.

# వైద్య వృత్తిని సేవాభావంతో నిర్వహించాలి

- మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలు పీహెచ్‌సీ సందర్శన – జనరల్ బాడీ మీటింగ్‌లో పాల్గొన్న మంత్రి దుర్గేష్
- రోగులతో ముఖాముఖి – ఆసుపత్రి సౌకర్యాలు, మందుల నిల్వలపై ఆరా
- ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా వైద్యులు సమర్థవంతంగా పనిచేయాలని పిలుపు




ప్రజా భూమి ప్రతినిధి–నిడదవోలు

వైద్య వృత్తి కేవలం ఒక ఉద్యోగం మాత్రమే కాదని, అది మానవతావాదంతో కూడిన పవిత్రమైన సేవ అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం నిడదవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన మంత్రి దుర్గేష్ అక్కడ నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో పాల్గొని వైద్యులు, సిబ్బందితో చర్చించారు. ఆసుపత్రి అంతా కలియతిరిగిన మంత్రి దుర్గేష్ వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరుపై రోగుల నుండి నేరుగా సలహాలు, సూచనలు స్వీకరించారు. అనంతరం మందుల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి, మందుల నిల్వ కేంద్రాన్ని తనిఖీ చేశారు. రోగులకు అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ పలు కీలక సూచనలు చేశారు.వైద్యులు విధి నిర్వహణలో మానవతా దృక్పథాన్ని చాటుకోవాలని, రోగులకు భరోసా కల్పిస్తూ చికిత్స అందించాలని కోరారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజల్లో ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించడంలో పీహెచ్‌సీ వైద్యుల పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు.పీహెచ్‌సీల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం తరపున పూర్తి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని, 'ఆరోగ్యాంధ్రప్రదేశ్' నిర్మాణంలో ప్రతి వైద్యుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.చివరగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ధైర్యం చెప్పిన మంత్రి దుర్గేష్ మెరుగైన వైద్యం అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించవద్దని వైద్యులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహావిష్కరణకు ఆర్యవైశ్యులు తరలిరావాలి

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి



అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి మరియు 58 అడుగుల కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ప్రతి ఆర్యవైశ్యుడు కదిలి రావాలని కొవ్వూరు ఆర్యవైశ్య సంఘ ప్రతినిధి, ఆహ్వాన కమిటీ మెంబెర్ మద్దుల సత్య నారాయణ పిలువు నిచ్చారు. ఈ నెల 16న అమరావతి లో అమరజీవి పొట్టి శ్రీరాములు కాంశ్య విగ్రహం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు మెమోరియల్ ట్రస్ట్ ద్వారా వచ్చిన ఆహ్వానం మేరకు, ఆర్య వైశ్య కార్పొరేషన్ నాయకులు డుండి రాకేష్ అద్వర్యం జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తాళ్లపూడి వచ్చిన ఆయన ఆర్యవైశ్య పెద్దలను కలిసి ఆహ్వానాలు అందించారు. అమరజీవి విగ్రహ ఆవిష్కరణ ఆర్యవైశ్య జాతికి దక్కిన అరుదైన గౌరవం అని, పార్టీలకు అతీతంగా ఆర్యవైశ్య నాయకులు, పెద్దలు, యువత, మహిళలు తామంతా తప్పక హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవల్సిందిగా కోరారు. కాగా అదే రోజు ఉదయం ప్రతి గ్రామంలో పొట్టి శ్రీరాములు విగ్రహమునకు దండ వేచి స్మరించుకుని రావలసింది గా ఐ.వి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొనా శ్రీనివాసరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# 25 కోట్లతో వాడపల్లిలో ఆర్యవైశ్య కళ్యాణమండపానికి శంకుస్థాపన

**ఆర్యవైశ్య కళ్యాణమండపం, అన్నదాన హాల్, డార్మిటరీలు, గదుల నిర్మాణానికి శనివారం ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం.**

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట



ఆర్యవైశ్యులు తలచుకుంటే ఏదైనా సాధ్యమేనని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు పేర్కొన్నారు. ఆర్యవైశ్య నిత్యాన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లిలో రూ.25 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆర్యవైశ్య కళ్యాణమండపం, అన్నదాన హాల్, డార్మిటరీలు, గదుల నిర్మాణానికి శనివారం ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో పాటు జనసేన ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్, అనపర్తి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఆకుల రామకృష్ణ, భాజపా నాయకులు తమలంపూడి రామకృష్ణారెడ్డి, పాలూరి సత్యానందం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కన్యాకుమారి నుంచి కాశీ వరకు ఉన్న పుణ్యక్షేత్రాల్లో ఆర్యవైశ్యులు తమ సేవా కార్యక్రమాలతో ముందుండటం అభినందనీయమన్నారు. వాడపల్లిలో నిర్మించనున్న కళ్యాణమండపంతో పాటు 700 మందికి సామర్థ్యం కలిగిన డార్మిటరీ, అన్నదాన హాల్, 90 గదులు ఏర్పాటవుతాయని తెలిపారు. ఈ నిర్మాణాలతో భక్తులకు మరింత సౌకర్యాలు కలుగుతాయని చెప్పారు. వాడపల్లి పుణ్యక్షేత్రం తిరుమల తరహాలో దినదినాభివృద్ధి చెందుతూ మరో తిరుమలగా భాసిల్లుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య ప్రముఖులు ఏకమై ఇంత గొప్ప సేవా కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు. త్వరలో ప్రభుత్వ తరఫున కూడా డార్మిటరీలు, గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. వచ్చే పుష్కరాల నాటికి ఈ నిర్మాణాలు పూర్తవ్వాలని ఆకాంక్షించారు. వాడపల్లి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రసాద్ స్కీం కింద పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే వివరించారు.

## ఏలేశ్వరం మండలంలో 1142 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాస్తున్నారు.
### -ఏలేశ్వరం ఎంఈఓ బి అబ్బాయి.

ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

మార్చి 16 తేది నుండి ఏప్రిల్ 1 వ తేది వరకు 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలుజరుగుచున్నవని ఏలేశ్వరం ఎం ఈ ఓ బి అబ్బాయి శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఏలేశ్వరం మండలంలో అన్ని పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లు పూర్త చేసినట్లు ఆయన చెప్పారు.ఏలేశ్వరం మండలం లో ఆరు రెగ్యులర్ పరీక్ష కేంద్రాలు, ఒక ఓపెన్ టెన్త్ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. రెగ్యులర్ ఎస్ ఎస్ సి పరీక్ష కేంద్రాలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఏలేశ్వరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఏలేశ్వరం. భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్ , ఏలేశ్వరం . శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ , ఏలేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏ సెంటర్, లింగంపర్తి . జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బి సెంటర్, లింగంపర్తి. ఓపెన్ 10 వ తరగతి సెంటర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల బి బ్లాక్, ఏలేశ్వరం . రెగ్యులర్ ఆరు పబ్లిక్ పరీక్ష కేంద్రాలలో మొత్తం 982 మంది విద్యార్థులు, ఓపెన్ టెన్త్ కేంద్రంలో 160 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాస్తారని తెలిపారు. ఏలేశ్వరం మండలంలో మొత్తము 1142 మంది పరీక్షలకు హాజరగు చున్నారని పరీక్ష సమయం ఉదయం. 9.30 నుండి 12.45 వరకు జరుగు తుందన్నారు. విద్యార్థులు ఓ ఎం ఆర్ షీట్స్ పూర్తి చేయాల్సి ఉన్నందున ఒక గంట ముందుగా అనగా ఉదయం 8.30 గం.లకు పరీక్ష కేంద్రానికి హాజరు కావలెనని తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాలు అనుసరించి అన్ని పరీక్ష కేంద్రాలలో డ్రింకింగ్ వాటర్, ఫర్నిచర్, ఎలెక్ట్రిఫికేషన్, శానిటేషన్, వైద్య సదుపాయాలు వంటి అన్ని రకాల సదుపాయాలు కల్పించుట జరిగిందన్నారు.

## హెచ్ పి వి వ్యాక్సిన్‌ను 14 ,15మధ్య వయసు కలిగిన బాలికలకు అందరికి ఇప్పించండి

ప్రజాభూమి, ప్రతినిధి–వి.ఆర్.పురం



గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిరోధం కోసం ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న హెచ్.పి.వి వ్యాక్సిన్ ను 14 -15 సంవత్సరాల మధ్య వయసు కలిగిన బాలికలు అందరికీ తప్పనిసరిగా ఇప్పించాలని, రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాలలోని వైద్యురాలు నీలుఫర్ అన్నారు. మండలంలోని రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన హెచ్పివి టీకా (గర్భ శ్య ముఖ కాన్సర్ )సర్వికల్ కాన్సర్ ప్రవేశ పెట్టిన కంపియాన్ ను రేఖపల్లి పీహెచ్సీలో శనివారం డాక్టర్. నీలు ఫర్ ఆధ్వర్యంలో, స్తానిక సర్పంచ్ సరోజినీ సమక్షంలో సర్వికల్ కాన్సర్ కంపియాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ హెచ్పివి వాక్సిన్ గురించి పిల్లలకు వారి తల్లి దండ్రులకు ఈ వాక్సిన్ గురించి హావగాహన అనగా ప్రభుత్వం ప్రకటించిన వయసు వారిగా, 14,15సంవత్సరాలు పిల్లలకు ఈ టీకా వెయబడును అని, ఇదికూడా వారి తల్లి దండ్రులు అనుమతితో మరియు వారి సమక్షంలో ఈ వాక్సిన్ వెయబడును అని, దీనికి ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని, గర్భశ్య కాన్సర్ కు ఈ టీకా నివారణ ఇది భయట వేయించినచో దీనికి 10000 /- పదివేలు రూపాయలు తీసుకుంటారు అని, మన పీహెచ్సీలో ప్రభుత్వం ఫ్రీ గా వేస్తున్నారనీ తెలిపారు. అలాగే కెన్సర్ వలన చాలా మంది మరణిస్తున్నారు కావున అందరు గమనించి14,15, సంవత్సరాలు వారి తల్లిదండ్రులు అలోచించి ఈ హెచ్పివి వాక్సిన్ వేయించవలిసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక డాక్టర్ స్వర్ణ లత, పీహెచ్ఎన్ భద్రకాళి, ఏఎన్ఎం లు, హెల్త్ అసిస్టెంట్స్, స్టాఫ్ నర్స్, ఐసిడిఎస్ సూపర్ వైజర్, ఆశలు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాస్టర్లు ఆదర్శంగా ఉండాలనేదే ఆల్ ఇండియా పాస్టర్ ఫెడరేషన్ లక్ష్యం

**రెవరెండ్ డాక్టర్ జీవన్ కుమార్**

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు



మన మతాన్ని మనం ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించే విధంగా పాస్టర్లు ఆదర్శవంతంగా ఉండాలని లక్ష్యంతో ఆల్ ఇండియా స్థాయిలో ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ జాతీయ జనరల్ సెక్రటరీ రెవ డా, పి జీవన్ కుమార్ తెలిపారు. ఏలూరు జిల్లాలో శనివారం ఏలూరులో ఉన్న సత్రంపాడు సీతారామపురం రోడ్డు సమీపంలో గెత్సమనే సెంట్రల్ చర్చిలో రెవరెండ్ డాక్టర్ జీవన్ కుమార్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ నాయకులు బిషప్ డాక్టర్ జి సుభద్ర రావు, రెవరెండ్ జై సింగ్ కోటి, రెవరెండ్ దుగ్గిపోగు యోహాను, రెవ కె జేమ్స్ విజయ్ కుమార్,రెవ ఎన్ ఎల్ పాల్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీవన్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా దైవజనులు, లేదా క్రైస్తవ మతం స్వీకరించినవారు మృతి చెందితే వారికి సహాయం అందించాలంటే వారి కుటుంబ సభ్యుల బ్యాంక్ అకౌంట్ లేదా ఫోన్ పే నెంబరు ఇచ్చి వారికి నేరుగా సహాయం చేయాలని అలా కాకుండా కొంతమంది వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్ ఇచ్చి డబ్బులు వసూలు. చేసి కొంత నగదు మాత్రమే బాధితులకు అందిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని ఇలాంటి కార్యక్రమాలు మన దైవజనులు, పాస్టర్లకు మంచిది కాదనే ఉద్దేశంతో ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ తరపున నేషనల్ జనరల్ సెక్రటరీగా ఉన్న రెవరెండ్ పి జీవన్ కుమార్ అనే నేను ఫేస్బుక్లో సోషల్ మీడియా లో వీడియో చేయడం జరిగిందనారు. అయితే బాధితులు కాకుండా వేరే వారి అకౌంట్లో నగదు వేయించుకోవడం బిఎస్ఎన్ సెక్షన్ 315 ,316 ,318 ,319 ,33 ఐటి యాక్ట్ 2000 సెక్షన్ 66 డి ప్రకారం వారు శిక్షనులని జీవన్ కుమార్ ఆరోపించారు. కానీ ఏలూరుకు చెందిన మన్నా పాస్టర్ జ్యోతి రాజు, అలాగే గుండుగోలను చెందిన పాకలపాటి జాన్ వెస్లీ ఇలాంటి పనులు చేశారని మాకు తెలిసిందనారు. ఇలాంటి మంచివి కాదని తాను సోషల్ మీడియాలో పెడితే ఫేక్ అకౌంట్ ద్వారా పాస్టర్లు నా పేరును చెడుగా చిత్రకరించేందుకు యూట్యూబ్ ఫేస్బుక్లో ఫేక్ అకౌంట్ లో క్రియేట్ చేసి జీవన్ కుమార్ అనే నాపై దుర్భాషలాడుతూ నన్ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని జీవన్ కుమార్ హెచ్చరించారు. తాను చట్ట ప్రకారం ముందుకు వెళ్లడం జరుగు తుందని తాము చట్టబద్ధం, న్యాయబద్ధంగా బాధితుల ఎకౌంటులకు నేరుగా ఎవరైనా ఆర్థిక సహాయం అందిస్తే మంచిదని నేను చెప్తుంటే మధ్యలో అవినీతికి గాని మరియు సమస్యలకు ఆస్కారం ఉండదని ఉద్దేశంతో తాను ఆదర్శంగా ఆల్ ఇండియా పాస్టర్ ఫెడరేషన్ తరఫున పిలుపునిస్తే తనను ఇష్టం వచ్చినట్లు సోషల్ మీడియాలో దుర్భాషలాడుతూ ఫేక్ ఎకౌంట్ ద్వారా వీడియోలు చేయడం చాలా అన్యాయమని ఇది సమాజానికి మంచిది కాదని ఆయన హితవు పలికారు. దీనిపై చట్టబద్ధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని జీవన్ కుమార్ అన్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

ఆదివారం 15 మార్చి 2025

# ధర్మవరంలో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.. సంకు అఖిల్

## ప్రశ్నించడం కోసం అంటూ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 2014లో జనసేన పార్టీని స్థాపించారు..

## జనసేన పోటీ చేసిన అన్ని స్థానాల్లో 100శాతం స్ట్రయిక్ రేట్తో



ప్రజా భూమి, ధర్మవరం

ప్రశ్నించడం కోసం అంటూ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 2014లో జనసేన పార్టీని స్థాపించారు అని జనసేన యువనాయకుడు సంకు అఖిల్ పేర్కొన్నారు. అప్పటి నుంచి దశాబ్దకాలం పాటు ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. ధర్మవరం పట్టణంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన శనివారం జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పలు వీధులలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన యువ నాయకుడు సంకు అఖిల్ మాట్లాడుతూ.. 2019 ఎన్నికల్లో కేవలం ఒక్క జనసేన ఎమ్మెల్యే మాత్రమే గెలిచారు. చివరకు ఆ ఎమ్మెల్యే కూడా పార్టీకి రాజీనామా చేశారు. దీంతో జీరోకి పడిపోయింది పార్టీ. అయినా కానీ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వెన్ను చూపలేదు, భయపడలేదు. తన లక్ష్యం వైపు బలంగా అడుగులు వేశారు. 2024 ఎన్నికల్లో జనసేన, టీడీపీ, బీజేపీతో పొత్తు పెట్టుకుని కూటమిగా ఏర్పడ్డారు. అధికార వైసీపీని ఘోరంగా ఓడించి తనను ఘోరంగా తిట్టిన నేతల నోళ్లను మూయించారు. పోటీ చేసిన అన్ని స్థానాల్లో 100శాతం స్ట్రయిక్ రేట్తో దేశం మొత్తం తన వైపు చూసేలా చేశారు. కూటమి ప్రభుత్వం లో డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. "సాధించిన విజయాన్ని సగర్వంగా చాటుదాం... రానున్న కాలానికి దిశానిర్దేశం చేసుకుందాం... జాతీయ రాజకీయాల్లో తిరుగు లేని బావుటా ఎగురవేద్దాం.. అల్లూరి జిల్లాలో గిరిజనుల మధ్య జనసేన పార్టీ అధినేత గౌ॥ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ధర్మవరంలో జనసేన పార్టీ ఆవిర్భావక దినోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం.. చిలకం మధుసూదన్ రెడ్డి

**ధర్మవరంలో భారీ ఎత్తున జనసేన నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీ.**

ప్రజా భూమి, ధర్మవరం



జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలోని భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జనసేన పార్టీ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్, ఆర్టీసీ బస్ స్టాండ్ మీదుగా సాయి బాబా



సర్కిల్, అక్కడి నుండి కళాజ్యోతి సర్కిల్, గాంధీనగర్, కదిరి గేట్, తేరు బజార్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు సాగింది. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. జనసేన పార్టీ ప్రజల కోసం పుట్టిన పార్టీ అని సామాన్య ప్రజల సమస్యల పరిష్కారమే పార్టీ లక్ష్యమని తెలిపారు. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రతి కార్యకర్త గ్రామ, గ్రామాల్లో, వార్డులలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. యువత, రైతులు, కార్మికులు మరియు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం జనసేన పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి కార్యకర్త మరింత ఉత్సాహంతో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఉచిత మెగా వైద్య శిబిరం



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల కోసం ఉచిత మెగా వైద్య శిబిరం జిల్లా ఎస్పీ పి. జగదీష్ సంకల్పంతో జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని శనివారం అనంతపురం నగరంలోని స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా పోలీసుశాఖ నిర్వహించిన ఈ శిబిరంలో హైదరాబాద్‌కు చెందిన బసవతారకం ఇండో--అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఌ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వైద్యుల బృందం పాల్గొని క్యాన్సర్ నిర్ధారణతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పలు పరీక్షలు జరిపారు. జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే అది ప్రాణాంతకం కాకుండా నివారించవచ్చని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, లంగ్ క్యాన్సర్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. వయస్సు, జన్యుపరమైన కారణాలు లేదా అలవాట్ల వల్ల వచ్చే క్యాన్సర్లను నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఏవైనా అనుమానాస్పద లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే డాక్టర్లను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శిబిరంలో పురుషులు మహిళలకు వేర్వేరు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఫిజిషియన్, గైనకాలజీ తదితర విభాగాలకు చెందిన నిపుణులైన డాక్టర్లచే హెల్త్ చెకప్‌లు నిర్వహించారు. అలాగే హైదరాబాదు వారి బసవతారకం హాస్పిటల్‌కు చెందిన ప్రత్యేక వైద్య బస్సుల్లో అత్యాధునిక పరికరాల సహాయంతో డాక్టర్లు, టెక్నీషియన్లు క్లినికల్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సుసర్ల రమేష్, భోగేశ్వర్ రెడ్డి, రేపటి రామాంజనేయులు, నాగరాజు, పూలశెట్టి చలపతి, వీఆర్వో దామోదర్, భీమిరెడ్డి, డి. రాజా హొన్నూరు వారి కుటుంబ సభ్యులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.

# బదిలీల్లో ప్రధానోపాధ్యాయులకు జీరో సర్వీస్ వర్తింపజేయండి : ఎస్ టి యు

ప్రజాభూమి, ఎన్ పి కుంట



2026 సాధారణ బదిలీలలో ప్రధానోపాధ్యాయులకు జీరో సర్వీస్ వర్తింపజేయాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులు యాదవ్ రాష్ట్ర సంఘానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం పదోన్నతులను పొందిన ప్రధానోపాధ్యాయులు సుదూర ప్రాంతాలకు వెళ్లడం జరిగిందని, విధి నిర్వహణలో సంవత్సరాల తరబడి కుటుంబానికి దూరంగా ఉంటూ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని వారికి ప్రభుత్వం ఈ బదిలీల్లో ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. జీరో సర్వీస్ తో ప్రధానోపాధ్యాయులకు బదిలీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు యాదవ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సూర్యుడు, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గుత్తి కోట ఉత్సవాలు..

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



జిల్లా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో మొదలైన గుత్తి కోట ఉత్సవాలు – 2026.. శనివారం సాయంత్రం గుత్తి పట్టణంలోని ఫుట్ బాల్ గ్రౌండ్ లో గుత్తి కోట ఉత్సవాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, వీర శైవ లింగాయత్ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఛైర్మన్ స్వప్న, గుత్తి మున్సిపల్ ఛైర్మన్ వన్నూర్ బి, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్ రెడ్డి, గుత్తి మున్సిపల్ వైస్ ఛైర్మన్ బిందు వరలక్ష్మి, మార్కెట్ యార్డు ఛైర్మన్ సూర్యప్రతాప్, 21 వ వార్డు కౌన్సిలర్ వాల్మీకి శివప్రసాద్, డిఆర్ఓ ఏ.మలోల, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ మస్తాన్ యాదవ్, తదితరులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా కలెక్టర్, తదితరులు ముందుగా జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల 'భలే మంచి రోజు.. పసందైన రోజు' అంటూ పాట పాడి ఉత్సాహపరిచారు. గుత్తి కోట ఉత్సవాల్లో భాగంగా వ్యవసాయ శాఖ ఉద్యాన, డ్వామా, డీఆర్డీఏ, వైద్య ఆరోగ్య శాఖ, చేనేత, ఏపీఎంఐపీ, దేవాదాయ, పట్టు పరిశ్రమ, ఐసిడిఎస్, రూట్ సెట్, మనమిత్ర, మెప్మా, అగ్నిమాపక విభాగం, టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమ తాడిపత్రి, తదితర శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, గుంతకల్లు ఆర్డీవో ఏబివిఎస్పి.శ్రీనివాస్, గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, డిఎల్డిఓ విజయలక్ష్మి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, డిఆర్డిఏ పిడి శైలజ, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా వ్యవసాయ అధికారి రవి, జిల్లా సెరికల్చర్ అధికారి శివకుమార్, జిల్లా హార్టికల్చర్ అధికారి ఉమాదేవి, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ చౌదరి, మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా, డిప్యూటీ మంజుల, ఆర్కియాలజీ ఏడి స్వామినాయక్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ వాసుకుమార్, పుణ్యవతి, ఉషారాణి, రమాదేవి, ఆయా శాఖల జిల్లా, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలే బీజేపీ మార్గదర్శకం -- మంత్రి సత్య కుమార్ యాదవ్

## దేశాన్ని శక్తివంతమైన భారతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం -- మంత్రి సత్య కుమార్ యాదవ్

## బీజేపీ ఒక పార్టీ కాదు, ఒక జాతీయ ఉద్యమం -- మంత్రి సత్య కుమార్ యాదవ్

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని పోలా ఫంక్షన్ హాల్ నందు మరియు ఆర్.ఆర్.ఆర్. ఫంక్షన్ హాల్ నందు శనివారం పట్టణ , రూరల్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ -2026 కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగారా వ్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.... బీజేపీ సాధారణ రాజకీయ పార్టీ కాదని, దేశ సేవను లక్ష్యంగా పెట్టుకుని ఏర్పడిన ఒక జాతీయ ఉద్యమమని పేర్కొన్నారు. పార్టీ చరిత్రను, సిద్ధాంతాలను ప్రతి కార్యకర్త లోతుగా తెలుసుకోవడం అత్యంత అవసరమని అన్నారు. ఈ ప్రశిక్షణ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం కూడా అదే అని ఆయన వివరించారు. బీజేపీ ఒక్కరోజులో ఏర్పడిన పార్టీ కాదని, దీని చరిత్ర చాలా గొప్పదని తెలిపారు. 1951లో మహానేత శ్యాం ప్రసాద్ ముఖర్జీ భారతీయ జనసంఘ్ అనే పార్టీని స్థాపించి జాతీయత, భారతీయ సంస్కృతి ఆధారంగా రాజకీయాలను ముందుకు తీసుకెళ్లారని చెప్పారు. తొలి జాతీయ అధ్యక్షుడిగా దేశ రాజకీయాల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించిన అటల్ బిహారీ వాజ్‌పేయి బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. ఆయనతో పాటు లాల్ కృష్ణ అద్వానీ, మురళీ మనోహర్ జోషి వంటి నేతలు పార్టీని దేశవ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేశారని చెప్పారు. ప్రారంభంలో చిన్న పార్టీగా ఉన్న బీజేపీ, కార్యకర్తల కష్టపడి పనిచేసే తత్వం వల్ల క్రమంగా బలపడిందని మంత్రి పేర్కొన్నారు. 1998లో అటల్ బిహారి వాజపేయి నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడి దేశ అభివృద్ధికి పలు కీలక నిర్ణయాలు తీసుకుందని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందని మంత్రి తెలిపారు. బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పలు మహత్తర పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. దేశంలోని పేద కుటుంబాలకు బ్యాంకింగ్ సేవలు ప్రారంభించిన ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన దేశవ్యాప్తంగా 50 కోట్లకు పైగా ప్రజల బ్యాంకు ఖాతాలు తెరవడం ఆర్థిక వ్యవస్థలో సహకరించారని తెలిపారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు అమలు చేస్తున్న జల్ జీవన్ మిషన్ ద్వారా కోట్లాది కుటుంబాలకు ఇంటి వద్దే పైపు నీటి సౌకర్యం కల్పించబడుతోందని చెప్పారు. రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు అమలు చేస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా దేశవ్యాప్తంగా 11 కోట్లకు పైగా నేరుగా ఆర్థిక సహాయం అందుతుందని మంత్రి వివరించారు. బీజేపీ సిద్ధాంతం ప్రకారం ఈ పథకాలన్నీ సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరేలా పనిచేయడం ప్రతి కార్యకర్త లక్ష్యంగా పెట్టుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ స్థాయి బాధ్యులు, యువ మోర్చా, మహిళా మోర్చా నాయకులు, ఎస్సీ/ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ మోర్చాలకు చెందిన అధ్యక్షులు, నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా జరిగింది.

# రైతులకు ట్రాన్స్ఫార్మర్లు అప్లై చేసిన వెంటనే మంజూరు చేయండి

## భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గం, అసెంబ్లీ , కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి

ప్రజాభూమి, పుట్లూరు.



పుట్లూరు మండలంలోని రైతులకు ట్రాన్స్ఫార్మర్లు అప్లై చేసిన వెంటనే మంజూరు చేయాలనిశింగనమల నియోజక వర్గ ఎంఎల్ఏ బండారు శ్రావణి శ్రీ గారికి విన్నవించడం జరిగినది. .విషయము శింగనమల నియోజక వర్గంలో చాలా మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఇందులో అన్ని కులాల వారు రైతులుగా ఉన్నారు.అటువంటి రైతులు ట్రాన్స్ఫార్మర్ అప్లై చేసిన, సంవత్సరాల తరబడి ట్రాన్స్ఫార్మర్లు రాకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు.రైతులు చెను దున్ని,విత్తనము వేసి, వర్షము కోసము ఎదురు చూడకుండా,ప్రత్యామ్నాయం ,బోరు వేసి , ఆ బోరులో ఉన్న నీటిని తోడటానికి 7హాస్పర్,10 హాస్పర్,12,లేక 20 హాస్పార్ మోటార్లు, దానికి తగిన వైర్, లక్షలు ఖర్చు పెట్టి తీసుకొని,మరి ఈ ట్రాన్స్ఫార్మర్ అప్లై చేసి వాటికి 40 లేదా50 వేలు డబ్బులు కట్టి ,మొత్తము స్టార్టింగ్ బోరు వేసిన దగ్గరనుండి ట్రాన్స్ఫార్మర్ వచ్చే వరకు కనీసము 5 లక్షల వరకు ఖర్చు అవుతుంది.ఇంత డబ్బు ఖర్చు పెట్టిన పంట పండుతుంది అన్న నమ్మకము లేదు.తీరా పంట చేతికి వచ్చే సమయానికి వర్షము రాకపోవడం,బోర్లు ఎండిపోవడం,పంట ఎండిపోవడం జరుగుతుంది. ఇంతలా రైతులు కష్టపడుతుంటే ,రైతులకు మాత్రం వేరే దారిలేక వ్యవసాయాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. అటువంటి రైతులకు ట్రాన్స్ఫార్మర్ అప్లై చేసిన వెంటనే, ట్రాన్స్ఫార్మర్ ఇవ్వకుండా సంవత్సరాల తరబడి కాలయాపన చేయడం జరుగుతుందని, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వము దృష్టికి తీసుకొనిపోయి రైతుల సమస్యలను తీర్చాలని భారతీయ జనతా పార్టీ నాయకులు ఎంఎల్ఏ గారికి విజ్ఞప్తి చేయడము జరుగుతున్నది.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు రామ్మోహన్,మధుసూదన్,రామనాథ రెడ్డి, రాజశేకర్ రెడ్డి,ఉత్తమ రెడ్డి,చెన్నారెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల వ్యాపార అభివృద్ధి శిక్షణ కార్యక్రమం

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం




ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరైన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ గుర్రంపు ఫౌండేషన్ కు పూర్తి సహకారం ఉంటుందని శనివారం జేఎన్టీయూఏ అనంతపురంలో దివ్యాంగులకు ప్రత్యేక ఇంక్యుబేటర్ ఏర్పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, అనంతపురం స్పోక్, గుర్రంపు ఫౌండేషన్ మరియు అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ ఎస్.కే.యూ వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఐదు రోజుల పాటు జరిగిన వ్యాపార శిక్షణ అభివృద్ధి కార్యక్రమం ముగింపు సభలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ ముఖ్య అతిథిగా, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ జి.నారాయణ స్వామి గౌరవ అతిథిగా, ఆర్.డి.టి డైరెక్టర్ రఫీక్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనంతపురం స్పోక్ సి.ఈ.ఓ. డా.ఆర్ హాఫీజ్ భాషా, ఏఐసిఎస్కెయూ సీఈవో డా.చంద్ర మౌళి, గుర్రంపు ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొప్పుల వసుంధర, డైరెక్టర్ నరేంద్ర దేవులపల్లి, ఇగ్నైట్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీమతి నఫీసా పర్వీన్, రతన్ టాటా టీమ్ ఎం.సమీరా భాను, పి. పరమేష్ నాయక్ , స్వాస్థ్య కెనరా బ్యాంక్ మేనేజర్ కార్తికేయ అతిథులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దివ్యాంగులు తమ స్కిల్స్ ను పెంపొందించుకొని వ్యాపార రంగం లో అవకాశాలు అందుకోవాలని కోరారు. అందుకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని గుర్రంపు ఫౌండేషన్ కు హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వికలాంగులకు 6000 నుంచి 15000 వరకు వివిధ రకాల పెన్షన్లు అందజేస్తుందని, వికలాంగుల భవనానికి ఎంపీ నిధులు సహాయం చేస్తామని, ఆర్టీసీ రైల్వేలో ప్రత్యేక రిజర్వేషన్ సదుపా కల్పించాలని, ఇన్నోవేషన్ ద్వారా కూడా విభిన్న ప్రతిభావంతులకు మంచి అవకాశాలు లభిస్తాయని ఎంపీ తెలియజేశారు. నారాయణ స్వామి మాట్లాడుతూ ఐదు రోజుల ట్రైనింగ్ తర్వాత దివ్యాంగులు అద్భుతమైన వ్యాపార ఆలోచన తో ముందుకు రావడం వ్యాపార రంగంలో దివ్యాంగుల ఉన్నతికి సూచిక గా పేర్కొన్నారు. డా. హాఫీజ్ భాషా మాట్లాడుతూ, ఉదయం నుంచి దాదాపు 40 మంది తమ ఆలోచనలు పంచుకున్నారని ,వాటిలో ఎంపిక కాబడిన ఆలోచనలకు తదుపరి శిక్షణ, ఆర్ టి ఐ హెచ్ నుంచి సహకారం ప్రభుత్వం తరఫున అందు తాయని తెలిపారు. గుర్రంపు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కొప్పుల వసుంధర మాట్లాడుతూ 200 మంది మాకు శిక్షణ కోసం సంప్రదించారని, 80 మంది దరఖాస్తు చేసుకోగా, అందులో 50మందికి ఐదు రోజుల పాటు వ్యాపార అభివృద్ధి కి సంబంధించి వివిధ అంశాలలో శిక్షణ ఇవ్వగా 40 మంది, దివ్యాంగుల ప్రయాణ కోసం ఒక ప్రత్యేక యాప్, సైకిల్ తొక్కుతూ జ్యూస్ తయారీ, సోలార్ ప్యానెల్ సర్వీస్, మిల్లెట్ స్నాక్స్, 3డీ మినీయేచర్ బొమ్మల తయారీ వంటి విన్నూత్నమైన తమ వ్యాపార ఆలోచనలు పంచుకున్నారని , వీరికి గుర్రంపు ఫౌండేషన్ ఇంక్యుబేటర్ డీ.ఈ హబ్ ద్వారా తదుపరి నాలుగు నెలల శిక్షణ ఉండబోతుందని తెలిపారు.



# రాజీమార్గంతో కేసుల సత్వర పరిష్కారం

## -జాతీయ మెగా లోక్ అదాలత్ లో 219 కేసులు రాజీ -అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ





ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకొని ఉంటే సత్వర న్యాయం జరుగుతుందని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. శనివారం స్థానిక న్యాయస్థాన సముదాయంలో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ ను సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, ఇన్చార్జ్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రాకేష్, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్య, రెండవ తరగతి మెజిస్ట్రేట్ రమాదేవిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కక్షిదారులు పోలీస్ స్టేషన్లు, న్యాయస్థానాల చుట్టూ తిరిగి వ్యయప్రయాసాలకు గురికాకుండా రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడం ఎంతో ఉత్తమమన్నారు. ఇందుకోసం ఎలాంటి ఆర్థిక ప్రయాసలకు గురి కావాల్సిన అవసరం ఉండదన్నారు. సులభమైన రీతిలో కేసులు పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం నాలుగు బెంచ్ లను ఏర్పాటు చేసి 219 కేసులను పరిష్కరించారు. ఇందులో 12 సివిల్ కేసులు పరిష్కారం కాగా రూ.23.70 లక్షలు ఇప్పించగా 35 అక్రమ మద్యం కేసులకు సంబంధించి రూ.1,93,147 జరిమానా విధించారు. అదేవిధంగా 20 ఐపిసి కేసులు పరిష్కరించారు. దీనికి తోడు 121 చిన్నపాటి కేసులను పరిష్కరించి రూ.3,19,050 అపరాధ రుసు విధించారు. అదేవిధంగా 23 ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించారు. కాగా కెనరా బ్యాంక్ సౌజన్యంతో లోక్ అదాలత్ కు హాజరైన వారందరికీ భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ గోపాలకృష్ణ, ఏజీపీ రామచంద్రప్ప, లోక్ అదాలత్ సభ్యులు సిద్దు, సంతోషి కుమారి, సుదర్శన్, నవీరా, పార్వతి, రవిచంద్ర, కళావతి, మురళి లతోపాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

# రాజంపేటలో మిన్నంటిన జనసేన ఆవిర్భావ వేడుకలు

## సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న అతికారి క్రిష్ణ



ప్రజాభూమి, రాజంపేట: జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గవ్యాప్తంగా వేడుకలు అంబరాన్నంటాయి. నిరుపేదలకు సేవ చేస్తూ, పార్టీ జెండాలను ఆవిష్కరిస్తూ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కడప రిమ్స్ హాస్పిటల్ ప్రాంగణంలో రోగులకు, వృద్ధులకు మరియు నిరాశ్రయులకు అతికారి కృష్ణ స్వయంగా అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం సిద్ధవటం మండల కేంద్రంలో 70 అడుగుల ఎత్తులో భారీ జనసేన జెండాను ఎగురవేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఒంటిమిట్ట, నందలూరు మండలాల్లో నూతనంగా పార్టీ జెండాలను ఆవిష్కరించి, టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా రాజంపేటలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో అతికారి కృష్ణ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ వంటి నిబద్ధత గల నాయకత్వంలో పనిచేయడం అదృష్టమని, ప్రజా సేవయే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ వేడుకల్లో ఒంటిమిట్ట సింగిల్ విండో అధ్యక్షులు జయకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ దేరంగుల శ్రీలేఖ భర్త జనసేన యువ నాయకుడు దేరంగుల శ్రీకాంత్, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వీ రమణ, రాష్ట్ర పంచాయతీ రాజ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సుధా మురళి, బి. ఓబులయ్య, గురివిగారి వాసు, కె.యస్ నరసింహ, కొరముట్ల హరి, అదృష్ట దీపుడు, కోడూరు మణి, మండల కన్వీనర్ మహబూబ్ బాషా, చిన్న వెంకటయ్య, విజయ్, గంగయ్య, నాగేంద్ర, షేక్ గౌస్ బాషా, జగన్ రెడ్డి, బీగాల సుబ్రహ్మణ్యం తదితర నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షం

### రైతుల కోసంఎర్రబల్లె చెరువుకు నీరు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వందే

### ప్రజా సమస్యల పరిష్కారంకోసమే ప్రజా దర్బార్

### ప్రజా దర్బార్ లో బీటెక్ రవి



ప్రజాభూమి,పులివెందుల

కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, రైతుల కోసం ఎర్రబల్లె చెరువుకు మీరు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వం దే అని, కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమ ని, ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బీటెక్ రవి అన్నారు. శనివారం ఆయన టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం నుండి వచ్చిన ప్రజల నుండి పలు సమస్యలను సావదానంగా విని , వారిచ్చిన అర్జీలనుస్వీకరించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను విని సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను అన్నారు. పులివెం దుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకటి ఒకటి నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. తొందరలో నిరుద్యోగ భృతి ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వంప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, అక్కులు గారి విజయకుమార్ రెడ్డి,చంద్ర,టిడిపి నాయకు లు, కార్యకర్తలు, ప్రజలుపాల్గొన్నారు.

## హరిప్రియ గ్యాస్ ఏజెన్సీని పరిశీలించిన బిజెపి మండల అధ్యక్షులు నవీన్




ప్రజాభూమి,పులివెందుల

గత కొద్ది రోజులుగా పులివెందుల పట్టణం లో నెలకొన్న గ్యాస్ సమస్య నేపథ్యంలో శనివారం స్థానిక హరిప్రియ గ్యాస్ ఏజెన్సీని బీజేపీ మండలా ధ్యక్షులు వై. నవీన్ సందర్శిం చారు. ఈ సందర్భంగా ఏజెన్సీ డీలర్‌తో మాట్లాడి గ్యాస్ కొరతకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే గ్యాస్ సరఫరాను సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఇటీవల యుద్ధ వాతావరణం కారణంగా గ్యాస్ కొరత ఏర్పడిందనే అపోహతో సోషల్ మీడియా వివిధ ప్లాట్‌ఫామ్‌లలో తప్పుడు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఇటువంటి అబద్ధ ప్రచారాలను నమ్మవద్దని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఎల్పీజీకి ఎలాంటి కొరత లేదని సంబంధిత అధికారులు స్పష్టం చేయడం జరిగిందన్నారు. అర్హులైన వినియోగ దారులకుగ్యాస్ సిలిండర్లు అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఎన్ఫోర్స్మెంట్ డి టి సుధీర్ తెలిపారు అన్నారు. అదేవిధంగాడొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను కమర్షియల్ అవసరాలకు మళ్లిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని కూటమి ప్రభుత్వం హెచ్చరించింది అన్నారు.


# మందగిరి శనీశ్వరాలయంలో భక్తుల సందడి



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని భాకరాపేట సమీపంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మందగిరి శనీశ్వర స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు కనులపండువగా నిర్వహించారు. శనిదేవునికి అత్యంత ప్రీతిపాత్రమైన రోజు కావడంతో తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారికి తైలాభిషేకం, పంచామృతాభిషేకం మరియు నవగ్రహ పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు ఆలయం చుట్టూ 11 ప్రదక్షిణలు చేస్తూ, నువ్వుల నూనెతో దీపారాధన చేసి శని దోష నివారణ కోసం ప్రార్థనలు చేసుకున్నారు. కడప జిల్లాతో పాటు పొరుగు ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో నిండిపోయింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు.

# సరోజినీ నగర్ టిడ్కో గృహాల ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

### టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి రెడ్డి



ప్రజా భూమి, కడప సిటీ:

కడప నగరంలోని సరోజినీ నగర్ టిడ్కో గృహ సముదాయాలను తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు గృహాల నిర్మాణ నాణ్యతను, పెండింగ్ లో ఉన్న మౌలిక వసతుల పనులను నిశితంగా పరిశీలించారు. అనంతరం వారు అధికారులతో మాట్లాడుతూ,గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఏళ్ల తరబడి టిడ్కో గృహాల పంపిణీ నిలిచిపోయిందని, లబ్ధిదారులు తమ సొంతింటి కల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. నిలిచిపోయిన విద్యుత్, డ్రైనేజీ, తాగునీటి సరఫరా పనులను తక్షణమే వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి అని, లబ్ధిదారులకు అన్ని రకాల సౌకర్యాలతో కూడిన ఇళ్లను వీలైనంత త్వరగా అందజేయడమే తమ ప్రాధాన్యత అని వారు స్పష్టం చేశారు. పనుల్లో జాప్యం వహించకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అడవుల్లో కార్చిచ్చు.. వన్యప్రాణుల ప్రాణాలకు ముప్పు!



ప్రజాభూమి, సిద్ధవటం: కడప ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని సిద్ధవటం మండలం, కనుమలోపల్లి ఫారెస్ట్ బీట్ అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు కొండకు నిప్పు పెట్టారు. ఎండల తీవ్రతకు తోడు గాలులు తోడవడంతో మంటలు వేగంగా వ్యాపిస్తూ అటవీ సంపదను బుగ్గిపాలు చేస్తున్నాయి. ఈ కార్చిచ్చు కారణంగా అడవిలోని విలువైన ఔషధ మొక్కలు, వృక్ష సంపద అగ్నికి ఆహుతవుతున్నాయి. ముఖ్యంగా ఈ ప్రాంతంలో నివసించే దుప్పులు, కుందేళ్లు, నెమళ్లు మరియు ఇతర అటవీ జంతువుల మనుగడకు ఈ మంటలు పెద్ద ముప్పుగా మారాయి. మంటల ధాటికి తాళలేక వన్యప్రాణులు సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీస్తున్నాయి. కొన్ని మూగజీవాలు పొగ కారణంగా ఊపిరాడక ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీ అధికారులు వెంటనే స్పందించి అడవికి నిప్పు పెట్టిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

## వైయస్ షర్మిలా రెడ్డి చేపట్టిన పాద యాత్రలో పాల్గొన్న మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల టౌన్

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళా రెడ్డి చేపట్టినటువంటి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర రాష్ట్ర పర్యటనలో భాగంగా శనివారం అమలాపురం జిల్లా, పాయకారావుపేట నియోజకవర్గం, వెధర్లపాలెం లో వెళ్తున్న యాత్రలో పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ షర్మిల రెడ్డి చేపట్టి నటువంటి ఉపాధి హామీ పరిరక్షణ యాత్రకు ప్రజల నుంచి విశేషమైనటువంటి స్పందన వస్తుందని ఆయన అన్నారు. ఆమె పోరాట ఫలితంగానే నేటి ప్రభుత్వాలు తీసుకొచ్చినటువంటి కొత్త చట్టాలను మరో రెండు నెలలు వాయిదా పడిందని ఆయన అన్నారు. నేడు ఆమె కొనసాగుతున్నటువంటి ఉపాధి హామీ చట్టం ను కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారని ఆయన అన్నారు. వైయస్ షర్మిల రెడ్డి చేపడుతున్నటువంటి సభలకు అశేష జనవాహిని తండోపతండాలుగా తరలివస్తున్నారని ఆయన తెలిపారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తధ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వృద్ధుల ఆశ్రమంలో పండ్లు బ్రెడ్లు పంపిణీ



ప్రజాభూమి, పులివెందుల

మండలంలోని ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న శ్రీ లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ జన్మదిన వేడుకలను కడప జిల్లా పులివెందుల డివిజన్ పరిధి లోని వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల ఆధ్వర్యం లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన కేకును వృద్ధులచే కట్ చేయించి అందరికీ పంచిపెట్టారు అనంతరం వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే పులివెందుల పట్టణంలోని మినీ సెక్రటేరియట్ లో విద్యాసాగర్ జన్మదిన సందర్భంగా రెవిన్యూ డివిజన్ అధికారి చిన్నయ్య జన్మదిన కేకును కట్ చేశారు. ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు విద్యా సాగర్ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు పి.సుకుమార్,జి.నరేష్ సి.సిద్దయ్య డి.సుబ్రమ ణ్యం, వెంకటసుబ్బయ్య, రమణయ్య, నరేష్, శ్రీనివాసులు వైద్య ఆరోగ్య మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వాహన దారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలి

### - సీఐ.టి.నరసింహులు



ప్రజాభూమి, వేంపల్లె

వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని సీఐ.టి.నరసింహులు తెలిపారు. శనివారం రాయచోటి – వేంపల్లె బైపాస్ నందు తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించారు. లైసెన్స్ లేని వారికి జరిమానాలు విధించారు. అనంతరం సీఐ టి.నరసింహులు మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. వాహనాల రికార్డులు తప్పనిసరిగా ఉంచుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి, వాహన పత్రాలు, తమ లైసెన్స్ కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కిరణ్, శ్రీనాథ్ రెడ్డి, శ్రీనివాసులు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## నేడు బలిజ - కాపు - తెలగ సమాజ రాజకీయ భవిష్యత్‌పై సదస్సు



ప్రజాభూమి, వేంపల్లె

రాయలసీమ ప్రాంతంలోని బలిజ, కాపు, తెలగ మరియు అనుబంధ ఉపకులాల రాజకీయ భవిష్యత్‌పై చర్చించేందుకు నేడు ఆదివారం ఉదయం 11 గంటలకు వేంపల్లె పట్టణంలో సదస్సు నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు కడప జిల్లా అధ్యక్షుడు కె.పి. వెంకట రమణ తెలిపారు. ఈ సదస్సుకు బలిజ, కాపు, తెలగ, ఒంటరి, మున్నూరు కాపు, తూర్పు కాపు తదితర ఉపకులాలకు చెందిన నాయకులు, కుల పెద్దలు, ప్రముఖులు, అలాగే వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని పేర్కొన్నారు. రాయలసీమలో బలిజ--తెలగ--కాపు సమాజానికి రాజకీయంగా ప్రత్యామ్నాయ వేదిక అవసరంపై సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు. సమాజంలోని నాయకులు తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించి జాతి రాజకీయ భవిష్యత్తుకు మార్గదర్శనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జనాభా ప్రాతిపదికన అగ్రస్థానంలో ఉన్న వర్గాలకు రాజ్యాధికారంలో తగిన ప్రాధాన్యం దక్కాలనే అంశంపై కూడా సదస్సులో చర్చ జరగనుందని చెప్పారు. కాపు సమాజానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కేపి. వెంకట రమణ కోరారు.

## ఉప్పరపల్లిలో జనసేన ఆవిర్భావ వేడుకలు

మహిళలకు చీరల పంపిణీ



ప్రజాభూమి, సిద్దవటం: జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఉప్పరపల్లిలో పార్టీ రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం సమీపంలోని శ్రీ కాశీనాయన వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేసి, పండ్లు పంపిణీ చేశారు. రాటాల రామయ్య మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ సామాజిక న్యాయం, పారదర్శక పాలనే లక్ష్యంగా పార్టీని నడిపిస్తున్నారని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నారని కొనియాడారు. పార్టీ ఆవిర్భావం పురస్కరించుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## విశ్వశాంతి భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణ పల్లె రోడ్డు సమీపంలో నూతనంగా నిర్మించిన విశ్వశాంతి భవన్ ప్రారంభోత్సవ వేడుకలను బ్రహ్మకుమారీలు వైభవంగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వైఎస్ ప్రమీలమ్మ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వారి ఉద్ఘటన వేడుకల్లో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమానికి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం బ్రహ్మకుమారీలు పాటు పడుతున్నారన్నారు. ఆత్మజ్ఞానం దైవిక గుణాల పెంపుదల ద్వారా వ్యక్తిగత పరివర్తనను బోధిస్తారు అన్నారు. ఓం శాంతి అనే సందేశంతో, ప్రతికూలతను తొలగించి, ఆత్మ స్పృహతో జీవించడం, నిరంతర ధ్యానం, సత్యం, ప్రేమ పవిత్రతతో కూడిన నిత్య జీవితాన్ని గడుపుతారు అన్నారు. అంతకుముందుగా బ్రహ్మకుమారీలు వారిని ఘన స్వాగతం పలికి దుశాల్వాలతో సత్కరించి పూల బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజయోగినీ జయంతి , బ్రహ్మ కుమారీలు తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వదిలివేస్తే జరిమానాలు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మునిసిపాలిటిలోని కొందరు భవన నిర్మాణ యజమానులు,ట్రాక్టర్ యజమానులు తమ భవన నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై, లోతట్టు ప్రాంతాలలో, కాలువలలో, రింగురోడ్డు చుట్టూ విచ్చలవిడిగా ఎక్కడ పడితే అక్కడ వదిలి వెళ్తున్నారని అలా వదిలి వెళితే భారీ జరిమానాలు తప్పవని ఇన్చార్జ్ మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ హెచ్చరించారు. భవన నిర్మాణ యజమా నులు వ్యర్థాలను అలా వదలడం వలన పులివెం దుల పట్టణ సుందరీకరణ దెబ్బతినడమే కాక, ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందన్నారు . ఈ సమస్యకు పరిష్కారం దిశగా, పాత గవర్నమెంట్ హాస్పిటల్ వెనకాల గల ఓల్డ్ డంపింగ్ యార్డ్ అలాగే కదిరి రోడ్డులోని మునిసిపల్ కంటెస్ట్ యార్డ్ వద్ద మాత్రమే భవన నిర్మాణ యజమానులు తమ భవన నిర్మాణ వ్యర్థాలను డంపింగ్ చేయవలెనని ఆయన తెలియజేశారు. ఎవరైనా భవన యజమా నులు భవన నిర్మాణ వ్యర్థాలను పురపాలక వాహనము ద్వారా తొలగించదలచిన వారు, మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ నెం. 9160435158 కు కాల్ చేసి తగు రుసుము చెల్లించి ఈ సౌకర్యాన్ని వినియోగించు కోవచ్చన్నారు . అంతేగాక ప్రజలు,ట్రాక్టర్ యజమా నులు పై నిర్దేశించిన ప్రదేశాలలో కాకుండా ఎక్కడపడితే అక్కడ భవన నిర్మాణ వ్యర్థాలను డంపింగ్ చేసిన చో మునిసిపాలిటీ సిబ్బంది సదరు వాహన యజమానికి మొదటి తప్పుగా భావించి రూ.5000 అపరాధ రుసుము విధించబడుతుం దన్నారు. మరల రెండవసారి కూడా అలాగే అన ధికార డంపింగ్ చేసిన యెడల సదరు వాహనాన్ని సీజ్ చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. కావున పురప్రజలందరూ మన పురపాలక సంఘమును స్వచ్ఛ పులివెందుల గా తీర్చిదిద్దేందుకు సహకరించాలని ఆయన ప్రజలను కోరారు.

## జాతీయ లోక్ అదాలత్ లో 8403 కేసులు పరిష్కారం




ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని మెజిస్ట్రేట్ కోర్టులో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అలాధత్ లో జూనియర్ సివిల్ జడ్జి చంద్ర శేఖర్ రెడ్డి రాజీమార్గం ద్వారా 8403 కేసులు పరిష్కరించారు ఈ సందర్భంగా పులివెందుల కోర్టు పరిధిలోని పరిధిలోని వివిధ మండలాలకు చెందిన చెక్ బౌన్స్, సివిల్, క్రిమినల్ తదితర సంబంధించిన 8403 కేసులను పరిష్కరించినారు . పూర్తిస్థాయి లో విచారించి ఇరు పార్టీల ద్వారా కక్ష దారులతో మాట్లాడి రాజీ మార్గం ద్వారా 8403 కేసులు పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాజీ మార్గమే రాజమార్గమని జాతీయ ద్వారా కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. 8403 కేసులు గాను మొత్తం 96 లక్షల నలభై ఎనిమిది వేల 450 రూపాయలు కేసుల ద్వారా పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అరుణ,న్యాయవాదులు, బ్యాంకు సిబ్బంది లోక్ అదాలత్ మెంబర్స్ రామ్మోహన్,శివరాజ్ కోర్టు సిబ్బంది సుభాష్ రెడ్డి,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి గ్యాస్ అందిస్తాం

**-ఇబ్బంది పడకుండా ప్రతి ఇంటికి గ్యాస్ సకాలంలో అందేలా చూస్తాం**

**-పులివెందుల డిఎస్పి, ఎన్ఫోర్స్మెంట్ డిటి**



ప్రజాభూమి,పులివెందుల

ఎవరు ఇబ్బంది పడకుండా ప్రతి ఒక్కరికి గ్యాస్ అందేలా చూస్తామని, డి.ఎస్.పి మురళి నాయక్, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ సుధీర్ లు అన్నారు. శనివారం పట్టణంలోని హరిప్రియ గ్యాస్ ఏజెన్సీ వద్ద గ్యాస్ కోసం వినియోగదారులు బారులు తీరి గ్యాస్ కోసం ఎగబడుతుండడంతో విషయం తెలుసుకున్న డీఎస్పీ మురళి నాయక్, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ సుధీర్ లు అక్కడికి చేరుకొని ఓటిపి వచ్చిన వినియోగదా రులకు గ్యాస్ బండలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరూ నిరుత్సాహపడవద్దని ప్రతి ఒక్కరికి గ్యాస్ అందుతుందని వారన్నారు. వంటగ్యాస్ బుక్ చేసుకుని ఓటిపి వచ్చిన వారి ఇంటి వద్దకు కూడా వంట గ్యాస్ పంపించేందుకు ఏర్పాట్లు కూడా గ్యాస్ ఏజెన్సీ వారితో మాట్లాడడం జరుగుతుందన్నారు. వంటగ్యాస్ కొంచెం కొరత ఉండడంతో ఆలస్య మవుతుందని వారన్నారు. రెండు మూడు రోజులలో గ్యాస్ బుక్ చేసిన ప్రతి ఒక్కరికి గ్యాస్ అందేలా చూస్తామన్నారు. ఈ విధంగా గ్యాస్ కోసం ఎగబడితే ఎవరికి అందకుండా పోతుందన్నారు. ఓటిపి వచ్చిన తారీకును బట్టి ప్రతి ఒక్కరికి గ్యాస్ ను అందజేస్తామన్నారు. ఎవరు ఆందోళన చెందవద్దని వినియోగదారులకు వారు సూచించారు.

# ప్రజాభూమి

**తిరుపతి,చిత్తూరు** 8

ఆదివారం 15 మార్చి 2025


## భక్తిశ్రద్ధలతో పరసాల వీధి రేణుకా పరమేశ్వరి అమ్మవారి వార్షికోత్సవం: పాల్గొన్న తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి.





తిరుపతి నగరంలోని చారిత్రాత్మక పరసాల వీధిలో కొలువై ఉన్న శ్రీ రేణుకా పరమేశ్వరి అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం రాత్రి అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి . ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఛైర్మన్ కి ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయ కమిటీ సభ్యులు తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి .కి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసి, శేషవస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## ప్రపంచ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ డే వేడుకల్లో పాల్గొన్న తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి .

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.






తిరుపతి నగరంలోని ఎంజీఎం గార్డెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రపంచ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ డే వేడుకల్లో తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి . ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కరోనా కష్టకాలంలో అందరూ ఇళ్లకే పరిమితమైన వేళ, ప్రాణాలకు తెగించి ల్యాబ్ టెక్నీషియన్లు ముందుండి ప్రజలకు, రోగులకు పరీక్షలు చేశారని ఆయన కొనియాడారు. ల్యాబ్ టెక్నీషియన్లకు ఏ సమస్య వచ్చినా, ఎల్లప్పుడూ తాను తోడుగా ఉంటానని దివాకర్ రెడ్డి . హామీ ఇచ్చారు. మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లు దివాకర్ రెడ్డి .ని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ సభ్యులు, వైద్య సిబ్బంది మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుచానూరులో ఘనంగా అన్నదాన కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి తిరుచానూరు.





జనసేన పార్టీ తిరుపతి గ్రామీణ అధ్యక్షులు వెంకట్ రాయల్ నాయకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించగా, సుమారు 300 మంది భవన నిర్మాణ కార్మికులకు అన్నదానం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్ రాయల్ మాట్లాడుతూ, సమాజంలో కష్టపడి పనిచేసే కార్మికులకు సేవ చేయడం జనసేన పార్టీ సిద్ధాంతాలలో ఒక ముఖ్యమైన అంశమని తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జనసేన పార్టీ స్థాపకులు పవన్ కళ్యాణ్ . ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తపసీ మురళి రెడ్డి, బండ్ల లక్ష్మి పతి ,చంద్రమౌళి ,ప్రతాప్ రెడ్డి, యుగంధర్, సమార రెడ్డి, చిన్ని , జగన్, సాయి మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు....

## కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ ఆధ్వర్యంలో గ్యాస్ సంక్షోభంపై నిరసన

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



గ్యాస్ సంక్షోభాన్ని నివారించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఈ సందర్భంగా చింతా మోహన్ తిరుపతి ఏడి బిల్డింగ్ వద్ద మాట్లాడుతూ కొందరు వ్యక్తులు బలహీనతలు వల్ల గ్యాస్ సంక్షోభం తలెత్తింది. కొందరు దేశాధినేతలు సెక్స్ రాకెట్ లో ఇరుక్కున్నారు. వీడియోలు ఫోటోలు బయట రాకుండా ఉండేందుకు, బాంబులు దాడి ప్రారంభించారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ అందక రాబోయే రోజుల్లో ప్రజలు మరింత తీవ్ర ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎప్పుడూ గ్యాస్ సంక్షోభం రాలేదు. ప్రజలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపుతోంది. రాబోయే రోజుల్లో ఆకలి చావులు తప్పదు. దేశంలో నెలకొన్న గ్యాస్ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి. గ్యాస్ సిలిండర్లు నెత్తిన పెట్టుకుని, టిటిడి పరిపాలన భవనం వద్ద కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు వినూత్న నిరసన. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవి, రావణ్, శాంతి యాదవ్, తేజోవతి, ముని శోభ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రలేఖన పోటీలో స్వర్ణ పతకం సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని యశస్వి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి నగరంలోని సత్యనారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న మైలాపూర్ యశస్వి చిత్రలేఖన పోటీలో ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం మరియు ప్రశంసా పత్రం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి చేతుల మీదుగా యశస్వి స్వర్ణ పతకం మరియు ప్రశంసా పత్రాన్ని స్వీకరించింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని పాఠశాల డ్రాయింగ్ మాస్టారు శ్రీనివాసులు, ఇతర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు మరియు యశస్వి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని ప్రతిభకు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థిని యశస్వి మాట్లాడుతూ, చిత్రలేఖన పోటీలలో పాల్గొని మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని తన లక్ష్యమని తెలిపింది. ప్రభుత్వ పాఠశాల విద్యార్థిగా తన పాఠశాల కీర్తిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొంది.

### ఏబీఎన్,ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో అక్షరం అండగా.....

## పరిష్కారమే అజెండాగా సమస్యల పరిష్కార సదస్సు.

**సమస్యల పరిష్కార సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ , ఎమ్మెల్యే పులివర్తి నాని**







ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి.

జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే .కి ఘన స్వాగతం పలికిన జిల్లా జెడ్పి సీఈవో, ఆర్డీవో, ఎమ్మార్వో, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు. అనంతరం గ్రామంలోని సమస్యలను డ్రైనేజ్, సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్స్, కమిటీ హాల్, వాటర్ ట్యాంక్, విజువల్ షెడ్, పింఛన్లు, కిడ్నీ వ్యాధులు, ఇంటి పట్టాలు,దోమల బెడద. స్మశాన వాటిక ఇతర సమస్యలు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే . దృష్టికి తీసుకెళ్లిన గ్రామస్థులు. రాయలపురం పాఠశాలలో వసతులు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు..... సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ను కోరిన తల్లితండ్రులు. రాయలపురం పంచాయతీలో వెటర్నరీ కేర్ ను ఏర్పాటు చేయాలని కోరిన స్థానిక లీడర్లు. మహిళలకు ఉపాధి అవకాశాలతో పాటు చిన్న పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరిన గ్రామస్థులు. మహల్ లో ప్రైవేట్ వాహనాలు అనుమతి ఇస్తే టూరిజం తో పాటు వ్యాపారాలు అభివృద్ధి చెందుతుంది అని జిల్లా కలెక్టర్ కోరిన ఎమ్మెల్యే .స్వర్ణ నారావారిపల్లి ఎలా అభివృద్ధి చెందిందో అదే విధంగా...... స్వర్ణ చంద్రగిరి మండలంను అభివృద్ధి చెందేవిధంగా ప్రాణాలికలను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందిఅని ప్రజలకు వివరించిన జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యే . స్వర్ణ చంద్రగిరి మండలంలో భాగంగా నాగులమ్మ మలుపు నుండి శ్రీనివాసమంగాపురం వరకు, చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద నుండి తొండవాడ ఫ్లై ఓవర్ వరకు రోడ్డు వెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే .రాయలపురంలోని సమస్యలు ప్రత ఒక్కటి సమస్యను పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు చేపడతారు అని ప్రజలకు తెలిపిన జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యే .ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ , ఎమ్మెల్యే పులివర్తి నాని . ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

## 7 కోట్లతో నిర్మించిన ఆసుపత్రి భవనం... 10 సంవత్సరాలైనా వినియోగంలోకి రాని పరిస్థితి!

- సత్యవేడు ప్రభుత్వ ఆసుపత్రిపై పెరుగుతున్న విమర్శలు.
- అయ్యా ప్రజా ప్రతినిధులు... ఒక్కసారి ఈ ప్రభుత్వ ఆసుపత్రి వైపు చూడండి...



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితి ప్రస్తుతం పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. సుమారు 7 కోట్ల 35 లక్షలరూపాయల వ్యయంతో నిర్మించిన నూతన ఆసుపత్రి భవనం దాదాపు పది సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ పూర్తిగా వినియోగంలోకి రాకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నూతన భవనాన్ని నిర్మించింది. కొత్త బెడ్లు, వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నప్పటికీ ఆసుపత్రి సేవలు ఇప్పటికీ పాత భవనంలోనే కొనసాగుతుండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. దీని కారణంగా కొత్తగా ఏర్పాటు చేసిన పరికరాలు, సదుపాయాలు ఉపయోగం లేక క్రమంగా పాడైపోతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇక పరిశ్రమల కేంద్రం అయిన శ్రీ సిటీ సంస్థ 28 లక్షల రూపాయల విలువైన అంబులెన్స్ వాహనాన్ని ఆసుపత్రికి అందించింది. అయితే సరైన నిర్వహణ లేకపోవడంతో ఆ అంబులెన్స్ కూడా సమర్థవంతంగా వినియోగంలో లేకపోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా సత్యవేడు ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని గతంలో ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు అంటున్నారు. ఆసుపత్రిలో 9 మంది డాక్టర్లు ఉన్నప్పటికీ ఓపీ సంఖ్య పెరగకపోవడం కూడా అనేక అనుమానాలకు తావిస్తోంది. మరోవైపు ఒక ఐ డాక్టర్ ఉన్నప్పటికీ ఆయన సేవలు ప్రజలకు అందకపోవడం వల్ల "డాక్టర్ ఉన్నా లేనట్టే" అనే పరిస్థితి నెలకొంది అని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇక సత్యవేడు ప్రాంతంలో కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ డయాలసిస్ సెంటర్ . ఏర్పాటు చేయాలని ప్రజలు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం డయాలసిస్ కోసం రోగులు తిరుపతి లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సత్యవేడు నియోజకవర్గ ఇంచార్జ్ కూరపాటి శంకర్ రెడ్డి, ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, తిరుపతి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మరియు జిల్లా కలెక్టర్. వెంటనే స్పందించి సత్యవేడు ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తి స్థాయిలో వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడంతో పాటు కిడ్నీ డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని స్థానిక రాజకీయ విశ్లేషకులు, రిటైర్డ్ ఉద్యోగులు మరియు నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ చేతుల మీదగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

ప్రజాభూమి ప్రతినిధి: కార్వేటినగరం



చిత్తూరు జిల్లా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ డా.వి.ఎం థామస్ సహకారంతో కార్వేటినగరం మండలం గాజంకి పంచాయతీ లో లక్ష్మయ్య ఆరోగ్య పరిస్థితి నెలకొల్పడంతో దాన్ని గ్రహించిన ఎమ్మెల్యే ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయంగా 86 వేల రూపాయలు కార్వేటినగరం నగరం మండల ప్రెసిడెంట్ చెంగళరాయ మందిడి మరియు మండల ప్రధాన కార్యదర్శి వి.రాజా. గాజంకి పంచాయతీ బూత్ కన్వీనర్ నగరి లక్ష్మీపతి. పంచాయతీ ప్రధాన కార్యదర్శి ఎన్.శేఖరు కి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఎన్ లక్ష్మయ్య కుటుంబానికి అందజేయడం జరిగింది ఈ విషయమై లక్ష్మయ్య కుటుంబం సంతోషం వ్యక్తపరుస్తూ డాక్టర్ వి ఎం థామస్ ఎమ్మెల్యే అండ్ ప్రభుత్వం విప్ దానికోసం కృషినా చేసిన మండల పంచాయతీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వజ్రపహార్ ఆపరేషన్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు -- అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన పోలీసులు.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు "వజ్రపహార్" ఆపరేషన్ సందర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృత తనిఖీలు, కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు (సి ఏ ఎస్ ఓ), నాకాబందీ మరియు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అనుమానితులు, రౌడీషీటర్లు, గంజాయి రవాణా, సైబర్ నేరాలు మరియు ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని పద్మనగర్ ప్రాంతంలో రెనిగుంట సబ్ డివిజన్ ఎస్‌డిపిఓ నాయకత్వంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులతో పోలీసులు సమావేశమై గంజాయి వ్యతిరేక ప్రచారం, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు మరియు శక్తి యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. సూళ్లూరుపేట సిఐ ఆధ్వర్యంలో తడ, డి.వి. సత్రం, ఓజిలి మరియు సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ల ఎస్‌ఐలు మరియు సిబ్బంది మన్నారపోలూరు గ్రామంలో సి ఏ ఎస్ ఓ నిర్వహించారు.

## పాపానాయుడుపేటలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి పాపానాయుడుపేట.



: జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పేడు మండలం, పాపానాయుడుపేటలో వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి. ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ కుమార్ రామిశెట్టి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ . ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథులు ఉ పాల్గొన్న వారు: కిరణ్ కుమార్ రామిశెట్టి (జనసేన పార్టీ ఏర్పేడు మండల అధ్యక్షులు) జనసేన పార్టీ మండల నాయకులు వీరమహిళలు. పవన్ కళ్యాణ్ అభిమానులు మరియు జనసైనికులు ఈ వేడుకలో భారీ సంఖ్యలో పాల్గొన్న అభిమానులు "జై జనసేన" అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.

## ఏపీలో దివ్యాంగుల కోసం ప్రతిష్టాత్మక 'ఇంద్రధనస్సు' కార్యక్రమం...

**ఉగాది కానుకగా ఉచిత బస్సు ప్రయాణం , ఉపకరణాల పంపిణీ!**

ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి.





ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల (డబుల్ ఇంజిన్ సర్కార్) సహకారంతో 'ఇంద్రధనస్సు' అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ . ఆదేశాల మేరకు, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వెంకటగిరి లో విజయవంతంగా కొనసాగుతోంది. ఈ 'ఇంద్రధనస్సు' కార్యక్రమంలో భాగంగా మొత్తం 7 పథకాలను రూపొందించారు. ఇందులో మొదటిది మరియు ముఖ్యమైనది దివ్యాంగులకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం, దీనిని ప్రభుత్వం దివ్యాంగులకు అందిస్తున్న ఉగాది కానుకగా ప్రకటించారు. మిగిలిన 6 కార్యక్రమాలలో భాగంగా, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి దివ్యాంగుల వైకల్య శాతాన్ని (డిసిబిలిటీప్రజెంట్ ఏజ్) అంచనా వేస్తారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ వారు ఎవరినైనా సంప్రదించాల్సిన అవసరం లేకుండానే, నేరుగా అవసరమైన పరికరాలను అందజేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ .మరియు బిజెపి కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారు. వెంకటగిరిలో ఏర్పాటు చేసిన సహాయక కేంద్రాలకు (హెల్ప్ డెస్క్) విశేష స్పందన లభిస్తోంది. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ . ఆదేశాలతో వెంకటగిరి, బాలాయపల్లి, డక్కిలి తదితర మండలాలకు చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు స్వయంగా పర్యవేక్షిస్తూ దివ్యాంగులకు అండగా నిలుస్తున్నారు. అర్హులైన దివ్యాంగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ప్రకృతి వ్యవసాయ రంగంలో సేవలకు గాను దామా అయ్యప్ప నాయుడుకు డాక్టరేట్ ప్రధానం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

ప్రకృతి వ్యవసాయ రంగంలో చేసిన సేవలకు గాను తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామానికి చెందిన దామా అయ్యప్ప నాయుడుకు డాక్టరేట్ పురస్కారం లభించింది. నీతి అయోగ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అండర్‌టేకింగ్ అయిన భారత్ వర్చువల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గుర్తించి ఈ డాక్టరేట్ పురస్కారాలను అందజేస్తున్నారు. ఈ క్రమంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు అవగాహన కల్పించడం, సేంద్రీయ విధానాలను విస్తరించేందుకు చేసిన కృషిని గుర్తించి దామా అయ్యప్ప నాయుడుకు ఈ డాక్టరేట్ ప్రదానం చేశారు. బెంగళూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ డాక్టరేట్ పురస్కారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అయ్యప్ప నాయుడు మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభదాయకంగా ఉండటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రైతులు రసాయనాల వినియోగాన్ని తగ్గించి సహజ పద్ధతుల ద్వారా సాగు చేయాలని సూచించారు. దామా అయ్యప్ప నాయుడుకు డాక్టరేట్ లభించడంతో స్థానిక ప్రజలు, స్నేహితులు మరియు రైతులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఆయన భవిష్యత్తులో కూడా ప్రకృతి వ్యవసాయం అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.



# రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (కంటి చూపు)వ్యాధులఅవగాహన సదస్సు.

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సిబ్బందికి మరియు పెనుబాల నర్సింగ్ కళాశాల విద్యార్థులకు మార్చి8వ తేదీ నుండి14వ తేదీ వరకు జరుగుతున్న గ్లాకోమా అనే కంటి వ్యాధి వారోత్సవాలలో భాగంగా గ్లకోమా వ్యాధి పై తిరుపతి నుండి విచ్చేసిన ఆఫ్థాల్మిక్ ఆఫీసర్ శ్రీ నారాయణ స్వామి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ వ్యాధి గురించి హెల్త్ సూపర్వైజర్ కామరాజు మాట్లాడుతూ గ్లకోమా లేదా "నీటి కాసులు" అనే ఈ వ్యాధి కంటి లోని ఆప్టిక్ నరం దెబ్బతినడం వల్ల కలిగే తీవ్రమైన వ్యాధిఅని,ఇది చూపును క్రమంగా తగ్గించి శాశ్వత అంధత్వానికి దారితీస్తుందని,గుర్తించడం కొంత కష్టం అని, అందుకే ఈ వ్యాధిని తరచుగా "చూపు దొంగ" అని పిలుస్తారని,ఎందుకంటే ఇది ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు లేకుండానే దృష్టిని దెబ్బతీస్తుందని తెలిపారు. ఈ వ్యాధికి కారణం కంటిలో నీటి పీడనం పెరగడం లేక ఆప్టిక్ నరానికి రక్త ప్రసరణ తగ్గడం ప్రధాన కారణాలని తెలిపారు.తీవ్రమైన కంటి నొప్పి,చూపు మందగించడం,కాంతి చుట్టూ రంగుల వలయాలు, తరచుగా కళ్ళద్దాల పవర్ నంబర్ మారడం. దెబ్బతిన్న చూపును తిరిగి తీసుకురావడం అసాధ్యమని,కంటిచుక్కల మందులు,లేజర్ చికిత్స, లేదా సర్జరీ ద్వారా మిగిలిన చూపు కాపాడుకోవచ్చని తెలిపారు.40 ఏళ్లు పైబడిన వారు ప్రతి ఏటా కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా ముందుగానే గుర్తించి జాగ్రత్త పడవచ్చునని పేర్కొన్నారు. గ్లకోమాతో అకస్మాత్తుగా పీడనం పెరిగి కంటి నొప్పి, వాంతులు,చూపు మసక బారడం వంటి లక్షణాలు కనిపిస్తాయని,ప్రారంభంలో గుర్తించడం,సకాలంలో చికిత్స అందించడం మాత్రమే అంధత్వాన్ని నిరోధించగలవని ఆఫ్థాల్మిక్ ఆఫీసర్ నారాయణ స్వామి తెలిపారు.పెనుబాల నర్సింగ్ విద్యార్థులు, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది కలిసి గ్లకోమా వ్యాధి పై ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి జుబేర్ అహ్మద్,ఆూమీ శ్రీ మునిసుబ్బరామిరెడ్డి,ఆఫ్థాల్మిక్ ఆఫీసర్ నారాయణ స్వామి,ఆసుపత్రి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# "మా మొర వినేవాడు లేడా? -- ఏడుకొండలవాడా నువ్వైనా ఆలోచించు"

## స్విమ్స్ కార్మికుల చెవిలో పువ్వు పంగనామాలతో వినూత్న నిరసన

ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి





తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన పోరాటం నేటికి 16వ రోజుకు చేరుకుంది. శనివారం ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు గంటసేపు కార్మికులు వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. యాజమాన్యం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం, సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు చెవిలో పువ్వులు, పంగనామాలు పెట్టుకొని "ఏడుకొండలవాడా వెంకటరమణా మా మొరను నువ్వైనా ఆలకించు", "మా జీతాలు పెంచు", "శానిటేషన్ పేరు రద్దు చేయించు", "ఏళ్ల తరబడి నానుతున్న మా సమస్యలకు దారి చూపు", "యాజమాన్యం కళ్లుతెరిపించు" అంటూ వినూత్నంగా తమ ఆవేదనను వ్యక్తం చేశారు. యాజమాన్యం స్పందించకపోవడంతో కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి అయినా యాజమాన్యం కళ్ళు తెరుచుకునేలా ఆ సమస్య పరిష్కారం చూపేలా చూడాలని కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రహ్మణ్యం, అధ్యక్షులు జయచంద్ర, ఉపాధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. వేణుగోపాల్, సిఐటియు నగర అధ్యక్షులు పి . బుజ్జి మాట్లాడుతూ స్విమ్స్ యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు తీవ్రమైన అభ్యంతరంగా ఉందని విమర్శించారు. చర్చలు పేరుతో పదేపదే పిలిచి కాలయాపన చేయడం, మరింత సమయం కావాలని కోరడం సమస్య పరిష్కారానికి మార్గం కాదని ప్రశ్నించారు. టీటీడీ ఈఓ బాధ్యతలు స్వీకరించి వారం రోజులు దాటుతున్నా కార్మికుల సమస్యలపై స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని నేతలు అన్నారు. వెంటనే స్విమ్స్ యాజమాన్యం సమస్యలను టీటీడీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రికి వచ్చే అనేక మంది రోగుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటివరకు శాంతియుతంగా పోరాటం కొనసాగిస్తున్నామని, పనులు ఆపేసి సమ్మె మార్గంలోకి వెళ్లే పరిస్థితికి తీసుకురావద్దని యాజమాన్యానికి హెచ్చరించారు. రోజుకు ఒక వినూత్న కార్యక్రమం చేపడుతూ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని, సిఐటియు అనుబంధ సంఘాలన్నీ ఈ పోరాటానికి మద్దతు తెలుపుతున్నాయని తెలిపారు. ఈ రోజు ఆటో యూనియన్ నగర కమిటీ నగర కార్యదర్శి జి వాసు హేమాద్రి రవి స్విమ్స్ కార్మికుల పోరాటానికి సంఘీభావం ప్రకటించారని, రాబోయే రోజుల్లో మరిన్ని సంఘాలు మద్దతు తెలుపుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి. రవి, అధ్యక్షులు ఎం. సూరి, కోశాధికారి మారి, నాయకులు గోపి, వెంకటేష్, మునేంద్ర, మునికృష్ణ, రాజా, కోటయ్య, నాగభూషణమ్మ, ముని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న మండల విద్యాశాఖ అధికారులు

### పదో తరగతి పరీక్షలకు పూర్తి ఏర్పాటు

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



మండల పరిధిలోనీ మూడు ఎస్ ఎస్ సి పరీక్ష కేంద్రాలు అయినటువంటి అంజూరు73 బాలురు, 45బాలికలు, కేవీబీ పురం 81బాలురు, 90 బాలికలు, ఏపీ మోడల్ స్కూల్ 96 బాలురు, 96బాలికలు లలో మొత్తం 250 బాలురు,234 బాలికలు కలిపి 484 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు.విద్యార్థులకు ఫర్నిచర్,నీటివసతి,వైద్య సదుపాయం,నిరంతరాయ విద్యుత్ సదుపాయాలు కల్పించడమైనది అని మండల విద్యాశాఖ అధికారులు టి లక్ష్మీపతి, ఆర్ రవికుమార్ వెల్లడించడం జరిగింది. మండలంలోని పరీక్షల సంబంధించినటువంటి మూడు పరీక్షా కేంద్రాలను స్వయంగా వెళ్లి పరిశీలించడం జరిగింది. పదవ తరగతి 2026 పరీక్షల నేపథ్యంలో ప్రభుత్వం 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా విద్యార్థులకు శిక్షణను ఇవ్వడం జరిగింది చెప్పడం జరిగింది.పరీక్ష రోజుల్లో పరీక్షా కేంద్రానికి చుట్టుపక్కల 100 మీటర్ ల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ఎవరైనా పరీక్షల సమయంలో అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని మండల విద్యాశాఖ అధికారులు వెల్లడించడం జరిగింది. పరీక్షల నేపథ్యంలో ప్రతి సెంటర్ నందు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన ఏర్పాటుతో ఉందని ఎవరైనా పరీక్షల సమయంలో సమస్యాత్మకంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని మండల సబ్ ఇన్స్పెక్టర్ ఓబయ్య తెలపడం జరిగింది. ఎస్ ఎస్ సి పరీక్ష హాల్లటికెట్స్ చూపించి విద్యార్థులు ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా సౌకర్యం పొందవచ్చు అని మండల విద్యాశాఖ అధికారులు చెప్పడం జరిగింది.

## సత్యవేడు టవర్ క్లాక్ వద్ద జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా

ప్రజాభూమి ప్రతినిధి (సత్యవేడు) కేవీబీపురం



సత్యవేడు పట్టణంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నాయకులు, జనసైనికులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని టవర్ క్లాక్ ఆవరణలో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు బాలమురళి మరియు రూపేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపన లక్ష్యం ప్రజల సమస్యలను ప్రశ్నించడం, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవడం అని తెలిపారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రజల హక్కుల కోసం పోరాడుతూ పార్టీని అంచెలంచెలుగా బలోపేతం చేశారని కొనియాడారు. ప్రస్తుతం డిప్యూటీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన పవన్ కళ్యాణ్ ఆ పదవికి మరింత గౌరవం తీసుకువస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ఆయన తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని అన్నారు. అలాగే పార్టీ బలోపేతం కోసం సభ్యత్వ నమోదు కార్యక్రమం సత్యవేడు నియోజకవర్గంలో ఉత్సాహంగా కొనసాగుతోందని, ఈ నెల 17వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు బాలమురళి రాయల్, మండల పార్టీ అధ్యక్షుడు రూపేష్ రాయల్ , వైస్ ప్రెసిడెంట్ హేమంత్ , పట్టణ అధ్యక్షుడు దుర్గం మనీ రాయల్, జనరల్ సెక్రటరీలు జ్యోతి, దినేష్, అనిల్, ముని, కుమార్, ప్రసన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీలు పవన్ కుమార్, రాజేష్, హరీష్, పి.ఆర్ బాలాజీ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన ఆవిర్భావా వేడుకులు:ఉయ్యాలా ప్రవీణ్

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్





జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయుడుపేటలోని సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. జనసేన పార్టీ వ్యవస్థాపకులు, మన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కొరకు జనసేన పార్టీని స్థాపించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికుల సమక్షంలో పార్టీ జండాని ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలని ప్రారంభించి న్న సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జి – నాయుడుపేట చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్. జనసేన శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న అనంతరం పార్టీ నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి పార్టీలో తమ తమ అనుభవాల గురించి జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు చర్చించుకున్నారు. పార్టీ స్థాపించిన రోజు నుండి నేటి వరకు పవన్ కళ్యాణ్ వెంట నడుస్తూ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేసిన పవనన్న సైనికులందరికి ఉయ్యాల ప్రవీణ్ కృతజ్ఞతలు తెలియజేసారు. నన్ను నమ్మి నియోజకవర్గం బాధ్యతలు అప్పజెప్పి, నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన పవన్ కళ్యాణ్ నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా కర్తవ్యం అని, ఆయన తీసుకున్న ఏ నిర్ణయమైన మనం అందరం పాటించాలని జనసేన శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎన్నో అవమానాలు, కష్టాలు, ఓటమిని ఎదుర్కొని పవన్ కళ్యాణ్ పార్టీని నిలబెట్టి ఈరోజు కూటమిలో మనల్ని అధికారంలో భాగస్వాములు చేసారు, పార్టీ విలువలకి ఎవరు భంగం కలిగించకూడదని ఉయ్యాల ప్రవీణ్ జనసైనికులని కోరారు. సమావేశం అనంతరం జనసేన పార్టీ సీనియర్ నాయకులు అట్ల కృష్ణ రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన శ్రేణులు అందరు కలిసి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు, రోహిణి,సల్మా,రేణుక, హేమ,జనసేన నాయకులు అట్లా కృష్ణారావు, గిండి సతీష్,మల్లం విజయ్, కామిరెడ్డి కేశవరెడ్డి, సుబ్బరాజు, నారే భాస్కర్, బొల్లకాయల కిరణ్, బొచ్చు బాలు శెట్టి, శేఖర్, శశిధర్,సుమతిరావు, తాళ్ళ రెడ్డి శ్రీనివాస్, శోభన్ బాబు, బాను ప్రకాష్, తీపలపూడి రమణ, కుంపటి శ్రీను, వల్లూరి కిరణ్, పవన్ కళ్యాణ్, ఓబ్బు చంద్రశేఖర్, మున్నా, కోటి, కస్తూరయ్యా, జ్యోతిష్, మహేంద్ర,సోమశేఖర్,మహేష్, వినోద్,మణి, శ్రీనాథ్, జ్ఞానేష్, లీలాకృష్ణ, కిరణ్, మనోజ్ తదితర జనసేన నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

# స్వర్ణముఖి నదిలో అక్రమ ఇసుక దందాపై మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆగ్రహం

ప్రజాభూమి ప్రతినిధి పెళ్లకూరు







తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఇసుక అక్రమ దందా విపరీతంగా జరుగుతోందని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తీవ్రంగా విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యేతో పాటు టీడీపీ ఇన్‌చార్జ్, కూటమి నాయకులు కలిసి స్వర్ణముఖి నదిలో అక్రమంగా ఇసుక తరలిస్తూ కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం కలవకూరు గ్రామంలోని స్వర్ణముఖి నదిలో డీషిల్టింగ్ పేరుతో భారీ యంత్రాలు ఉపయోగించి టిప్పర్ల ద్వారా ఇష్టారాజ్యంగా ఇసుక తరలింపు జరుగుతోందని తెలిపారు. దీనిపై వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి , పెళ్లకూరు మండల జెడ్పీటీసీ ప్రిస్కిల్లా , ఎంపీపీ శేఖర్‌రెడ్డి , నాయకులు మరియు రైతులతో కలిసి నది వద్దకు వెళ్లి అక్రమంగా ఇసుక లోడింగ్ చేస్తున్న యంత్రాలను అడ్డుకుని నిలిపివేశారు. నదిలో భారీగా తవ్వకాలు జరిపి స్వర్ణముఖిని పెద్ద పెద్ద అగాదాలుగా మార్చివేసిన పరిస్థితిని చూసి మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నదుల్లో భారీ యంత్రాలు పెట్టి ఇసుకను తరలించడం దుర్మార్గమని మండిపడ్డారు. డీషిల్టింగ్ పేరుతో అక్రమంగా అనుమతులు పొందారని, కానీ నిబంధనల ప్రకారం సంబంధిత శాఖ జిల్లా అధికారులు పరిశీలించి కొలతలు వేసిన తర్వాత మాత్రమే పాయింట్లు ఏర్పాటు చేయాలని ఉన్నప్పటికీ వాటిని పూర్తిగా ఉల్లంఘించారని ఆరోపించారు. సుమారు 20 నుంచి 30 అడుగుల వరకు తవ్వకాలు చేసి స్వర్ణముఖి నదిని నామరూపాలు లేకుండా చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఇసుక తరలింపుల్లో తమకు సంబంధం లేదని చెబుతున్న ఎమ్మెల్యే, సూళ్లూరుపేట టీడీపీ ఇన్‌చార్జ్‌లు సంబంధిత జిల్లా అధికారులను స్వర్ణముఖి నది వద్దకు తీసుకువచ్చి జరుగుతున్న అక్రమాలను అడ్డుకోవాలని సంజీవయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు స్వర్ణముఖి నదిలో జరుగుతున్న అక్రమ తవ్వకాలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే సంజీవయ్య, సత్యనారాయణరెడ్డి తదితర నాయకులు ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి అక్రమ తవ్వకాలను అడ్డుకుంటూ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.సుమారు 50 నుంచి 60 టన్నులపైగా ఇసుకను టిప్పర్లలో తరలిస్తుండగా అడ్డుకునే ప్రయత్నం చేసిన వారిని పట్టించుకోకుండా జనాలపైకి దూసుకెళ్లి తరలించారని ఆరోపించారు. ఇదిలా ఉండగా అక్రమఇసుక దందాను అడ్డుకోవాల్సిన పోలీసులు,ఆందోళన చేస్తున్న వైసీపీ నాయకులను అడ్డుకోవడం గమనార్హమని అన్నారు. అంతేకాకుండా అక్రమదందాను అడ్డుకునేందుకు వెళ్లిన వైసీపీ నేతలపై కేసులుపెడతామని పోలీసులు బెదిరింపులకు దిగారని ఆరోపించారు. స్వర్ణముఖి నదిలో జరుగుతున్న ఇసుక దోపిడీని అడ్డుకునేందుకు ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని వైసీపీ నాయకులు స్పష్టం చేశారు.

## బొజ్జల సుధీర్ రెడ్డి నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి.





శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే, ఆప్తమిత్రులు బొజ్జల సుధీర్ రెడ్డి. గారు నూతనంగా నిర్మించుకున్న గృహ ప్రవేశ కార్యక్రమం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి . ప్రత్యేకంగా విచ్చేసి బొజ్జల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కూటమి ముఖ్య నాయకులు,మరియు బొజ్జల కుటుంబ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు, విచ్చేసిన అతిథులందరికీ సుధీర్ రెడ్డి . ఆత్మీయ ఆతిథ్యం ఇచ్చారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న టిడిపి రేణిగుంట నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి శనివారం నూతన గృహ ప్రవేశ ఆహ్వానం మేరకు రేణిగుంట మండలంలోని పలువురు టిడిపి నాయకులు పాల్గొని తమ ప్రియతమ నాయకుడుకిశాలువతో సత్కరించి జ్ఞాపిక లు,బహుకరించి, దేవతామూర్తులచిత్రపటాలతో శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేణిగుంట క్లస్టర్ ఇంచార్జ డి పుష్ప నాదం, సుబ్రహ్మణ్యం రెడ్డి, సింగల్ విండో చైర్మన్,భాస్కర్ రెడ్డి, అన్నాసంపల్లి వెంకట ముని రెడ్డి, నాదముని రెడ్డి,మైనారిటీ నాయకులునవాబ్, శ్రీవారిమణి, సుమన్, చిన్నారెడ్డి, మునస్వామి నాయుడు, మునికృష్ణమహిళా నాయకురాలు లీలావతి, మేరీ, గంగా, నాగార్జున, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైస్ షర్మిలా రెడ్డి చేపట్టినటువంటి ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో పాల్గొన్న తలపా దామోదరం రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళా రెడ్డి చేపట్టినటు వంటి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర రాష్ట్ర పర్యటనలో భాగంగా నేడు అమలాపురం జిల్లా, పాయకారావుపేట నియోజకవర్గం, వెధర్లపాలెం నందు పాల్గొన్న శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ వైయస్ షర్మిల రెడ్డి చేపట్టినటువంటి ఉపాధి హామీ పరిరక్షణ యాత్రకు ప్రజల నుంచి విశేషమైనటువంటి స్పందన వస్తుందని వారి పోరాట ఫలితంగానే నేటి ప్రభుత్వాలు తీసుకొచ్చినటువంటి కొత్త చట్టాలను మరో రెండు నెలలు వాయిదా పడిందని, నేడు కొనసాగుతున్నటువంటి ఉపాధి హామీ చట్టం ను కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారని, వైఎస్ షర్మిల రెడ్డి చేపడుతున్నటువంటి సభలకు అశేష జనవాహిని తండోపతండాలుగా తరలివస్తున్నారని, రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తధ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు.

## శివనాథపురంలో పోలీసులు కార్టన్ సర్చ్



ప్రజాభూమి ప్రతినిధి :తొట్టంబేడు

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని శివనాథపురం గ్రామంలో డీఎస్పీ నర్సింహ మూర్తి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పోలీసుయంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వజ్రపహర్ కార్యక్రమంలో భాగంగాశనివారం పోలీసులు కార్డన్ సర్చ్ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా రికార్డులు లేని 52 స్కూటర్లు, 4 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామస్తులతో కలిసి మాదకద్రవ్యాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు..గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వలన కలిగే అనర్థాలను గురించి వివరించారు. ట్రాఫిక్ సమస్యలు, మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎలాంటి అసాంఘిక మత్తు పదార్థాలు క్రయవిక్రయాల గురించి1972, 112 నెంబర్లకు సమాచారం తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐలు తిమ్మయ్య, ఇబ్రహీం, నాగరాజు, ప్రకాష్ ఎస్సైలు వెంకటేష్, రవి, సుబ్బారెడ్డి, జ్యోతి, బాలకృష్ణ, ఇమ్మానుయేల్, హరి ప్రసాద్, స్వాతి, రామాంజనేయులు, గోవిందు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది



ప్రజా భూమి ప్రతినిధి: పాలసముద్రం

మండలంలోని పాలసముద్రం గ్రామంలో గ్రామస్తులు సమక్షంలో జనసేన పార్టీ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏపీ రాష్ట్ర మాల వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఉ నియోజకవర్గ జనసేన ఇంచార్జి డాక్టర్ యుగంధర్ పొన్న జెండా ఆవిష్కరణ , కేక్ కటింగ్, చేయడం జరిగింది...ఈ సందర్భంగా పంచాయతీరాజ్ ఉపాధి హామీ శ్రామికులకు ఉచితంగా జనసేన ఉద్యమి సభ్యత్వాలు ( ఉచిత ప్రమాద బీమా 5 లక్షలు) చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లతీష్ కుమార్, ఉపాధ్యక్షులు జవాద్ అలీ, ఉపాధ్యక్షులు రమేష్, సీనియర్ నాయకులు, షణ్ముగం, మదన్, పురుషోత్తం నాయుడు, శేఖర్, కుట్టి, కవిన్, హుస్సేన్ అబ్బాస్, వీర మహిళలు జనసేన నాయకులు జనసైనికులు ప్రజలు పాల్గొన్నారు

## కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంత సృష్టికర్త కారల్ మార్క్స్ 143వ వర్ధంతి

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్




మార్చి 14వ తారీఖున మహనీయుడు, కమ్యూనిస్టు సిద్ధాంత సృష్టికర్త కారల్ మార్క్స్ 143వ వర్ధంతి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఐ ఏరియా కార్యదర్శి జనమల గురవయ్య ఆయన మాట్లాడుతూ, కారల్ మార్క్స్ ప్రపంచ కార్మిక వర్గానికి మార్గదర్శి అని, సమానత్వ సమాజం కోసం ఆయన చూపిన దారి నేటికీ ప్రాసంగికమని తెలిపారు. కార్మికులు, కూలీలు, పేద ప్రజల హక్కుల కోసం పోరాడే ప్రతి ఒక్కరూ మార్క్స్ సిద్ధాంతాలను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కత్తి రవి , ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు , స్వీట్ వండర్స్ నాయకులు మురళి , ఏఐఎస్ఎఫ్ నాయకులు సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, విద్యార్థి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

ఆదివారం 15 మార్చి 2025

# అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులు విడుదల

ప్రజాభూమి ప్రతినిధి, బుచ్చినాయుడుకండ్రిగ



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "అన్నదాత సుఖీభవ" సూపర్ సిక్స్ పథకం కింద మూడో విడత నిధుల జమ కార్యక్రమం శుక్రవారం బుచ్చినాయుడుకండ్రిగ మండలంలో జరిగింది. మండలంలోని కాటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సింగిల్ విండో అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే మొదటి, రెండో విడత నిధులను విడుదల చేసిన ప్రభుత్వం శుక్రవారం మూడో విడత నిధులను విడుదల చేసినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వ్యవసాయ శాఖ మంత్రి సంయుక్తంగా ఈ నిధులను విడుదల చేశారని పేర్కొన్నారు. రైతులకు ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి నిధులు జమ అవుతున్నాయని నాయకులు వివరించారు. బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో మొత్తం 4,714 మంది రైతులకు మూడో విడతగా రూ.2.74 కోట్లు జమ కాగా, మూడు విడతల్లో కలిపి రూ.8.22 కోట్లు రైతుల ఖాతాల్లోకి జమ అయినట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా 29,653 మంది రైతులకు మొత్తం రూ.17.21 కోట్లు విడుదలైనట్లు వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వారు పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కలుగుతోందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రైతులు, పార్టీ నాయకులు ఎం. సుందరయ్య, మణి, రమేష్ బాబు, మునిరాజా, రామ్మూర్తి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నూతన గృహ ప్రవేశం

**ఎంజీఎం గ్రూపు అధినేత మల్లికార్జున నాయుడు కుటుంబం శుభాకాంక్షలు.**

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి,బొజ్జల రిషిత రెడ్డి దంపతులకు ఊరందరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గృహప్రవేశ సందర్భంగా శ్రీకాళహస్తి ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్, గుడ్లూరు ఐశ్వర్య లక్ష్మి దంపతులు



మరియు వారి తండ్రిగారైన ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు, గుడ్లూరు భాగ్యలత దంపతులు కుటుంబ సమేతంగా వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంజిఎం కుటుంబ సభ్యులకు బొజ్జల బృందమ్మ కలంకారి వస్త్రములు బహూకరించి ధన్యవాదాలు తెలిపారు. ఎంజీమ్ గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు మాట్లాడుతూ దైవ నిలయమైన శ్రీకాళహస్తి అభివృద్ధికి కారుకులు అయిన మూడు తరాల బొజ్జల కుటుంబం తాత బొజ్జల గంగ సుబ్బరామిరెడ్డి, తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, ఇప్పుడు మనవడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వరుసుగా ఒకే కుటుంబం నుంచి మూడు తరాలు శ్రీకాళహస్తికి ప్రాతినిధ్యం వహించడమే కాకుండా 1966 నుంచి 2026 వరకు 60 సంవత్సరాలు ఏడు సార్లు శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా ఒకే కుటుంబం నుంచి ఎన్నికై శ్రీకాళహస్తి అభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డారని నేడు సరికొత్త సదుపాయాలతో ఊరందరు గ్రామంలో బొజ్జల కుటుంబం నూతన గృహాన్ని నిర్మించి గృహప్రవేశం చేయడం శ్రీకాళహస్తి ప్రజలకు ఎంతో బలంచేకూరిందని సంతోషాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి బొజ్జల కుటుంబ అభిమానులు, రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులు తరలివచ్చి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు దంపతులు మరియు ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ దంపతులు మరియు ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉంజల్ సేవలో కళ్యాణ వెంకన్న

ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం



మండల కేంద్రమైన నారాయణవనంలో వెలసిన ప్రముఖ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం టిటిడి ఆలయమైన శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి ఘనంగా ఉంజల సేవ నిర్వహించారు. ఉదయం6 గంటలకు సుప్రభాత సేవతో స్వామి అమ్మవార్లను మేల్కొల్పి, నిత్య పూజా కార్యక్రమాల అనంతరం10 గంటలకు స్వామి అమ్మవార్లకు పాలు పెరుగు నెయ్యి కొబ్బరి నీళ్ళ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. తర్వాత వివిధ పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై అధిరోహించి ఆలయ ప్రాంగణంలో ఊరేగించి ఉంజల సేవ వేడుకగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగరాజు, అర్చిత్ ఇన్స్పెక్టర్ భరత్, ఆలయ అర్చకులుశ్రీధర్ భట్టాచార్యులు, శ్రీనివాస భట్టాచార్యులు, ఆలయ సిబ్బంది, వాహన మోతగాళ్ళు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గం

# జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**ఘనంగా నిర్వహించిన పేట బ్రదర్స్ మిత్రబృందం**

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని పార్టీ కార్యాలయం నందు వీర మహిళలు, జన సైనికులు, ఉద్యమ సభ్యత్వదారులు, జనసేన నాయకులు జనసేన పార్టీ జెండాను ఎగరవేసి,



కేక్ కటింగ్ చేసి తదనంతరం రామచంద్రాపురం గ్రామం, శివనాదిపాలెం పంచాయతీ, పొయ్య పంచాయతీ, చిట్టత్తూరు పంచాయతీ నందు పార్టీ జెండాను ఎగరవేసి, పొయ్య గిరిజన కాలనీలో అన్న వితరణ చేసి గిరిజనుల సమక్షంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక పండుగలాగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, జన సైనికులు, ఉద్యమ సభ్యత్వదారులు తదితరులు పాల్గొన్నారు

# ఏఐ -3డి ప్రింటింగ్ పై రెండు రోజుల జాతీయ సదస్సు విజయవంతం

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో ఫార్మాస్యూటికల్ అనాలిసిస్ మరియు ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగాల ఆధ్వర్యంలో "ఏఐ, 3డి ప్రింటింగ్ మరియు నియంత్రణ సంసిద్ధతకు నాణ్యత "హామీ" అనే అంశం పై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు శనివారం నాడు విజయవంతంగా ముగిసింది. రెండో రోజున డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్కు చెందిన సతీష్ బాబు వక్తగా హాజరై భవిష్యత్ ఫార్మ సిస్టంలకు బహుముఖ విభాగం క్వాలిటీ మైండ్ సెట్ గురించి వివరించారు. అనంతరం శ్రీ ఆర్. చంద్రశేఖర్ జర్నల్ పేపర్ రచన మరియు పరిశోధన విధానాల పై ముఖ్యమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన మౌఖిక మరియు ఈ-పోస్టర్ ఉత్తమ ప్రజంటేషన్లకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సదస్సు ద్వారా ఫార్మసీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 3 డి, ప్రింటింగ్ మరియు క్వాలిటీ అష్యూరెన్స్ వంటిఆధునిక సాంకేతికత పై అవగాహన పెంపొందించడంలో ముఖ్యమైన వేదికగా నిలిచిందని సదస్సు కన్వీనర్లు శివగామి, సతీష్ కుమార్ తెలిపారు.



# బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి



## ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి రూరల్



శ్రీకాళహస్తి రూరల్ మండలం ఈశ్వరయ్య గిరిజన కాలనీలో కొద్దిరోజులుగా కొంతమంది విద్యార్థులు బడికి సక్రమంగా పోకుండా ఎలాంటి కారణాలు సమస్యలు లేకున్నా కొంతమంది విద్యార్థులు ఇంటి వద్దనే వృధాగా కాలం గడిపేస్తున్నారని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పోతురాజు ఉపాధ్యాయులతో ముని లక్ష్మి రాజారాణి శిరీష మల్లేశ్వరి ఉపాధ్యాయులతో చర్చించి విద్యార్థుల ఇండ్ల వద్దకు వెళ్లి ఇంటింటా బడికి రాని విద్యార్థులను తల్లిదండ్రుల తో కలిసి మాట్లాడి తమ పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు పంపాలని పాఠశాలల్లో యూనిఫామ్ పాఠ్యపుస్తకాలు గురించి వివరించారు విద్యార్థులకు పాఠశాలల్లో హాజరు పథకం రాకుండా పోయే అవకాశం ఉందని వారికి తెలిపారు ఎక్కువ రోజులు ఇంటి బాల కార్మికులుగా మారే అవకాశం ఉందని బాల్య వివాహాలు కూడా జరిగే ప్రమాదం ఉ పాఠశాలలో ఈశ్వరయ్య గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులను గురించి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ అధికారులు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత మధ్యాహ్న భోజనం పథకం సక్రమంగా ఉండాలని తక్కువగా ఉంటే తల్లికి వందనం వద్దనే ఉండి కాలక్షేపం చేస్తున్న విద్యార్థుల భవిష్యత్తులో ఉందని వారికి తెలిపారు వాంపల్లి పల్లం ఉన్నత బడికి సక్రమంగా రావాలని వారి తల్లిదండ్రులకు విద్య

# ప్రజల కోసంజనసేన పార్టీ. మండలాధ్యక్షుడు చిన్నతోటి నాగరాజు, ఆకుల భాగ్యలక్ష్మి

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట



రాష్ట్ర ప్రజల కోసం ఉద్భవించిన పార్టీ జనసేన పార్టీ అని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిన్న తోటి నాగరాజు స్పష్టం చేశారు. శనివారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిన్నతోటి నాగరాజు



మరియు పట్టణ అధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ జెండాను ఎగురవేసి జన సైనికులు ప్రజల మధ్య కేకును కట్ చేసి జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. జనసేన పార్టీ నాయకులు శ్రీ లక్ష్మీనరసింహ చారిటబుల్ ట్రస్ట్ లో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా చిన్నతోటి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రజల కోసం ఉద్భవించిన నాయకుడని అన్నారు. రాష్ట్రానికి ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. జనసేన పార్టీ కోసం ప్రతి కార్యకర్త సైనికుడులాగా పనిచేస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. పట్టణాధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామాల్లోనూ జనసేన పార్టీ తమ సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పట్టణ అధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మి, పట్టణ ఉప అధ్యక్షులు పార్థ సారథి, మండల నాయకులు జనరల్ సెక్రటరీ తోట ముకేష్, ఆకుల తిలక్, తండ్లం లోకేష్ ,కోబాకు పాండు,సతీష్ , వీర మహిళా అనురాధ ,రమేష్ రెడ్డి ,మునికృష్ణ ,బసవ పున్నయ్య ,వెంకీ ,వీర మహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

# మహిళలకు పౌష్టికాహారం ఎంతో అవసరం

## -సూపర్వైజర్ రేవతి

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



మహిళలకు పోష్టకాహారం ఎంతో అవసరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి అన్నారు శనివారం రామచంద్రపురం మండలం కుప్పం బాదూరు జడ్పీ హైస్కూల్ రాయల చెరువు, పాత కందులవారి పల్లి గ్రామాల్లో టాటా ట్రస్ట్ సహకారంతోవిజయ వాహిని ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పౌష్టికాహారం ఆవశ్యకత తెలియజేసే విధంగా చేయూరు కళాబృందం తన నాటకాలతో అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు బాలింతలకు గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారం మధ్యాహ్న భోజన పథకం వంటి వాటిని తెలియజేశారు బాల్య వివాహాలు వల్ల కలిగే అనర్థాల చిన్నవయసులో గర్భధారణ వల్ల జరిగే పరిణామాలు గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సృజనకుమారి కళాకారులు టీం లీడర్ జయరాం రోజా రాణి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి జిల్లా వ్యాప్తంగా మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్. కుమార్ తెలిపారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు.జిల్లాలో మొత్తం 31,334 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 29,165 మంది, సప్లిమెంటరీ విద్యార్థులు 1,178 మంది, ఓపెన్ స్కూల్ విద్యార్థులు 991 మంది ఉన్నారు. గూడూరు, పుత్తూరు, తిరుపతి, రైల్వే కోడూరు విద్యా విభాగాల్లో పరీక్షలు జరుగనున్నాయి.జిల్లాలోని 655 పాఠశాలల విద్యార్థుల పరీక్షలు రాయనుండగా 165 పరీక్షా కేంద్రాలు, 62 పరీక్షా జోన్లు ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లు, విభాగాధికారులు, ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నారు. సమస్యాత్మక కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక సిబ్బందిని నియమించారు. పరీక్షలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఫ్లయింగ్ దళాలు, సిట్టింగ్ దళాలు ఏర్పాటుచేశారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో జెరాక్స్ దుకాణాలు తాత్కాలికంగా మూసివేయనున్నారు.విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం గంట ముందే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. హాల్ టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. పరీక్షల సమయంలో సమస్యలు ఎదురైతే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియంత్రణ గదిని సంప్రదించవచ్చని చెప్పారు.విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ధైర్యంగా, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని జిల్లా విద్యాశాఖాధికారి కోరారు.

# ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులకు నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు

## నెమళ్లూరు బుజ్జి,రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



ఊరందరు గ్రామంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నిర్మించిన నూతన గృహ ప్రవేశానికి రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్లూరు బుజ్జి హాజరై ఎమ్మెల్యే దంపతులకు శ్రీకాళహస్తి పట్టణంలో ప్రముఖ పెయింటింగ్ కళాకారుడు మోర్కొండ చంద్రశేఖర్ వేసిన పెయింటింగ్ ను ఎమ్మెల్యే దంపతులకు బహూకరించి నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు పెయింటింగ్ బాగుందని అభినందనలు తెలిపారు.

# శాస్త్రోక్తంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పుష్పయాగానికి అంకురార్పణ..!

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:



శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మార్చి 15న జరుగనున్న పుష్పయాగానికి శనివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది.సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు పుణ్యాహ వచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం చేపట్టారు.మార్చి 15న ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకులు, అధికార అనధికారులు, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం.శ్రీవారి పుష్పయాగాన్ని పురస్కరించుకుని మార్చి 15న నిత్య కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, సూపరింటెండెంట్ రమేష్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు ముని శంకర్, ధనశేఖర్ పాల్గొన్నారు.

# కేవీబి పురం లో ఘనంగా 13వ జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## కేవీబీపురం జనసేన పార్టీ మండల అధ్యక్షులు వి థామస్

కేవీబీ పురం మండలంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం లో జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం మన ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్త కళల చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో మన సత్యవేడు నియోజక వర్గ ఇంచార్జ్ కొప్పుల లావణ్యకుమార్



సమక్షంలో కేవీబీపురం జనసేన పార్టీ అధ్యక్షుడు వి థామస్ నేతృత్వం లో మన మండల కేంద్రం మైన కేవీబీపురం సాయి బాబా గుడి దగ్గర ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సత్యవేడు నియోజక వర్గ ఇంచార్జ్ కొప్పుల లావణ్య కుమార్ మాట్లాడుతూ మార్చ్ 14 మన జనసేన పార్టీ ఆవిర్భవించి నేటికి 13వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నాము. మన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ సామాన్య ప్రజల పక్షాన నిలబడి సామాన్యులు సైతం రాజకీయం చేయాలని దూర దృష్టి తో అవకాశాలు కల్పించి ప్రజా సంక్షేమ పనులు చేస్తున్నారు. ఈ రోజు గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులైన రోడ్లు, కరెంటు అని పవన్ కళ్యాణ్ పనితనానికి నిదర్శనం. అలాగే మన కేవీబీపురం మండలం లో జనసేన పార్టీ అధ్యక్షుడు 'వి.థామస్' నాయకత్వం లో వచ్చే పంచాయతీ, మండల స్థాయి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో జనసేన పార్టీ సత్తా చాటాలని చెప్పారు. కేవీబీపురం జనసేన పార్టీ అధ్యక్షుడు వి. థామస్ మాట్లాడుతూ మండల పరిధిలోని అని పంచాయతీ లోని జనసేన పార్టీ నాయకులు, వీరామహిళలు, జనసైనికులు కష్టపడి పనిచేసి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్దామని తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో కేవీబీపురం జనసేన పార్టీ నాయకులు కొమ్మ సతీష్, రాజేష్, నరేష్, కిరణ్, భైరాజుల కండ్రిగ రమేష్,కిరణ్, విజయ్, పాపయ్య,సింసన్, కండ్రిగ విజయ్ కుమార్, సందీప్, హరీష్, నవీన్, భరత్, వినోద్, విన్సెంట్, సోము, అనిల్, నాగలాపురం మండల కమిటీ సభ్యులు దేవా, రాజేశ్వరన్, వెంకటేష్, ఆనంద్, భాస్కర్ కేవీబీపురం మండల కార్యకర్తలు,వీరామహిళలు హాజరై విజయవంతం చేశారు .

# అన్నదాతకు అండగా ఎన్డీయే కూటమి

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



భారత ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పం కలిసి రాష్ట్ర రైతాంగానికి మేలు చేసే విధంగా పలు కార్యక్రమాలు చేపడుతున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం... అన్నదాతలకు అండగా నిలుస్తున్నదని తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. గత ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీని అమలు చేస్తూ 'అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్' పథకంలో భాగంగా మూడో విడతగా అన్న దాతల ఖాతాలలో రూ.6000 లు జమతో రైతన్న కుటుంబాల్లో ఉగాది ఆనందం వెల్లివిరిసిందని, మూడో విడతగా రూ.6,000 జమతో సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సాయం పూర్తి చేసి కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవడం ఆనందదాయకం అని హర్షం వ్యక్తం చేస్తూ, శ్రీకాళహస్తి పట్టణ పొలిమేరలో ఉన్న పంట పొలాల్లో నిల్చుని ప్రధాని, సియం మరియు డిప్యూటీ సియం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. 'అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్' పథకం కింద 2025--26 సంవత్సరానికి రైతు సోదర సోదరీమణులకు మొత్తంగా రూ.8,985.41 కోట్లు అందుతున్నాయి.ఇందులో రాష్ట్ర వాటాగా రూ.6,560.18 కోట్లు, కేంద్ర వాటాగా రూ.2,425.23 కోట్లు అందుతున్నాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో రాష్ట్రం నుంచి ఏడాదికి కేవలం రూ.7,500 మాత్రమే రైతులకు అందేదని, ప్రస్తుత ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000లు అందిస్తోందని, అంటే గతంతో పోలిస్తే రూ.6,500 ఎక్కువ సాయం అందుతోందని తెలిపారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పలు సాగునీటి ప్రాజెక్టుల పనులు కూడా వేగవంతం అవుతున్నాయి. 2026 జూలై నాటికి వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని, అలాగే పోలవరం ప్రాజెక్టును 2027లో జాతికి అంకితం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 'చేతల ప్రభుత్వం' మాత్రమే కాకుండా, 'మంచి ప్రభుత్వంగా' కూడా ప్రజల మన్ననలు పొందుతోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డా.జి.దశరథాచారి,గాలి చలపతి నాయుడు,వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు యం.సుబ్బయ్య,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్,బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకుడు తీర్థం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సౌఖ్యానికి పరస్పర సహనం అవసరం

## -కలహాలకంటే చర్చలే పరిష్కారం -కుటుంబ కౌన్సిలింగ్ కేంద్రం ప్రారంభంలో న్యాయమూర్తి కంపల్లె శైలజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కుటుంబాల్లో శాంతి, సౌఖ్యాలు నెలకొనాలంటే పరస్పర సహనం, అవగాహన అవసరమని జిల్లా అదనపు న్యాయమూర్తి కంపల్లె శైలజ పేర్కొన్నారు. చిన్న చిన్న సంఘటనలతో గొడవలు పెంచుకుని కుటుంబాలను చెదరగొట్టకుండా చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. శనివారం హిందూపురం పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి కుటుంబ కౌన్సిలింగ్ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు.



ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె కుటుంబం ఆనందంగా కొనసాగాలంటే మహిళలు ఓపికతో ఉండడం తో పాటు పురుషులు కూడా నియంత్రణతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం చిన్న చిన్న విషయాలకే గొడవలు పెరిగి మధ్యతరగతి, దిగువ తరగతి కుటుంబాల్లో విడిపోవడానికి సిద్ధమవుతున్న ఘటనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పరస్పర ఫిర్యాదులు చేసుకోవడానికి విలువలు అద్దేచ్చి కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నామని పేర్కొంటూ, అలాంటి పరిస్థితుల్లో ఈ కుటుంబ కౌన్సిలింగ్ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కుటుంబాల్లో తలెత్తే సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకుంటే దాంపత్య జీవితం సుఖశాంతులతో కొనసాగుతుందన్నారు. మండల్ లీగల్ సర్వీసెస్ అధ్వర్యంలో అనుభవజ్ఞులైన న్యాయవాదులు సిద్ద గంగప్ప, రాజశేఖర్, సంతోషి కుమారి, కళావతిలను కౌన్సిలింగ్ కోసం నియమిస్తున్నట్లు వివరించారు. వీరు ఒక్కొక్కరు మూడు నెలల పాటు ప్రతి శనివారం నిర్వహించే కౌన్సిలింగ్ కార్యక్రమంలో అందుబాటులో ఉండి కుటుంబ సమస్యలకు పరిష్కారం చూపేందుకు సహకరిస్తారని చెప్పారు. వీరితో పాటు ఎస్ఐ, సీఐలు, డీఎస్పీ కూడా ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. చిన్న చిన్న సంఘటనలతో భార్యాభర్తల మధ్య సమన్వయ లోపం కారణంగా సమస్యలు ఎదుర్కొంటున్న వారు ఈ కౌన్సిలింగ్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కుటుంబాలు కలహాలకు దూరంగా ఉండి పరస్పర అవగాహనతో కలిసిమెలిసి సంతోషంగా జీవనం కొనసాగించాలని పిలుపునిచ్చారు.



డీఎస్పీ కె.వి. మహేష్ మాట్లాడుతూ, జిల్లా అదనపు న్యాయమూర్తి శైలజ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అధ్వర్యంలో హిందూపురం సబ్ డివిజన్ పరిధిలో రూరల్ సర్కిల్ కార్యాలయం వద్ద ప్రత్యేక గదిలో కుటుంబ కౌన్సిలింగ్ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కోర్టు కేసులు, తీర్పులు వరకు వెళ్లకుండా ముందుగానే మీడియేషన్ విధానంలో సమస్యల ను పరిష్కరించేందుకు ఈ కేంద్రం సహాయపడుతుందని చెప్పారు. న్యాయమూర్తుల మార్గదర్శకత్వంలో దంపతుల మధ్య తలెత్తే వివాదాలకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుటుంబ బంధాలను కాపాడే వారధిగా ఈ కేంద్రం పనిచేస్తుందని పేర్కొన్నారు. అనంతరం కుటుంబ కలహాలతో బాధపడుతున్న పలువురు భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చి సమస్యలను వ రిష్కరించే దిశగా మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, జనార్దన్, ప్రసన్నకుమారి, న్యాయవాదులు సిద్ధు, కళావతి, రాజశేఖర్, సంతోషి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోండి.

## -సమీక్షా సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాబోయే వేసవికాలంలో పట్టణ ప్రజలకు నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ డిఈ రమేష్ కుమార్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్రతో కలిసి మున్సిపల్ ఇంజనీర్లు, సిబ్బందితో నీటి సమస్యపై మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ వ్యాప్తంగా ప్రస్తుతం ఎన్ని బోరు బావులు అందుబాటులో ఉన్నాయి, గొల్లపల్లి నుంచి ఎంత నీటి సరఫరా అవుతోంది, అందుబాటులో ఎన్ని మోటార్లు ఉన్నాయి తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. అనంతరం ఛైర్మన్ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర మాట్లాడుతూ, రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణంలోని అన్ని వార్డులకు తగినంత తాగునీరు సరఫ రా అయ్యేలా వాటర్ మెన్, ఫిట్టర్లు అప్రమత్తంగా పనిచేయాలని తెలిపారు. ఎక్కడైనా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడితే తక్షణమే స స్పందించి సమస్యలను పరిష్కరించాలని, అత్యవసర పరిస్థితుల్లో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పట్టణంలోని నీటి పైపులలో లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టి నీటి వృథాను నివారించాలని సూచించారు .వాటర్ ట్యాంకులను నిరంతరం బ్లీచింగ్ తో శుభ్రపరిచి పరిశుభ్రతను కాపాడాలని తెలిపారు. సంపులు నిండినప్పుడు నీరు వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ సమయపాలన పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, మున్సిపల్ డిఈఈ మదన్, ఏఈ జనార్ధన్, ఫిట్టర్లు, వాటర్ మెన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ సి పురంలో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం

జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రామచంద్రపురం మండలంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పి.వి.పురం పంచాయతీలో జనసేన పార్టీ నాయకులు ఎండాకాలం దృశ్య చలివేంద్రాన్ని ప్రారంభించారు. తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం శ్రీ ప్రసన్న వెంకటేశ్వరపురం పంచాయతీలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఈశ్వర రాయల్ ఆధ్వర్యంలో తిరుపతి పచ్చికాపలం ప్రధాన రహదారి యందు వేసవికాలం దృష్ట్యా పాదచారులకు, తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే పాదయాత్రగా వెళ్లే భక్తుల కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతలకు అతీతంగా సమన్యాయం చేసేందుకే పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి చేసిన సేవలు గర్వించదగా విషయమన్నారు. త్వరలోనే మండలంలో అనేక ప్రాంతాలలో జనసేన పార్టీ అద్దంలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, కిషోర్, మురళి తదితరులు పాల్గొన్నారు.







# పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ చూపాలి

## - కరస్పాండెంట్ కొట్టె. నారాయణ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె




పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో రాసి మంచి ఫలితాలు సాధించి ఉన్నత పౌరులుగా ఎదగాలని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ కొట్టె. నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో కీలకమైన మైలురాయిగా నిలుస్తాయని అన్నారు. ఇప్పటివరకు ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను పునరావృతం చేసుకుంటూ ధైర్యంగా పరీక్షలకు హాజరుకావాలని సూచించారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా ప్రశ్నపత్రాన్ని పూర్తిగా చదివి సమయాన్ని సక్రమంగా వినియోగించుకుంటూ సమాధానాలు రాయాలని సూచించారు. కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించడం కష్టమేమీ కాదని, క్రమశిక్షణ మరియు పట్టుదలతో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాలను నెరవేర్చే విధంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని కరస్పాండెంట్ నారాయణ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రిబుల్ ఐటీలో విద్యార్థులకు అవగాహన సదస్సు

## - డైరెక్టర్ ఏవీఎస్ఎస్ కుమారస్వామి గుప్తా

ప్రజాభూమి, వేంపల్లె




ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో ఐహెచ్ఆర్పీసీ ఎన్జీవో ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సును శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ కార్యాలయం మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్-1 సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమానికి డైరెక్టర్ ప్రొఫెసర్ ఏవీఎస్ఎస్ కుమారస్వామి గుప్త ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కుమారస్వామి గుప్త మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వం అలవడుతుందని పేర్కొన్నారు. అనంతరం డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ జి. వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, క్రమశిక్షణతో కూడిన లక్ష్యాలను ఏర్పరుచుకోవాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని కోరారు. సదస్సులో భాగంగా సైబర్ క్రైమ్, డిజిటల్ భద్రత, మొబైల్ ఫోన్ల మితిమీరిన వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు మరియు వ్యక్తిగత ఆరోగ్యంపై నిపుణులు అవగాహన కల్పించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వాడుతూ, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ పి. రవికుమార్, డీన్ ఆఫ్ అకడమిక్స్ డి. రమేష్ కైలాస్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లి వర్ధంతి సందర్భంగా మానవతా కార్యక్రమం -- రెండు నిమిషాల మౌనంతో నివాళి

ప్రజా భూమి తొండూరు :



తొండూరు మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వైఎస్ఆర్సిపి నాయకుడు భాస్కర్ రెడ్డి గారి మాతృమూర్తి వర్ధంతి సందర్భంగా పులివెందుల పట్టణంలో ఒక సేవా కార్యక్రమం నిర్వహించారు. పుల్లారెడ్డి ఆసుపత్రి సమీపంలో ఉన్న వికలాంగుల కమ్యూనిటీ భవన్‌లో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి గారి ఆర్థిక సహాయంతో అవయవాలు లేని కొంతమంది దివ్యాంగులకు గృహోపకరణాలకు సంబంధించిన అవసరమైన వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరైన వారు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు భాస్కర్ రెడ్డి గారి తల్లి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి మాట్లాడుతూ, తన తల్లి స్మారకార్థంగా దివ్యాంగులకు చేయూత అందించిన తొండూరు భాస్కర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.

# శ్రీ దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని సాయినగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గమ్మ ఆలయాన్ని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి శనివారం సందర్శించారు. ఆయనకు ఆలయ నిర్వాహకుడు మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డి పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డిని శాలువ కప్పి పూలదండలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి శ్రీ దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చక్రాయపేట జడ్పిటిసి తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ క్రీడా పోటీలలో లయోలా పాల్టెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాభూమి,పులివెందుల



ఈనెల 13, 14వ తేదీలలో కేరళ రాష్ట్రంలోని కొల్లం జిల్లాలోని యూకేఎఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన సౌత్ జోన్ క్రీడా పోటీలలో లయోలా పాల్టెక్నిక్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ బ్రిట్టో తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కళాశాలకు చెందిన సాల్మన్ రాజు, సి.నాగమణికంఠలు టేబుల్ టెన్నిస్లో విన్నర్స్ నిలిచారని, లాంగ్ జంప్ అజరుద్దీన్ తృతీయస్థానంలో నిలిచారన్నారు. కళాశాల తరపున ముగ్గురు విద్యార్థులు ఎంపిక కాగా, అందులో ముగ్గురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజయం సాధించారన్నారు. విద్యార్థుల ప్రతిభపట్ల కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ జన్మదిన వేడుకలు




ప్రజాభూమి,పులివెందుల

ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు , ఏపీ జెఎసి చైర్మన్ ఆలపర్తి విద్యాసాగర్ 60వ జన్మదిన వేడుకలు పులివెందుల తాలూకా ఏపీ ఎన్జీవోస్ అసోసియే షన్ కార్యాలయంలో శనివార పులివెందుల తాలూకా అసోసియేషన్ అధ్యక్షులు గజ్జల జగన్నా థరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ ఉపాధ్యక్షులు వై ప్రభు కుమార్, జి శంకరయ్య ,బి బాలకృష్ణారెడ్డి, ఎంప్లాయిస్ యూనియన్ కోచేర్మన్ గంగయ్య, కో కన్వీనర్ శ్రీనివాసులు ,జె ఏ సి సభ్యులు సుధీర్ రెడ్డి, నాగలింగం లు కేకట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జగన్నాథ్ రెడ్డి మాట్లాడు తూ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈయన ఇంకా ఉద్యోగులకు మంచి సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

# మహ్నావ్ ఎబిలిటీ అవార్డ్స్--2026లో కోటపాటి యశోదకు సత్కారం

ప్రజాభూమి, వేంపల్లె




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రవీం ద్రభారతిలో మహ్నావ్ ఎబిలిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన "మహ్నావ్ ఎబిలిటీ అవార్డ్స్--2026" కార్యక్రమంలో ప్రత్యేక సామర్థ్యాలు కలిగిన మహిళలను ఘనంగా సత్కరించారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన 30 మంది ప్రేరణాత్మక మహిళలకు ఈ అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కడప జిల్లా వేంపల్లి మండలంలోని భవిత దివ్యాంగుల వనరుల కేంద్రంలో ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ (ఐఈఆర్పి)గా పనిచేస్తున్న కోటపాటి యశోదకు అవార్డు ప్రదానం చేసి సత్కరించారు. దివ్యాంగ పిల్లల విద్యాభివృద్ధి కోసం ఆమె అందిస్తున్న సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందజేశారు. ఈ అవార్డును సుప్రీం కోర్టు అడ్వకేట్ మల్యాద్రి, మోటివేషనల్ సైకాలజిస్ట్ నడింపల్లి యమునా పాఠక్, ఓం స్వరూప్ స్వామీజీ, భారత్ వేదిక్ పర్యాటన్ నిగమ్ ట్రస్ట్ చైర్మన్ సుదర్శన్ పాఠక్, నటి హీనా భాటియా మరియు ఇతర ముఖ్య అతిథులు అందజేశారు. కార్యక్రమాన్ని మహేంద్ర వైష్ణవ్ నిర్వహించగా, కోమల్ వైష్ణవ్ సమన్వయం చేశారు. యశోదకు అవార్డు లభించినందుకు జిల్లా ఐఈ కోఆర్డినేటర్ రమణమూర్తి, ఎంఈఓలు వెంకటరామిరెడ్డి, స్టాలిన్ ఇజాక్, పాఠశాల సిబ్బంది మరియు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. ఈ అవార్డు లభించడం తనకు గౌరవంగా భావిస్తున్నానని, తనను ప్రోత్సహించిన అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని యశోద తెలిపారు.

# తాగునీటి సమస్యను పరిష్కారం చిన పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ మరమ్మతుల కారణంగా పైపులైను పూర్తిగా దెబ్బతినడంతో నీటి సరఫరా కొన్ని వీధులకు అంతరాయం ఏర్పడింది, ఈ సమస్యను పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి పూర్తిగా దెబ్బతిన్న పైపులైను యుద్ధ ప్రాతిపదిన మరమ్మతుచేపించి మంచినీటి సరఫరాను పునరుద్ధరించారు. పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# ప్రజాభూమి

జనరల్

ఆదివారం, మార్చి 15, 2026






## మచిలీపట్నంలో మిన్నంటిన జనసేన ఆవిర్భావ వేడుకలు

**బుల్లెట్‌పై ఎంపీ బాలశౌరి సందడి...జనసైనికుల్లో నూతనోత్సాహం**

మచిలీపట్నం ప్రజాభూమి:

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నంలో అంబరాన్ని అంటాయి. పార్టీ 12 వసంతాలు పూర్తి చేసుకుని 13వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా జనసైనికులు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి పాల్గొని కార్యకర్తల్లో కొత్త జోష్ నింపారు.భారీ ర్యాలీ.. విజయవంతమైన సభ రామానాయుడు పేట నుండి ప్రారంభమైన ఈ వేడుకల్లో ఎంపీ బాలశౌరి స్వయంగా బుల్లెట్‌పై ప్రయాణించి అందరినీ ఆశ్చర్యపరిచారు. అక్కడి నుండి పాదయాత్రగా కోనేరు సెంటర్, బస్టాండ్, లక్ష్మీ టాకీస్ సెంటర్ మీదుగా పరాసుపేటలోని సువర్ణ కల్యాణ మండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామానాయుడు పేటలో ఏర్పాటు చేసిన పార్టీ జెండా దిమ్మెను ఎంపీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ ప్రత్యర్థులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు."జనసేన జెండాపై చేయి వేసే దమ్ము ఎవరికీ లేదు. ప్రజాస్వామ్యబద్ధంగా జెండా దిమ్మెలు ఏర్పాటు చేసుకునే హక్కు మాకు ఉంది, వాటిని అడ్డుకోవాలని చూస్తే జనసైన్యం చూస్తూ ఊరుకోదు" అని స్పష్టం చేశారు.జనసేన క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన పార్టీ అని, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు అనుగుణంగా విలువలతో కూడిన రాజకీయం చేస్తున్నామని పేర్కొన్నారు.అభివృద్ధికి ఆటంకం కలిగించే శక్తులను అధిగమించి, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే పార్టీ సిద్ధాంతమని వెల్లడించారు.కార్యకర్తలే పార్టీకి బలమని, వారి సంక్షేమం కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు జనసేన అండగా ఉంటుందని, వారి సంక్షేమం కోసం 'ఉద్యమి నమోదు' కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని ఎంపీ తెలిపారు. నిబద్ధత కలిగిన కార్యకర్తలకు భవిష్యత్తులో కీలక బాధ్యతలు అప్పగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా జనసేన అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, మచిలీపట్నం ఇంచార్జ్ మరియు జిల్లా DCMS చైర్మన్ బండి రామకృష్ణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ చైర్మన్ చిలకలపూడి పాపారావు, వివిధ డివిజన్ల ఇంచార్జ్‌లు, వీరమహిళలు మరియు భారీ సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

## కళలను కళాకారులను కాపాడుకోవాలి

మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి



ప్రజాభూమి,మచిలీపట్నం :

తెలుగు వారి సంప్రదాయ కళలను కళాకారులు ని కాపాడుకోవాలని మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు . స్థానిక ప్రధాన పార్కు ఓపెన్ ఆడిటోరియంలో దుర్గా కళామండలి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కళా వైభవాలు కార్యక్రమం జరిగింది. ప్రముఖ రంగ స్థల నటి మల్లేశ్వరి జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కళలను కాపాడుకున్నప్పుడే సమాజం కళకళలాడుతుందనీ వ్యాఖ్యానించారు. కృష్ణాజిల్లా రచయితల సంఘ అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు మాట్లాడుతూ సమాజ చైతన్యంలో కళలు ప్రధాన పాత్ర వహిస్తాయని అన్నారు.ఆర్టీసీ డిపో మేనేజర్ టి.పెద్దిరాజు మాట్లాడుతూ మన దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పేవి కళలే అన్నారు. ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ దుర్గా కళామండలి అధ్యక్షుడు గాంధీ పెద్ద వయసు వచ్చి ఓపిక లేకపోయినా కళారంగ కార్యక్రమాలు నిర్వహించటం అంటే కళపట్ల ఆయనకున్న అంకిత భావాన్ని నిరూపిస్తోందని అభినందించారు. భావ తరంగిణి అధ్యక్షులు భవిష్య అధ్యక్షతన జరిగిన సభలో రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వేముల సూరిబాబు, కళా మండలి అధ్యక్షులు గాంధీ పాల్గొన్నారు సభానంతరం నాట్యచార్య ఏలేశ్వరపు పూర్ణచంద్రరావు శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నాట్యాంశాలు ఆకట్టుకున్నాయి. తదుపరి మడమల రాంబాబు హరికథ గానం జరిగింది.

## బందరులో చోరీ....వెండి అపహరణ

ప్రజాభూమి,మచిలీపట్నం :



మచిలీపట్నం బుట్టాయిపేట లోని అరవ గూడెం మామిడి బత్తుల యుగంధర్ ఇంటిలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో దొంగలు రెక్కీ నిర్వహించి దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తోంది. కొంత మొత్తాన్ని నగదు వెండి విలువైన వస్తువులు చోరీ కాబడినట్లు ఇంటి యజమానులు తెలిపారు. చోరీ కాబడిన వెండి ఆభరణాల విలువ 1,50,000 ఉంటుందని అంచనా వేస్తున్నారు. తాళం వేసియున్న ఇంటిని దొంగలు పక్కా పథకం ప్రకారం ప్రణాళిక వేసి ఇంటి లో విలువైన వాటిని దోచుకెళ్లినట్లు తెలుస్తోంది. చోరీ పై బాధితులు మచిలీపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పై కేసు నమోదు చేసిన పోలీసులు క్లూస్ టీం తో విచారణ చేపట్టి ఫింగర్ ప్రింట్ ఆధారాలను సేకరిస్తున్నారు. సీసీ కెమెరాలు ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## హసీం బేగ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర తదితరులు





ప్రజాభూమి, మచిలీపట్నం ప్రతినిధి: రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ హసీం బేగ్ రంజాన్ సందర్భంగా స్థానిక ఇంగ్లీష్ పాలెం గౌసియా మసీదు నందు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని,మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు కొనకళ్ళ బుల్లయ్య, పలువురు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# ఉగాది రోజున సొంతింటిలోకి సగర్వంగా!

**- గృహ ప్రవేశాలకు సిద్ధంగా జక్కంపూడిలో 2,256 టిడ్కో ఇళ్లు**
**- అన్ని సౌకర్యాలతో ఆహ్లాదకరంగా నివాసాలు**
**- సీఎం ఆదేశాలకు అనుగుణంగా ఏర్పాట్లు**
**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని లబ్ధిదారులు తమ సొంతింటిలోకి సగర్వంగా అడుగుపెట్టేందుకు వీలుగా జక్కంపూడిలో నిర్మిం చిన 2,256 టిడ్కో ఇళ్లు సిద్ధంగా ఉన్నాయని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో చేపట్టిన గృహ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఈ ఇళ్ల నిర్మాణం పూర్తయిందని ఆయన పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, టిడ్కో ప్రాజెక్టు డైరెక్టర్ బి.చిన్నోడు తదితరులతో కలిసి జక్కంపూడిలోని టిడ్కో ఇళ్ల ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. నిర్మాణ పనులు పూర్తయిన ఇళ్లలో కల్పించిన మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్య వ్యవస్థలు, నీటి సరఫరా ఏర్పాట్లు, రహదారులు, పరిసరాల అభివృద్ధి వంటి అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఇళ్ల నిర్మాణం నాణ్యతతో పూర్తయిన తీరును గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్‌కు ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను వివరిం చారు. ఈ గృహ సముదాయంలో సైట్ ఏలో నివసించే ప్రజలకు తాగునీటి సరఫరా అందిం చేందుకు 5 లక్షల లీటర్ల ఎలివేటెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తయిందని, మిగిలిన సైట్లకు సంబంధించిన 14 లక్షల లీటర్ల ట్యాంకు పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పారిశుద్ధ్య నిర్వహణ కోసం సీవెజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ)ను కూడా ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో సిద్ధం చేసినట్లు వివరించారు. కాలువలు, డ్రైనేజీ వ్యవస్థలు, విద్యుత్ సదుపాయం, అంతర్గత రహదారులు వంటి మౌలిక సదుపాయాలు కూడా అందుబాటులో ఉంచడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ పేదలకు సొంతింటి కలను నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. లబ్ధిదారులకు సౌకర్యవంతమైన నివాస వాతావరణం కల్పించేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులను సమకూర్చడంపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు చెప్పారు.జక్కంపూడిలోని సైట్–ఎలో 23 బ్లాకుల్లో నిర్మించిన 1,104 ఇళ్లు, సైట్–డిలోని 24 బ్లాకుల్లో నిర్మించిన 1,152 ఇళ్లు మొత్తం 2,256 ఇళ్లు లబ్ధిదారులకు అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ వివరించారు. ఉగాది పండుగను పురస్కరించుకుని ఈ ఇళ్లలో గృహ ప్రవేశాలు నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.అలాగే మిగిలిన సైట్–బి, సైట్–సి ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లను ఈ ఏడాది జూన్ నాటికి పూర్తిచేసి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో చేపట్టిన గృహ నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో టిడ్కో, మునిసిపల్ ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## చల్లపల్లి నారాయణరావు నగర్ అభివృద్ధికి కృషి

**-ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**
**-జెండా దిమ్మ ప్రారంభించిన ఎమ్మెల్యే**

అవనిగడ్డ/ చల్లపల్లి ప్రజాభూమి ప్రతినిధి

చల్లపల్లి నారాయణరావు నగర్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం సాయంత్రం చల్లపల్లి నారాయణరావు నగరులో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మిరియాల జితేంద్ర నూతనంగా నిర్మించిన జనసేన పార్టీ జెండా దిమ్మను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ముఖ్య అతిధులుగా విచ్చేసి ప్రారంభించారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం నుంచి దుష్ట పరిపాలన అంతం చేసిన ఘనత పవన్ కళ్యాణ్ కే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేసి తన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా విడుదల చేస్తున్న నిధులతో నియోజకవర్గంలో పెద్దసంఖ్యలో తారు రోడ్లు, సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. చల్లపల్లి మండలంలో రూ.కోటికి పైగా వెచ్చించి సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. ఈ కాలనీలోను కొన్ని రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. చల్లపల్లి మండలం అవనిగడ్డ నియోజకవర్గంలో కలిసిన తరువాత ఈ కాలనీలో టీడీపీ ప్రభుత్వంలో రూ.కోటితో నూతన తారు రోడ్డు నిర్మించామని, మళ్ళీ ఇప్పుడు ఆ రోడ్డు కూడా అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఈ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు తోట మురళీకృష్ణ, పార్టీ నాయకులు పసుపులేటి రవికుమార్, గోళ్ళ ప్రసాద్, ఉరిమి మణికాంత్, అనుమకొండ పూర్ణచంద్రశేఖరరావు, మడమల రంజిత్ కుమార్, రాయవరపు నాంచారయ్య, గంగిశెట్టి బాబూ రాజేంద్ర, పసుపులేటి శ్రీను, సోమిశెట్టి రాఘవ, పెద్దసంఖ్యలో మహిళలు, యువత పాల్గొన్నారు. ముందుగా అపార్ట్మెంట్ వద్ద నుంచి జెండా దిమ్మ వరకు కోలాహలంగా ర్యాలీ నిర్వహించారు.

## కోడూరులో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..!

**నిరు పేదలకు నూతన వస్త్ర పంపిణీ**

అవనిగడ్డ/ కోడూరు ప్రజాభూమి ప్రతినిధి



కోడూరు మండల కేంద్రంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ముందుగా కోడూరు ప్రధాన సెంటర్లో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. లింగారెడ్డి పాలెం గ్రామంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పం చారు. నిరుపేదలైన ఎస్సీ ఎస్టీలకు నూతన వస్త్ర పంపిణీ చేశారు.అనంతరం జనసేన పార్టీ ఆశయా లను గూర్చి,మండల పరిధిలో చేసిన అభివృద్ధిని గూర్చి కొనియాడారు. జనసేన పార్టీ నేతలు ప్రతి ఒక్కరు కూటమి పొత్తు ధర్మానికి అనుగుణంగా పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోడూరు, అవనిగడ్డ మండలాల జనసేన పార్టీ నాయకులు ,కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జనసేన, వర్సెస్ వైఎస్ఆర్సిపి

**ఉద్రిక్త వాతావరణం లో జనసేన జెండా ఆవిష్కరణ.!**
**వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు పేర్ని నాని తీవ్ర ఆవేదన**
**పంతం నెగ్గించుకున్న జనసేన పార్టీ**

మచిలీపట్నం ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి:

నగరంలో శనివారం తీవ్ర ఉద్రిక్తతల నడుమ జనసేన పార్టీ జెండా రామానాయుడుపేట సెంటర్ వద్ద ఎంపీ వల్లభనేని బాలశౌరి ఆవిష్కరించడం జరిగింది.ఇటు రామానాయుడుపేట సెంటర్ సమీపంలోనే మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య (నాని) నివాసం ఉంది. వారి ఇంటికి సమీపంలోనే జనసేన పార్టీ జెండా ఆవిష్కరణకు గత రెండు రోజుల నుండి జనసేన పార్టీ సమాయత్తం అవుతూ ఎట్టకేలకు వారి పంతం నెగ్గించుకుంది. జనసేన పార్టీ రామానాయుడుపేట సెంటర్ సమీపంలో జెండా ఏర్పాట్లు చేయకుండా వైఎస్ఆర్సిపి నాయకులు గత రెండు రోజుల నుండి శతవిధాలా ప్రయత్నించారు. ఎన్నో ఆందోళనలు చేపట్టారు. ఇటు జనసేన నాయకులు, అటు వైయస్సార్సీపి నాయకుల నడుమ పోలీసులు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. చట్ట ప్రకారం, న్యాయ బద్ధంగా వ్యవహ రించాల్సిన పోలీసులు అధికార పార్టీకి కొమ్ము కాయడం సరైన చర్య కాదని పేర్ని నాని నిరసన వ్యక్తం చేశారు. సీనియర్ నాయకులు మాజీ చైర్మన్ బొర్రా విఠల్ అరెస్టుతో నగరంలో అలజడి చెలరేగింది.



పేర్ని నాని , బందరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పేర్ని కిట్టు, పెడన నియోజకవర్గ ఇంచార్జి ఉప్పాల రాము తదితర నాయకులు శుక్రవారం పోలీసుల చర్యకు తీవ్ర ఆందోళనలు చేపట్టడంతో ఎట్టకేలకు అరెస్టు చేసిన బొర్రా విఠల్ ను అదే రోజు రాత్రి విడుదల చేయడం జరిగింది. ఏది ఏమైనా జనసేన పార్టీ నాయకులు జెండా ఎగరేసి తీరుతాం! అన్న జనసైనికుల పంతం నెగ్గింది. నగరంలో జనసేన ఆవిర్భావ దినోత్సవంలో ఎంపీ బాలశౌర్య ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బందరు ఎంపీ వల్లభనేని బాలసౌరి మాట్లాడుతూ తాము న్యాయబద్ధంగా రామానాయుడుపేట సెంటర్ వద్ద జనసేన పార్టీ జెండా ఎగరవేయడానికి ఏర్పాట్లు చేసుకుంటే, వైయస్ఆర్సీపీ నాయకులు అడ్డుపడడం తగదని హితవు పలికారు. తాము కూడా జనసైనికుల అండతో, మద్దతుతో ఎంత దూరమైనా వెళ్తామని బాలశౌరి హెచ్చరించారు. మొత్తానికి జనసైనికుల పంతం నెగ్గింది. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం నగరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రామానాయుడుపేట సెంటర్లో జనసేన పార్టీ దిమ్మ ఏర్పాటు చేయడం, జనసేన జెండా ఎగరవేయడం, తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. నగరంలో రామానాయుడుపేట సెంటర్లో పోలీస్ పహారా నడుమ జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ పూర్తయింది. ఉదయం నుండి తీవ్ర ఉద్రిక్తతల నడుమ ఈ కార్యక్రమం కొనసాగడం కొసమెరుపు.

# ఆరోగ్యం, సంక్షేమం, భద్రత, తమ వైద్య విధాన లక్ష్యం

**"ఆయుజింగ్ హెల్త్ కేర్" ఆరోగ్యం పై అవగాహన**
**పాల్గొన్న ప్రముఖ డాక్టర్లు**

మచిలీపట్నం ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి



స్థానిక గాంధీనగర్‌లోని ఉదయపు నడక మిత్ర మండలి భవనంలో ఆయుజింగ్ హెల్త్ కేర్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయుజింగ్ హెల్త్ అడ్వైజర్ల సదస్సు విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులకు ఇంటిగ్రేటెడ్ ట్రీట్మెంట్స్, అలోపతి, ఆయుర్వేద, హోమియోపతి వైద్య విధానాల సమన్వయంతో శస్త్రచికిత్స అవసరం లేకుండా మూలకారణాన్ని లక్ష్యంగా చేసుకుని చికిత్స ఎలా అందించవచ్చు అనేది తెలిపారు. ఈ సేవలను ఆయుజింగ్ హాస్పిటల్స్ ద్వారా అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వివరించారు. ప్రపంచంలోని ఎక్కడి నుండైనా రోగులు ఆయుజింగ్ డిజిటల్ హాస్పిటల్స్ ద్వారా మూడు వైద్య విధానాలకు చెందిన అనుభవజ్ఞులైన వైద్యుల నుంచి ఆన్‌లైన్ కన్సల్టేషన్ పొందే సౌకర్యం ఉందని కూడా వివరించారు. ఆరోగ్యంపై ప్రజలకు ఏ విధమైన అవగాహన ఉండాలి? అనే విషయాన్ని కూలంకషంగా మాజీ శాస్త్రవేత్త, భారత ప్రభుత్వ ఆయుష్ విభాగం డాక్టర్ చింతా రవీందర్ వివరించారు. ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడానికి, ఆయుజింగ్ హెల్త్ కేర్ వారి వైద్య విధానాలను సోదాహరణంగా వివరించారు.

ఆపరేషన్ అవసరం లేకుండా చికిత్స చేసే పద్ధతి పలువురిని రంజింపజేసింది. మన ఆరోగ్యం మన చేతుల్లోనే అంటూ వీరు ప్రవేశపెట్టిన వైద్య విధానాలు పలువురిని రంజింప చేశాయి. ఆయుజింగ్ ఇన్‌ఫ్రా ఆధ్వర్యంలో నిర్మించబడుతున్న ఆయుజింగ్ టవర్స్, యాదగిరిగట్టలో ఏర్పాటు చేయనున్న ఆయుజింగ్ ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్స్ సూట్ రూమ్స్ వంటి సదుపాయాల గురించి కూడా సంస్థ డైరెక్టర్లు సవివరంగా వివరించారు. ఆయుజింగ్ హెల్త్ కేర్ విజన్, భవిష్యత్తులో మిషన్ చేపట్టబోయే కార్యక్రమాల గురించి ఆయుజింగ్ హెల్త్ కేర్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బి.వి. బాబు వివరించారు. ఆయు జింగ్ హెల్త్ కేర్ ను ఉభయ రాష్ట్రాల్లోనే కాక, దేశవ్యాప్తంగా కూడా విశ్వవ్యాప్తం చేస్తామన్నారు. ప్రజా ఆరోగ్యం ,సంక్షేమం, భద్రత, సుఖ ఆనందకర జీవనం, తమ వైద్య విధానం అని అన్నారు. ఆయుజింగ్ హెల్త్ కేర్ డైరెక్టర్లు వి.వి. రావు, రామిశెట్టి రామమూర్తి,ఎల్.వి. సత్యనారాయణ, నందం శ్రీనివాసరావు, సత్యమూర్తి, డా .బి హర్షిణి,డా. ఆర్.స్పందన,తదితరులు పాల్గొని సంస్థ యొక్క ప్రాముఖ్యతను ఆరోగ్యంపై అవగాహనను తెలిపారు. స్థానిక ప్రజలు, ఆరోగ్యం పట్ల ఆసక్తి గల వ్యక్తులు, ఆయుజింగ్ హెల్త్ అడ్వైజర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.

# మార్చి 16 నుంచి నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాసేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము.
- జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కమాండు కంట్రోల్ రూమ్ 9491395377 నెంబరుకు సమస్యలు ఉంటే విద్యార్థులు ఫోను చెయ్యాలి.
- జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ.



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారి ఛాంబర్లో శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి యం. వెంకటలక్ష్మమమ్మ అధ్యక్షతన జిల్లా పదవ తరగతి పరీక్షలు నిర్వహణ ఏర్పాట్లపై పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుండి ఏప్రిల్ 01వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 24,019 విద్యార్థులకు 133 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షలు ఉదయం 9:30 నుండి 12.45 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అపోస్ పరీక్షలకు 803 మంది విద్యార్థులకు 11 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఉదయం 9:30 గంటలు నుండి 12.30 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి పరీక్షా సమయానికి ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరాలని తెలిపారు. పరీక్షలు నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించి, జిల్లాకు మంచి పేరు తెచ్చేలా పరీక్షలు నిర్వహణ అధికార్లుకు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించామని అన్నారు. ఎక్కడ మాస్ కాపీయింగు, పేపర్ పరీక్ష పత్రాలు లీకేజీ వంటివి జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు ఫలితాలు రాష్ట్రంలో ప్రధమ స్థానంలో నిలిచేలా విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహించామని, సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ఏలూరు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కమాండు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని, 9491395377 నెంబరుకు ఫోను చేసి విద్యార్థులకు ఏటువంటి ఇబ్బందులు కలిగినా తెలియ చెయ్యాలన్నారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చెయ్యడం జరిగిందని, హాల్ టికెట్ చూపించి ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని తెలిపారు. స్టోరేజీ పాయింట్స్ 31, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లు 133, డిపార్ట్మెంటు అధికారులు 133, అదనపు డిపార్ట్మెంటు అధికారులు 02, ఫ్లయింగు స్క్వాడ్లు 06, సి సెంటరు రూటు ఆఫీసర్లు 20 నియమించామని తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక 8 పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో పరీక్షలు నిర్వహణ సహాయ కమీషనరు ఆర్.ఆశ, జిల్లా విద్యాశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నూజివీడులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కూటమి ప్రభుత్వ కృషి



**ప్రజాభూమి ప్రతినిధి – నూజివీడు**

నూజివీడులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కూటమి ప్రభుత్వ కృషి ఫలితమని కూటమి నాయకులు తెలిపారు. శనివారం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో చెరుకూరి దుర్గాప్రసాద్, పగడాల సత్యనారాయణ మాట్లాడుతూ నూజివీడులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు గతంలో ప్రతిపాదనలు వచ్చినప్పటికీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలోనే పూర్తి స్థాయిలో భవనం నిర్మాణం, తరగతుల ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ విషయంలో మంత్రి కొలుసు పార్థసారథి మరియు ఏలూరు పార్లమెంట్ సభ్యుడి కృషి అభినందనీయమన్నారు. అలాగే నియోజకవర్గంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ ప్రసాద్, నక్కనబోయిన సత్యనారాయణ, ముత్యాల కామేష్, చంటి,నక్కన బోయిన వేణు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తున్న ఎస్ఐ క్రాంతి కుమార్



**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై క్రాంతి కుమార్ అక్రమ రమణాకు అడ్డుకోటు వేస్తూ సింహ స్వప్నంలా మారారు. అనునిత్యం తమ సిబ్బందితో పర్యవేక్షణ చేస్తూ సీమ చిటిక మంటే వాలిపోతున్నారు. ఈ నేపథ్యంలోనే అక్రమంగా కొవ్వూరు ఇసుక రాంప్ నుండి నామవరం చింతలపూడి మండలం ఒక కస్టమర్ పేరు మీద బుక్ చేసి, ఆ ఇసుకను తెలంగాణ తీసుకుని వెళ్లడానికి ప్రయత్నం చేస్తుండగా సాయంత్రం 5 గంటలకు,ఏపీ 16 టి ఎస్ 9289 అను లారీని పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. కోళ్ల వ్యర్థపదార్థంతో వెళుతున్న ఐసర్ వ్యాన్ అడ్డగించి కేసు నమోదు చేశారు.

## సకాలంలో పన్నులు చెల్లించి గ్రామాల అభివృద్ధికి సహకరించండి



**ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి**

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి, మండల పరిధిలోని నెక్కలం గొల్లగూడెం గ్రామ పంచాయతీలను శనివారం జిల్లా పంచాయతీ అధికారిణి (డీపీఓ) కే అనురాధ సందర్శించారు. ఆయా గ్రామాలలో ఇంటి పన్నుల వసూళ్ల పురోగతిని పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించడం ద్వారా గ్రామ అభివృద్ధికి సహకరించాలని సూచించారు.గ్రామ పంచాయతీల అభివృద్ధికి పన్నుల వసూళ్లు ఎంతో ముఖ్యమని, గ్రామంలో ఉన్న పెండింగ్ పన్నుల అంచనాలను ఈ నెల 20లోగా పూర్తిచేయాలని పంచాయతీ కార్యదర్శులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి పన్నుల ప్రాముఖ్యతను వివరించి ప్రజలను అవగాహన కల్పించాలని కూడా సూచించారు.గ్రామంలో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు, రహదారులు వంటి అభివృద్ధి పనులు సక్రమంగా జరగాలంటే ప్రజలు పన్నులు చెల్లించడం చాలా అవసరమని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి మండల ఈవోపీఆర్డీ ఆనంద్ బాబు, పంచాయతీ కార్యదర్శులు వర లక్ష్మి, పద్మ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయకపురం జాతరకు పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజుకి ఆహ్వానం



**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

ఉగాది పండుగను పురస్కరించుకొని నిర్వహించనున్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ అమ్మ వారి జాతరకు పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు ని ఆలయ పురోహితులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు బాలరాజుకి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు అందజేశారు.జాతర సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశమున్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థంగా చేయాలని ఆలయ కమిటీ సభ్యులు మరియు నిర్వాహకులకు బాలరాజు సూచించారు. భక్తులకు తాగునీరు, ప్రసాదం, పార్కింగ్ వంటి సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## నూతన మ్యాక్స్ స్టైల్ హబ్ ప్రారంభం



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

స్థానిక పత్తెబాద నాలుగ గుళ్ల సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన మ్యాక్స్ స్టైల్ హబ్ ను ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, యువ హీరో ఆకాశ్ పూరి ప్రారంభించారు. తొలుత వారికి హబ్ యజమానులు ఎస్విఎల్ఎస్ రంగారావు, బుద్దాల శ్రీరామ్ ఘన స్వాగతం పలికారు. అనంతరం యువ హీరో ఆకాశ్ పూరి మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న ఏలూరు నగరంలో ప్రజా అవసరాలకు అనుగుణంగా న్యూ స్టైలిష్ సెలూన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం తాను తల్వార్ సినిమాలో నటిస్తున్నానని, దాని తర్వాత ఒక కామెడీ సినిమాలో నటించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్,కోఆప్షన్ సభ్యులు ఎస్ ఎమ్ ఆర్ పెదబాబు, డిప్యూటీ మేయర్ వందనాల దుర్గ భవాని శ్రీనివాస్ కార్పొరేటర్లు నాయుడు సోము శారద టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, ఏఏం సీ మాజీ చైర్మన్ పూజారి నిరంజన్ టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతిరావు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ స్తూపాన్ని ఆవిష్కరించిన జనసేన ప్రధాన కార్యదర్శి మేచినేనీ సంజయ్



**ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు**

జనసేన పార్టీ పదమూడవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భూదేవిపేట లో వేలేరుపాడు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మేచినేని, సంజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జనసేన పార్టీ దిమ్మ వద్ద జండా ఆవిష్కరణ కార్యక్రమం కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు, అనంతరం జనసైనికులు మధ్య కేక్ కటింగ్ చేసి అభిమానులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఆటో కార్మికుల సమక్షంలో డొక్కా సీతమ్మ చలివేంద్రంను ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి సంజయ్ మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ పార్టీని స్థాపించిన దగ్గర నుండి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు అన్నారు, కానీ ఆఖరికి తాను అనుకున్న దాన్ని సాధించారాని, 2024 ఎన్నికల్లో వందకు వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించి చరిత్ర సృష్టించారని గుర్తు చేశారు, మనం కూడా ఇదే విధంగా పాటుపడాలని పవన్ కళ్యాణ్ అడుగు జాడల్లో నడుస్తూ పార్టీ ని, రాష్ట్రాన్ని దేశం లోనే ప్రథమ స్థానానికి తీసుకు వెళ్లేలా కృషి చేయాలన్నారు, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ప్రజల కష్టాలు అన్నీ మాయం అయ్యాయి అని, డిప్యూటీ సీఎం పదవి అంటే ఆభరణంగా కొంతమంది నాయకులు భావించేవారని కానీ పవన్కళ్యాణ్ దాన్ని భాద్యతగా, సేవగా పరిగణిస్తూ నిత్యం ప్రజలతో మమేకం అయ్యి వారి కష్ట సుఖాలు తెలుసు కుని పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నారన్నారు,పార్టీ ఆవిర్భవించి 13 సంవత్సరాలు అయిన సందర్భంగా వేలేరుపాడు లోనే మొదటి జనసేన స్తూపాన్ని ఆవిష్కరించడం చాలా ఆనందానిచ్చిందన్నారు, ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు బద్దుల, శివరామ్ ప్రసాద్, భాను, వంశీ, చంటి, వెంకటేశ్వర్లు, వీరాస్వామి, సాయి, కిరణ్, వెంకన్న, వినోద్, శంకర్, గణేష్,ఏఐటీయూసీ, సీఐటీయూసీ ఆటో యూనియన్ ప్రెసిడెంట్లు కే, శ్రీను, రమేష్, నరేష్, జనసైనికులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో 13వ జనసేన ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పట్టణం లోని గాంధీ బొమ్మల సెంటర్, మరికొన్ని చోట్ల జనసేన పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా కేక్‌ను జనసేన జిల్లా ప్రజా విభాగం కన్వీనర్ తుల రామ లింగేశ్వ ర రావు చేతుల మీదుగాకేక్ ను కట్ చేసి అం దరికీ పంపిణీ చేశారు. కార్యక్రమం లో పట్ట ణ అధ్యక్షుడు సురేంద్ర కుమార్, జన సైనికు లు వీర మజహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటిపన్ను వసూళ్లపై ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం పర్యవేక్షణ

**ఉబలంక, రావులపాడు గ్రామాల్లో పన్ను వసూలు కార్యక్రమం పాల్గొన్న ఎంపీడీవో.**



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

రావులపాలెం మండల పరిధిలోని ఉబలంక, రావులపాడు గ్రామాలలో ఇంటిపన్ను వసూళ్ల కార్యక్రమాన్ని శనివారం ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామాలను సందర్శించిన ఆయన, ఇంటిపన్ను వసూళ్ల పురోగతిని పరిశీలించి సంబంధిత కార్యదర్శులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఇంటిపన్ను వసూళ్లను వేగవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై కార్యదర్శులు, సిబ్బందికి ఎంపీడీఓ సూచనలు ఇచ్చారు. టేక్సెస్, నాన్ టేక్సెస్ పన్నులను ఈ నెలాఖరులోగా 100 శాతం వసూలు చేయాలనే లక్ష్యంగా పెట్టుకోవాలని ఆయన తెలిపారు. ఇందుకు గ్రామ ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీడీఓ రాజేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## వేలేరుపాడులో ఘనంగా జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు**

వేలేరుపాడు మండలంలోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ ఆధ్వర్యంలో కార్యకర్తలు అభిమానుల అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా తూర్పు మెట్ట గ్రామానికి చెందిన చిచ్చడి ప్రసాదు జనసేన కార్యకర్త గత ఏడాది గుండెపోటుతో మరణించారు. అతనికి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవర్ధించి నేటికీ 13 ఏళ్ల అవుతుందని, పార్టీ ఆవిర్భావం నుంచి కూడా పవన్ కళ్యాణ్ ఎన్నో అవరోధాలను ఎదుర్కొన్నారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ తన సొంత నిధులతో పార్టీ నడిపిస్తున్నారు. 2024 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జనసేన పార్టీ ఒక ప్రభంజన సృష్టించిందని 21 మంది ఎమ్మెల్యేలను, ఇద్దరు ఎంపీలను గెలుచుకున్న ఏకైక పార్టీ జనసేన అని, పవన్ కళ్యాణ్ తీసుకున్న శాఖలన్నీ కూడా ఒక సమన్వయంతో పని చేసుకుంటూ గ్రామాలలో అభివృద్ధికి పెద్దపీట వేసుకుంటూ వెళ్తున్నారు. అదేవిధంగా జనసేన పార్టీలో సభ్యత్వం చేసుకుంటే సభ్యత్వంతో పాటుగా ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కూడా ఇవ్వటం జరుగుతుందని తప్పకుండా ప్రతి ఒక్కరు కూడా ఇందులో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాచర్ల వెంకటేశ్వర్లు, వీర మహిళలు పోడియం తులసి పాలేటి శ్రీదేవి మాచర్ల లక్ష్మి , దేవిరెడ్డి సుధాకర్, కోడూరి నాగు, మంచర్ల సమ్మయ్య, ఎం ఏ షాను, సోషల్ మీడియా ఇన్చార్జి క్రాంతికుమార్, రాయల రవికుమార్ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర రాజకీయాలలో జనసేన పార్టీ ఒక ప్రభంజనం

**– జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మెట్ట బుచ్చిరాజ.**



**ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**

రాష్ట్ర రాజకీయాల్లో జనసేన పార్టీ ఒక ప్రభంజనమని జనసేన పార్టీ అధ్యక్షుడు మెట్ట బుచ్చిరాజు అన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం మండలంలో వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో బుట్టాయగూడెం సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో జనసేన పార్టీ కీలక భాగస్వామ్యం వహిస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఏర్పరచుకున్న జనసేన పార్టీ సిద్ధాంతాలతో రాష్ట్ర ప్రజలకు చేరువైందన్నారు. రానున్న కాలంలో ఆదర్శవంతమైన పాలనకు జనసేన పార్టీ చిరునామా అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ స్టేట్ డైరెక్టర్ పాదం నాగకృష్ణ, మండల వైస్ ప్రెసిడెంట్ తీగల గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి గుండుమొగుల సత్యనారాయణ, ఏఎంసి డైరెక్టర్ తుష్టి చిన్న వెంకటేశ్వరరావు, ఏలేటి ఏడుకొండలు, కైకాల సూరిబాబు, సింగంశెట్టి మనోహర్, కరాటం శ్రీకాంత్, కరిమికొండ శివాజీ, కొక్కెర పద్మరాజు,మండల కమిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంజాన్ ఆత్మీయతలో మంత్రి రామానాయుడు..ముస్లిం సోదరులతో ఇఫ్తార్




**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా పాలకొల్లు పెద్ద మసీదులో ముస్లిం సోదరులకు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముందుగా వారితో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులతో మంత్రి ఆత్మీయంగా ముచ్చటించారు.మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింత కలయికగా నిలుస్తుందని అన్నారు. నెల రోజులపాటు ముస్లింలు పాటించే కఠిన ఉపవాస దీక్ష గొప్ప ఆచారమని పేర్కొన్నారు. ఖురాన్ పఠనం, ప్రార్థనలు, ఇతరులకు సహాయం చేయడం ద్వారా ముస్లింలు మంచి మార్గంలో పయనిస్తారని తెలిపారు. సమాజం శ్రే గతంలో వివాదాస్పదంగా మారిన జీఓ--43 ద్వారా వక్ఫ్ బోర్డుపై వచ్చిన సమస్యలను కూటమి ప్రభుత్వం రద్దు చేసి పరిష్కరించిందని చెప్పారు. అనాదిగా ముస్లింల సంక్షేమానికి కృషి చేసిన ఎన్టీ రామారావు ఉమ్మడి రాష్ట్రంలో ముస్లింల కోసం తొలిసారి ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అలాగే చంద్రబాబు ఉర్దూను రెండో భాషగా గుర్తింపు ఇచ్చారని తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇమాములు, మౌజాన్లకు రూ.90 కోట్ల గౌరవ వేతనాలు అందజేస్తున్నామని చెప్పారు. హజ్ యాత్రకు వెళ్లే వారికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇఫ్తార్ విందుల కోసం రూ.1.50 కోట్ల నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు.అనంతరం ముస్లిం మత పెద్దలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మహమ్మద్ జానీ, పెచ్చెట్టి బాబు, జీవి, ,వల్లభ శ్రీనివాస్, బిజెపి నాయకులు ఉన్నమట్ల కపర్తి కొల్లి కొండ ప్రసాద్, కోడి విజయభాస్కరరావు,మామిడి శెట్టి పెద్దిరాజు, దాసరి రతన రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్ 14
ఆదివారం 15, మార్చి 2026

## హెల్మెట్ ఉంటే ప్రాణం సురక్షితం



ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు విజయవాడ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై పోలీసులు 'విజిబుల్ పోలీసింగ్' నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.మోటార్ సైకిల్ కొనుగోలు చేయడానికి లక్ష రూపాయలు ఖర్చు చేస్తారని, కానీ వెయ్యి రూపాయల హెల్మెట్ మాత్రం కొనకుండా నిర్లక్ష్యం చేస్తారని తెలిపారు. హెల్మెట్ ధరించడం చట్టపరమైన నియమం మాత్రమే కాకుండా ప్రాణ రక్షణకు అవసరమని చెప్పారు.రహదారి ప్రమాదాల్లో తలకు గాయాలు ప్రధాన కారణమవుతాయని, నాణ్యమైన హెల్మెట్ ధరించడం వల్ల తల, మెదడుకు రక్షణ లభిస్తుందని వివరించారు. అలాగే ప్రయాణ సమయంలో గాలి, ధూళి, పురుగులు కళ్లలో పడకుండా హెల్మెట్ రక్షణ కల్పిస్తుందని తెలిపారు.మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సోమవారం నుండి ప్రతి గ్రామంలో సామాజిక తనిఖీ




ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

సోమవారం నుండి మండలంలోని ప్రతి గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కు సంబంధించిన పనులపై సామాజిక తనిఖీ చేయటం జరుగుతుందని ఏపీవో ఎం రెడ్డి బాబు తెలిపారు. శనివారం మండల కేంద్రం రేఖపల్లి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరం వద్ద జాతీయ ఉపాధి హామీ పథకం 17వ విడత సామాజిక తనిఖీ లో భాగంగా అందరూ లైన్ డిపార్ట్మెంట్తో సమన్వయ సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో గత ఆర్థిక సంవత్సరంలో 24, 25 సంవత్సరంలో ఉపాధి ద్వారా చేపట్టిన పనులు నన్యత పరిమాణాలు మొదలగు విషయాలను దృష్టిలో పెట్టుకొని సోమవారం నుండి ప్రతి గ్రామంలో సామాజిక తనిఖీ చేయటం జరుగుతుందని ఏపీవో ఎం రెడ్డి బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బృందం డి ఆర్ పి జయప్రకాష్ మరియు ప్రసాద్ పాల్గొనడం జరిగింది మరియు ఉపాధి సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావం దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవంసందర్భంగా జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు బొండా వెంకన్న ఆధ్వర్యంలో కోలంక గ్రామంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ జరిగింది.కోలంక పంచాయితీ ఆవరణలో ఆ వీధి రామాలయం దగ్గర జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ వేడుకలు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు బొండా వెంకన్న, కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు బొండా వెంకటేశ్వర రావు, జనసేన నాయకులు ఈత మోహన్ రావు, బొండా సూర్యనారాయణ, మేడిశెట్టి శంకర కృష్ణ, దూడల రామగంగర రావు, కంబాల తతబ్బాయి, మరెళ్ళ నాగేశ్వరరావు, కంబాల వీరబాబు, కంబాల సత్యనారాయణ, జానా వర ప్రసాద్, పి.రాజు, సిరిగినెడీ తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శక పాలనే జనసేన పార్టీ సొంతం

– కొవ్వూరు జనసేన పార్టీ ఇంచార్జ్ టి.వి.రామారావు




ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

ప్రజలకు పారదర్శక పాలనందించడంకోసం 13 సంవత్సరాల క్రితం పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్థాపించారని కొవ్వూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి టి.వి. రామారావు పేర్కొన్నారు. జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవాన్ని తాళ్లపూడి మండలం అన్నదేవం పేట గ్రామం లో పార్టీ నాయకులు చెవ్వురి రాము, చివ్వూరి బంగార్రాజులు అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొవ్వూరు నియోజక వర్గ జనసేన ఇంచార్జి టి.వి. రామా రావు ముఖ్య అతిథిగా పాల్గొని కేకు కటింగ్ చేసారు. జనసేన పార్టీ అధినేత ఆదేశాలను పాటిస్తూ, పార్టీని ముందుకు నడిపిస్తూ నియోజకవర్గం పార్టీ ని బలోపేతం చేస్తామని టి.వి.ఆర్ పేర్కొన్నారు. సిద్దా రామకృష్ణ, ఆటపాకల సోమ శేఖర్, పూలపల్లి బాలకృష్ణ, వెలుగుబంటి బాలకృష్ణ అధిక సంఖ్య లో యువ జనసైనికులు పాల్గొన్నారు.

# ఎల్పీజీ బాటిలింగ్ యూనిట్ ను తనిఖీ చేసిన కాకినాడ ఆర్డీవో



ప్రజాభూమి ప్రతినిధి–కాకినాడ

కాకినాడ స్థానిక యాంకరేజ్ పోర్టు నందు గల భారత్ ఎల్పీజీ గ్యాస్ బాటిలింగ్ యూనిట్ ను శనివారం కాకినాడ రెవెన్యూ డివిజన్ అధికారి ఎస్.మల్లిబాబు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశ్చిమాసియా యుద్ధ నేపథ్యంలో గ్యాస్ పంపిణీకి సంబంధించి ఇబ్బందులు సమర్థంగా ఎదుర్కొనేలా అధికార యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాకినాడ డివిజన్లో గల గ్యాస్ కంపెనీ లలో పంపిణీకి సంబంధించి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థానిక యాంకరేజ్ పోర్టు నందు గల భారత్ ఎల్పీజీ బాటిలింగ్ యూనిట్ నందు రోజుకు 50 నుంచి 60 టన్నులు గ్యాస్ బాటిలింగ్ యూనిట్ సిలిండర్ల ఫీలింగ్ ద్వారా డిస్ట్రిబ్యూటర్లకు సప్లై జరుగుతుందని, ఈ ప్రక్రియ లో ఏవిధమైన ఆటంకం లేకుండా వాణిజ్య మరియు గృహ అవసరాలకు గ్యాస్ ఫిల్లింగ్ వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం రికార్డులు పరిశీలించి, వివరాలు ఆరా తీశారు. ఈ పరిశీలనలో ఆర్డీవో వెంట అర్బన్ తహసీల్దార్ వి.జితేంద్ర. రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు. తదితర రెవెన్యూ సివిల్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

# గోపాలపురం నియోజకవర్గం వైసీపీ పరిశీలకుడుగా తోట రామకృష్ణ



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ ను గోపాలపురం నియోజకవర్గ పరిశీలకులుగా నియమించబడ్డారు. ఈ సందర్భంగా తోట ను పలువురు అభినందనలు తెలిపారు.

రాజమండ్రి పార్లమెంటరీ ఇంచార్జి డా. గూడూరు శ్రీనివాస్ స్వగృహం లో తోటను అభినందనలు తెలియచేసి శాలువాతో సత్కరించారు. కాగా గ్రామం లో పెద్దేవం గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు బట్టు సుబ్బారావు, వార్డు మెంబర్ లు , స్థానిక నాయకులు చింతా వెంకటస్వామి, కొవ్వూరు నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కవల నాగేశ్వరావు, కొవ్వూరు నియోజకవర్గ ఉత్తమ రైతు ముప్పనపల్లి గంగన్నలు పాల్గొని తోట ను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు.

# మతి స్థిమితం లేని వృద్ధురాలిని సురక్షితంగా కుటుంబ సభ్యుల వద్దకు చేర్చిన పోలీసులు



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

మతి స్థిమితం సరిగా లేని ఓ వృద్ధురాలిని పోలీసులు అప్రమత్తంగా స్పందించి సురక్షితంగా ఆమె కుటుంబ సభ్యుల వద్దకు చేర్చిన ఘటన ఆలమూరు మండలంలో చోటుచేసుకుంది. ఈ నెల 13వ తేదీ రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో ఆలమూరు మండలం మూలస్థానం గ్రామం బ్రిడ్జి సమీపం లోని నేషనల్ హైవేపై ఓ వృద్ధురాలు వాహనాలు రాకపోకల మధ్య రోడ్డును అటు ఇటు దాటుతూ తిరుగుతున్నట్లు 112కి సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే కొత్తపేట సబ్ డివిజన్ నైట్ రౌండ్స్ విధులు నిర్వహిస్తున్న రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్, ఆలమూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు ఆ వృద్ధురాలిని వివరాలు అడిగి తెలుసుకోగా, ఆమె కాత్రేనికోన గ్రామానికి చెందిన నల్లా లీలావతి (64) అని, రిటైర్డ్ హెడ్ మిస్ట్రెస్ అని గుర్తించారు. అనంతరం ఆమె బంధువులకు సమాచారం అందించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు, కొత్తపేట డీఎస్పీ శ్రీ సుంకర మురళి మోహన్ పర్యవేక్షణలో రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్, వారి సిబ్బంది వృద్ధురాలికి కారు ఏర్పాటు చేసి, ఆమె వద్ద ఉన్న నగదును కూడా భద్రంగా ఉంచి బంధువుల సహకారంతో కాత్రేనికోన గ్రామానికి సురక్షితంగా పంపించారు. సమయోచితంగా స్పందించి వృద్ధురాలిని రక్షించి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చిన పోలీసుల సేవలను స్థానికులు అభినందించారు.

# పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులతో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

### పార్టీ జెండా ఆవిష్కరించిన ఇంచార్జి పోలిశెట్టి.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలో గల జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో,జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీపోలిశెట్టి చంద్రశేఖర్ అధ్యక్షతన జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, ఆపార్టీ శ్రేణులతో కలిసి జనసేన పార్టీ జెండా ఆవిష్కరించారు . ఈసందర్భంగా ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలతో ప్రజాసమస్యలు పారదర్శకత రాజకీయం చేస్తూ ముందుకు సాగడమే ప్రధాన ఎజెండాగా తమ అధినేత పవన్ కళ్యాణ్ వెళుతున్నట్లు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు ఒకరుకొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# చింతూరు మండలంలో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




ప్రజా భూమి ప్రతినిధి–చింతూరు

చింతూరు మండలంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా జనసేన వీరమహిళ తీగల కవిత చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించి, అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చట్టి జంక్షన్ నుండి ఐటిడిఏ కార్యాలయం వరకు జనసైనికులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాట్లాడిన వీరమహిళ తీగల కవిత, మండల అధ్యక్షుడు మడివి రాజు, సీనియర్ నాయకుడు పయ్యాల నాగేశ్వరరావులు జనసేన పార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ వేడుకల్లో ఉపాధ్యక్షులు తీగల రవి, ప్రధాన కార్యదర్శ బేడే సతీష్, కారం దుర్గారావు, సంయుక్త కార్యదర్శులు మడివి రవి, దోమల భగత్, మీడియం సుధీర్, కుంజా నాగు, కొవ్వాసి వెంకటేష్, నగేష్, మహేష్, పొడియం నాగార్జున్, పయ్యాల ప్రవీణ్, ప్రదీప్ తదితర జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# ఆలమూరులో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రం ఆలమూరులో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన పార్టీ స్థూపం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చుతూ కార్యకర్తలు "జై జనసేన", "జై పవన్ కళ్యాణ్ "జై బండారు శ్రీనివాస్" అంటూ నినాదాలతో సందడి చేశారు. నాయకులు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి కార్యకర్త పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్పర్సన్ కొత్తపల్లి వెంకటలక్ష్మి, పినపల్ల సర్పంచ్ సంగీత సుభాష్, పిఎసిఎస్ అధ్యక్షుడు నల్లా వెంకన్న, సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి, ట్రస్ట్ బోర్డు చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఎంపీటీసీ పెద్దిరెడ్డి పట్టాభి, మాజీ ఎంపీటీసీ డి.పి.రావు తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల ఫెయిర్‌వెల్ డే వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

స్థానిక శ్రీ వెంకటేశ్వర కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో బి.ఆర్.కె. ఫంక్షన్ హాల్ లో జరిగిన వేడుకలో విద్యార్థులు నృత్యాలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేసారు.విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి బహుమతులు అందించారు.ఈ కార్యక్రమము లో కళాశాల కార్యదర్శి మరియు కరస్పాండెంట్ కె.వి.ఆర్.ఎన్.నరసింహారావు, ప్రిన్సిపాల్. కె.మనోహర్,కరాటం.ప్రవీణ్,సి.హెచ్.జాన్ఎల్,వై.వరప్రసాద్,బి.శ్రీనివాస్, వెంకట్ ,వెంకటేష్, అరుణ్, భవాని, సీత పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితునికి వైసిపి నేత రమణారావు ఆర్థిక సాయం



ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి పంచాయితీ ఊరపేటకు చెందిన రొక్కాల రామస్వామి కిడ్నీ ఆపరేషన్ జరిగి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. రామస్వామిని శనివారం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు పరామర్శించారు. రామస్వామి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకుని అతనికి ఆర్థిక సాయం అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆర్థిక సాయం అందించిన రమణారావుకు రామస్వామి అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్,వైసిపి నాయకులు నేలపూడి సుగంధ కుమార్, నేరేడుమిల్లి శ్రీను,పందిరి సుబ్బ రాజు,పరమట రాజశేఖర్,మాకే సిద్దు,గూటం సాయి,గంటి చిరంజీవి,కాత్రు మధు,గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం. ఎంఈఓ వెంకటేశ్వర్లు



ప్రజా భూమి ప్రతినిధి–చింతూరు

చింతూరు మండలంలో సోమవారం నుండి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని మండల విద్యాశాఖ అధికారి జి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ సెంటర్లు నాలుగు, ఓపెన్ సెంటర్లు రెండు కలిపి మొత్తం ఆరు పరీక్ష కేంద్రాలలో ఈనెల 16వ తేదీ సోమవారం ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించబడునని పేర్కొన్నారు, రెగ్యులర్ విద్యార్థులు 623 మంది వన్స్ ఫెయిల్ (ప్రైవేట్) విద్యార్థులు 17 మంది ఓపెన్ విద్యార్థులు, 152 మంది మొత్తం, 812 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు, అన్ని పరీక్ష కేంద్రాలలో సౌకర్యాలు కల్పించడం జరిగింది, పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి పరీక్షా కేంద్రాలలో జిల్లా కలెక్టర్ ద్వారా స్పెషల్ ఆఫీసర్స్ ని నియమించడం జరిగిందన్నారు , విద్యార్థులందరూ అరగంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని మండల విద్యాశాఖ అధికారి జి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# శానపల్లి లంకలో ఉచితంగా మెడికల్ క్యాంపు

- నిరుపేదలను ఆదుకునే అందుకే మెడికల్ క్యాంపులు
- డాక్టర్ కారెం రవితేజ



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

అమలాపురం నిరుపేదలను ఆదుకునే ఆరోగ్య పరంగా అందుకే ఉచితమేగా మెడికల్ క్యాంపులు నిర్వహించి నట్లు అమలాపురం కోనసీమ కేర్ హాస్పిటల్ వైద్యాధికారి డాక్టర్ కారెం రవితేజ అన్నారు. అయినవిల్లి మండలం శనపల్లిలంక హైస్కూల్ వద్ద ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పంబాల కృష్ణ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి గ్రామంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పలువ్యాధులను ఉచితంగా పరీక్షలు నిర్వహించుకున్నారు. అనంతరం జ్వరం ,షుగర్ బిపి ,థైరాయిడ్ వంటి వ్యాధులకు ఉచితంగా మందులను కోనసీమ కేర్ ఆసుపత్రి సిబ్బంది పంపిణీ చేశారు. అలాగే గుండెకు సంబంధించిన వ్యాదులతో బాధపడు తున్న రోగులకు ఉచితంగా స్కానింగ్ , ఈసీజీ, తోపాటు షుగర్ టెస్టులనునిర్వహించారు. అనంతరం తమ గ్రామానికి వచ్చేసి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యుడు డాక్టర్ కారం రవితేజకు స్థానిక ప్రజలు ఘనంగా శాలువా , పూలమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైద్యులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి సభ్యులు గొంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ శ్రీనివాస్ తో పాటు అధిక సంఖ్యలో రోగులు తదితరులు పాల్గొన్నారు.